అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 1-9-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 242

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

14 పేజీలు వెల : 6.50

నిబంధనలకు పాతర

అదానీ గ్రూపులో మారిషస్ కంపెనీల పెట్టుబడులు

- అవి ఆయన కుటుంబ సన్నిహితులవే
- లిస్టింగ్ చట్టానికి తూట్లు
- ఓసీసీఆర్పీ సంస్థ తాజా ఆరోపణలు
- అవినీతి మిత్రులను ప్రధాని రక్షిస్తున్నారు : ప్రతిపక్షాల ఆరోపణలు



వివరాలు 6లో..



పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు

ఐదు రోజులు

సెప్టెంబరు 18 నుంచి 22 వరకు

- పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడి
- అజెండా లేకుండానే సమావేశాలకు నిర్ణయం
- 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' బిల్లు తెచ్చేయత్నం..?

న్యూఢిల్లీ : వచ్చేనెల 18 నుంచి 22 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఐదు రోజుల పాటు ఇవి కొనసాగనున్నాయి. అయితే, ఈ సమావేశాలకు ఎలాంటి ఎజెండా లేకపోవటం గమనార్హం. కేంద్రం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.అయితే 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' బిల్లు తెచ్చేందుకే మోడీ ప్రభుత్వం అత్యవసర సమావేశాలు ఏర్పాటు చేసినట్టు సమాచారం. ఉభయసభల్లోనూ మెజార్టీ ఉండటంతో..తాము అనుకున్న విధంగా 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' బిల్లును ప్రవేశపెట్టి నెగ్గించుకోవచ్చని భావిస్తోంది. పైకి మాత్రం "పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు (17వ లోక్‌సభ 13వ సెషన్, రాజ్యసభ 261వ సెషన్) సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు జరగనున్నాయి. అమృత్‌కాల్ సమయంలో పార్లమెంటులో ఫలవంతమైన చర్చలకై ఎదురు చూస్తున్నాం" అని కేంద్ర మంత్రి జోషి 'ఎక్స్'లో పేర్కొన్నారు. సెప్టెంబరు 9, 10 తేదీల్లో దేశ రాజధానిలో జీ20 శిఖరాగ్ర సమావేశం జరగనున్నది. ఈ మీటింగ్ జరిగిన కొన్ని రోజుల తర్వాత జరిగే ఐదు రోజుల సెషన్‌కు సంబంధించి అధికారికంగా ఎజెండాపై ఎలాంటి ప్రకటనా లేకపోవటం చర్చనీయాంశంగా మారింది. జులై 20న ప్రారంభమైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 11న ముగిసిన విషయం తెలిసిందే. ఈ వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ 22 బిల్లులను ఆమోదించగా, రాజ్యసభ 25 బిల్లులను ఆమోదించింది. ఉభయ ...13లో

దేశాన్ని చక్కదిద్దేందుకే

రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే ప్రతిపక్షాల ఐక్యత

- ఉమ్మడి కార్యక్రమానికి రూపకల్పన
- ప్రారంభమైన ఇండియా కూటమి నేతల భేటీ



సమావేశానికి హాజరైన వివిధ పార్టీల నేతలు

న్యూఢిల్లీ : దేశంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, దేశాన్ని చక్కదిద్దేందుకు తాము కలిసి నడుస్తామని, నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీని ఎదుర్కోవడానికి సిద్ధమవుతున్నందున ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందిస్తామని ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు ప్రకటించారు. భారత్ అనే ఆలోచననే ధ్వంసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వ్యూహాలు రచిస్తున్న ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ (ఇండియా) రెండు రోజుల మూడో సమావేశం ముంబయిలోని బద్రా కుర్లా కాంప్లెక్స్ గ్రాండ్ హయత్ హెూటల్‌లో గురువారం రాత్రి ప్రారంభమైంది. ఈ సమావేశానికి ఆరుగురు ముఖ్యమంత్రులతో సహా 28 ప్రతిపక్ష పార్టీలకు చెందిన 63 మంది నేతలు హాజరయ్యారు.

ఇండియా ఫ్రంట్ లోగో శుక్రవారం ఉదయం విడుదల కానుంది. కూటమి కార్యాచరణపై చర్చించి మధ్యాహ్నం నిర్ణయం తీసుకోనున్నారు. ఒక కన్వీనర్, ఒక చైర్‌పర్సన్ ఉంటారు. కోఆర్డినేషన్ కమిటీ, ఫ్రంట్ సెక్రటేరియట్ కమిటీ, లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కమిటీ ఏర్పాటు జరగనున్నది. వివిధ రాష్ట్రాల్లో జరగాల్సిన పొత్తు చర్చలు ఈ కమిటీ ...13లో

దేశానికి యువతే బలం

యువతే దేశానికి బలమని పీడీపీ నేత మెహబూబా ముఫ్తీ అన్నారు. 'జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు నాయకులు యువతకు దిశానిర్దేశం చేయడానికి జేఎన్‌యూ, ఐఐఎం, ఇస్రో వంటి సంస్థలను స్థాపించడానికి కృషి చేశారు. దాని వల్లే ఈరోజు మనం చంద్రుడిని చేరుకోగలిగాం' అన్నారు.

- మెహబూబా ముఫ్తీ

కూటమిపై ప్రజలకు విశ్వాసం ఉంది

సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ ఇండియా కూటమిని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. ఇండియా కూటమి నిరంతరం సమావేశాలు జరుపుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. బీజేపీని ఓడించడంలో తమ కూటమి విజయం సాధిస్తుందని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన అన్నారు.

- అఖిలేష్ యాదవ్

ప్రధాని అభ్యర్థికి అనేక ఎంపికలు

శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ థాకరే మాట్లాడుతూ ఇండియా కూటమికి ప్రధాన మంత్రి అభ్యర్థి కోసం అనేక ఎంపికలు ఉన్నాయని, అధికార బీజేపీకి ఒక్కటే ఉందని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ఇండియా కూటమి నేతలు ఒక్కటయ్యారని శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) నేత ఆదిత్య ఠాక్రే అన్నారు.

- శివసేన

ప్రధాని, బీజేపీకి కలవరం

ఇండియా కూటమి పట్ల ప్రజల స్పందన ప్రధానమంత్రిని, బీజేపీని కలవరపెడుతున్నదని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. దేశ రాజ్యాంగాన్ని, ప్రజల హక్కులను కాపాడడమే ఇండియా కూటమి లక్ష్యమని పేర్కొన్నారు.

- సీతారాం ఏచూరి

రాజ్యాంగాన్ని కాపాడాలి

సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా మాట్లాడుతూ దేశంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో లౌకిక ప్రజాస్వామ్య పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి బీజేపీని ఓడించాల న్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

- డి రాజా

ఉమ్మడి కార్యక్రమానికి కృషి

దేశ ఐక్యత, సార్వభౌమత్వాన్ని బలోపేతం చేయడం, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం నేటి ఆవశ్యకమని బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ అన్నారు. 'పేదరికం, నిరుద్యోగం, రైతుల సంక్షేమం వంటి సమస్యలను పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైంది. ఇండియా కూటమి సమావేశంలో మేం ఒక ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించడానికి కృషి చేస్తాం' అన్నారు.

- లాలూ ప్రసాద్ యాదవ్

జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికలకు సిద్ధం

- ఎప్పుడైనా జరగొచ్చు
- తిరిగి రాష్ట్ర ప్రతిపత్తి ఇవ్వటానికి సమయం పడుతుంది
- సుప్రీంకోర్టుకు కేంద్రం నివేదన



...13లో

తుమ్మలతో రేవంత్ భేటీ

- కాంగ్రెస్‌లోకి ఆహ్వానం
- 6న చేరే అవకాశం !

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధమైంది. బీఆర్ఎస్ టిక్కెట్ దక్కకపోవడంతో



...6లో

నోటరీ స్థలాల క్రమబద్ధీకరణ జీవోను రద్దు చేయండి

- పిల్‌పై కౌంటర్ వేయాలని ప్రభుత్వానికి నోటీసులు

హైదరాబాద్ : నోటరీతో కొనుగోలు చేసిన ఇండ్ల స్థలాలను రెగ్యులరైజ్ చేస్తామని పేర్కొంటూ జులై 28న ప్రభుత్వం జారీ చేసిన జీవో 84ను సవాల్ చేస్తూ పిల్ దాఖలు చేయడాన్ని హైకోర్టు



...13లో

నైరాశ్యంలో ఆశావహులు

- కేటీఆర్ రాక కోసం ఎదురు చూపులు
- 'గులాబీ' జాబితాలో మార్పులు, చేర్పులపై గంపెడాశలు
- ఇప్పటి వరకూ పిలిచి మాట్లాడని పెద్ద సారు
- చిన్నసారు వచ్చాక తాడో పేడో అంటున్న నేతలు

...6లో

3 నుంచి టీచర్ల బదిలీలు, పదోన్నతులు

అక్టోబర్3 లోపు ప్రక్రియ పూర్తి

- నేడు షెడ్యూల్ విడుదల : అధికారులతో మంత్రి సబితా సమీక్ష



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సెప్టెంబరు 3 నుంచి టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి విధివిధానాలతో శుక్రవారం (నేడు) షెడ్యూల్ విడుదలకానుంది. నెల రోజుల్లో ప్రక్రియ మొత్తాన్ని పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉపాధ్యాయ బదిలీలపై హైకోర్టు స్టే ఎత్తివేసిన నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గురువారం ఎస్సిఇఆర్‌టి కార్యాలయంలో ఆశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కోర్టు తీర్పునకు లోబడి, పారదర్శకతతో బదిలీల ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలని ...13లో

మహిళా సంఘం సహాయకు (వీవోఏ)ల జీతాల పెంపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహిళా సంఘం సహాయకుల (వీవోఏ) జీతాలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సీఎం కేసీఆర్ ఆదేశంతో మహిళా సంఘాల ప్రతినిధులతో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతీరాథోడ్, హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రతినిధులకు ప్రభుత్వ ఉత్తర్వుల కాపీని మంత్రులు అందజేశారు. తాజా పెంపుతో వారి వేతనాలు నెలకు రూ.ఎనిమిది వేలకు పెరగనున్నాయి. రాష్ట్రంలో 17,608 మంది వీఓఏలుగా పని చేస్తున్నారు. పెరిగిన వేతనాలు సెప్టెంబర్ నుంచి అమల్లోకి రానున్నాయి. తాజా పెంపుతో ప్రభుత్వ ఖజానాపై రూ.106 కోట్లు ...6లో

కారుకు హస్తం బ్రేక్!

ఉత్తర తెలంగాణలోనూ బీఆర్ఎస్‌కు ఎదురీత

- వైఎస్ఆర్‌టీపీ విలీనం లాంఛనమే
- ఆ గట్టునుంటే కారుకు బ్రేకులు వేయలేం : బీజేపీ వలస నేతల అంతర్మథనం
- కమ్యూనిస్టులకు కాంగ్రెస్ వెల్‌కమ్
- ఆ దారిలోనే కోదండరాం అడుగులు
- రేపోమాపో తుమ్మల చేరిక

గుడిగ రఘు

రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు గులాబీ దళానికి దడపుట్టిస్తున్నాయి. ఎదురేలేదంటూ ఎగిరిపడుతున్న కారుకు బ్రేకులు పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అధికార పార్టీని ఢీ కొట్టేందుకు బీఆర్ఎస్, బీజేపీలోని తాజా, మాజీ నేతలు 'చేయి' కలుపుతున్నారు. దారులేవైనా అడుగులు మాత్రం కాంగ్రెస్ వైపే పడుతున్నాయి. అన్ని దిక్కులు గాంధీభవన్ వైపు చూస్తున్నాయి. వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గురువారం ఢిల్లీలో సోనియా, రాహుల్‌గాంధీతో భేటీ కావడంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. సీఎం కేసీఆర్‌కు కౌంట్‌డౌన్ మొదలైందంటూ షర్మిల ప్రకటించారు. దీంతో వైఎస్ఆర్‌టీపీ కాంగ్రెస్‌లో విలీనం లాంఛనంగా మారింది. పార్టీ కార్యకర్తలతో చర్చించి ముహూర్తం ఖరారు చేయనున్నట్టు సమాచారం. షర్మిల రాకపై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, అధిష్టానం మాత్రం విలీనానికి నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. రెండు, మూడు రోజుల్లో విలీన ప్రక్రియ చర్చించేందుకు రేవంత్‌తోపాటు, పార్టీ సీనియర్లను ఢిల్లీకి ఆహ్వానించినట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. కాంగ్రెస్‌లో షర్మిల చేరడం పట్ల సీఎం కేసీఆర్ 'ఆంధ్రా పెత్తనం' అనే సెంటిమెంట్‌ను రెచ్చగొట్టే అవకాశం ఉందని రేవంత్ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ముందుగా పార్టీని విలీనం చేసి ఆ తర్వాత ఆమె సేవలు ఎలా ఉపయోగించుకోవాలో అధిష్టానం చూసుకుంటుందని పార్టీ సీనియర్ నేతలు అంటున్నారు. తెలంగాణలో 4వేల కి.మీ పాదయాత్ర పూర్తి చేసుకున్న షర్మిల, ఇక్కడి సమస్యలపై అవగాహన పెంచుకున్నారని వైఎస్ఆర్ అభిమానులు అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ బలానికి షర్మిల చరిష్మా కలిసి రానుందని చెబుతు న్నారు.

మారుతున్న రాజకీయాల్లో కమల దళంలో బలమైన కుదుపు రానున్నట్టు తెలుస్తోంది. ఏ లక్ష్యం కోసమైతే బీజేపీలో చేరారో ఇప్పుడు ఆ లక్ష్యం అక్కడ నెరవేరే పరిస్థితి లేదని ఆపార్టీలో చేరిన నేతలు భావిస్తున్నారు. క్రమంగా బీజేపీ గ్రాఫ్ పడిపోతున్న నేపథ్యంలో వారిలో అంతర్మథనం మొదలైంది. కారు, కమలం మధ్య ఒప్పందం కుదిరిందనే విమర్శల నేపథ్యంలో... ఆ గట్టునుంటే కేసీఆర్‌ను గద్దెదించలేమనే నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. బీజేపీ, బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ చేయి పట్టుకుందామనే ఆలోచనలో బీజేపీ నేతలు ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. దానిలో భాగంగానే బీజేపీపై తీవ్ర అసంతృప్తితో ఉన్న మాజీ ఎంపీ జీ వివేక్ కాంగ్రెస్‌లోకి వెళ్ళేందుకు సిద్ధమైనట్టు తెలిసింది. తాజాగా వివేక్ కొడుకు గడ్డం వంశీ ప్రధాని ...13లో

దక్షిణాఫ్రికాలో దారుణం

ఐదు అంతస్తుల భవనంలో మంటలు

- 73 మంది సజీవదహనం
- 52 మందికి గాయాలు



జొహన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికాలో దారుణం జరిగింది. జొహన్నెస్‌బర్గ్ నగరంలో ఒక ఐదు అంతస్తుల భవనంలో గురువారం తెల్లవారుజామున మంటలు చెలరేగి 73 మంది సజీవదహనమయ్యారు. అనేక మందికి తీవ్రగాయలయ్యాయి. ప్రస్తుతానికి మంటలు అదుపులోకి వచ్చినా భవనమంతా దట్టమైన పొగ అలుముకొని ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై కారణాలు తెలియరాలేదు. అర్ధరాత్రి దాటాక అందరూ నిద్రపోతున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకోవడంతో భారీగా ...6లో

గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌ను ఢీకొట్టేదెవరు?

ఆచితూచి అడుగులు వేస్తున్న ప్రతిపక్షాలు



నవతెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ అసెంబ్లీ నుంచి మూడోసారి పోటీ చేస్తుండటంతో ఆయనను ప్రత్యర్థిగా ఎవరు ఢీకొంటారని, ఏ స్థాయి నాయకుడైె ఉంటే గట్టి పోటీ ఇస్తారని గజ్వేల్‌తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలో జోరుగా చర్చ జరుగుతోంది. మూడవసారి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ...6లో

రాజీ కుదిరితే బెయిలిస్తారా?

- గుజరాత్ హైకోర్టును తప్పుపట్టిన సుప్రీం
- రాష్ట్ర ప్రభుత్వ తీరు పైనా విమర్శలు

న్యూఢిల్లీ : 'వ్యక్తిగత రాజీ' కుదిరిందన్న సాకుతో హత్య కేసులో నిందితుడైన వ్యక్తికి గుజరాత్ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. హైకోర్టు ఉత్తర్వులను కొట్టి వేస్తూ వెంటనే లొంగిపోవాల్సిందిగా నిందితుడిని ఆదేశించింది. బెయిల్ ఆదేశాలను ఎందుకు సవాలు చేయలేదంటూ రాష్ట్ర ప్రభుత్వంపై కూడా మండిపడింది. కేసులోని వివరాలలోకి వెళితే... మృతుని కుమారుడితో రాజీ కుదిరిందని నిందితుడు కోర్టుకు తెలియజేశాడు. నిందితుడితో ఒప్పందం కుదిరిందని ఫిర్యాదుదారైన మృతుని కుమారుడు కూడా అఫిడవిట్ దాఖలు చేశాడు. వీటి ఆధారంగా గుజరాత్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. నిందితుడు జరిపిన దాడిలో ఒకరు చనిపోగా, మరొకరు గాయపడ్డారు. నిందితుడికి హైకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గాయపడిన వ్యక్తి సుప్రీంకోర్టులో సవాలు చేశాడు. కాగా నిందితుడికి నేర చరిత్ర ఏమీ లేదంటూ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులలో పేర్కొనడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. హైకోర్టు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వులను సుప్రీంకోర్టులో ఎందుకు సవాలు చేయలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. తాను జారీ చేసిన తాజా ఆదేశాలను రాష్ట్ర హోం కార్యదర్శికి పంపాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

పరిశోధన రంగంలో యూఎస్‌డీఏ సహకారం ఆశిస్తున్నాం

- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వ్యవసాయ పరిశోధనా రంగంలో యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ (యూఎస్‌డీఏ) సహకారాన్ని ఆశిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన వ్యవసాయ పరిశోధనలపై పరిశీలన చేస్తున్నారు. రాష్ట్ర రైతాంగం అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నదే తమ ఆకాంక్ష అని తెలిపారు. దీనికోసం భవిష్యత్ తరాలు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేలా చూసుకోవాల్సిన బాధ్యత ఉన్నదన్నారు. ఐటీ, ఫార్మ్ ఎకనామిక్స్, సీడ్ టెక్నాలజీ, పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్‌మెంట్, మార్కెటింగ్, ఎమర్జింగ్ టెక్నాలజీ, న్యూయర్ ప్లాంటింగ్ టెక్ తదితర రంగాల్లో కలిసి పనిచేసే అవకాశాల గురించి యూఎస్‌డీఏ ప్రతినిధులతో ఆయన చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాల అమలును వివరించారు.

భారతదేశంలోని వాతావరణ పరిస్థితులు ఏడాది పొడవునా, అన్ని కాలాల్లో పంటలు పండించడానికి అనువుగా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వాషింగ్టన్ డీసీలోనినేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ (ఎన్ఐఎఫ్ఏ)ను సందర్శించారు. అక్కడి డైరెక్టర్ మంజిత్ మిశ్రాతో భేటీ అయ్యారు. మంత్రితో పాటు వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఇస్టా అధ్యక్షులు, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ఎమ్‌డీ కేశవులు, తెలంగాణ డిజిటల్ మీడియా డైరెక్టర్ కొణతం దిలీప్ తదితరులు ఉన్నారు.

ఆధార్ లేకపోయినా పట్టాదార్ పాస్‌పుస్తకం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పట్టాదార్ పాస్ పుస్తకం జారీకి ఆధార్ కార్డు తప్పనిసరి కాదని హైకోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వికారాబాద్ జిల్లా కొత్రేపల్లి గ్రామానికి చెందిన అమీనా బేగం 6.02 ఎకరాలకు పాస్ పుస్తకం కోసం అధికారులకు దరఖాస్తు చేసుకుంటే, ఆధార్ నెంబర్ లేదని అధికారులు పాస్ బుక్ ఇవ్వలేదు. దీంతో ఆమె హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం సూరేపల్లి నందా విచారించారు. ఆధార్ నంబర్ లేని కారణంగా పాస్ పుస్తకం జారీ చేసేందుకు అధికారులు నిరాకరించారని లాయర్ టీ బాలస్వామి చెప్పారు. ఆధార్ లేకపోయినా పాస్‌బుక్ ఇవ్వాలని అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

ఆ ప్రచారం నమ్మొద్దు

టీఎస్‌జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ ప్రభాకర్‌రావు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ సంస్థల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పేరుతో కొందరు వ్యక్తులు నిరుద్యోగులను మోసం చేస్తున్నారనీ, అలాంటి ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని టీఎస్‌జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ దేవులపల్లి ప్రభాకరరావు అన్నారు. విద్యుత్ సంస్థల్లో ఉద్యోగాలకు ప్రస్తుతం ఎలాంటి నోటిఫికేషన్లు లేవనీ, ఇటీవల తన పేరుతో మణుగూరులో ఓ వ్యక్తి నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చినట్టు తెలిసిందన్నారు. దీనిపై విజిలెన్స్ అధికారుల విచారణ కొనసాగుతున్నదని తెలిపారు. నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లపై తన సంతకాన్ని కూడా ఫోర్జరీ చేశారనీ, నిందితులు చట్ట ప్రకారం శిక్షింప బడతారని చెప్పారు. ఇలాంటి మోసాలకు గురైన వారు తక్షణం పోలీసులకు ఫిర్యాదు చేసి కేసులు పెట్టాలని సూచించారు. ఏ ఉద్యోగం అయినా పరీక్షలు, అర్హతలు, ఇంటర్వ్యూల ఆధారంగానే వస్తాయని స్పష్టం చేశారు.

నవీన్ మిట్టల్‌ను క్రమశిక్షణ కమిటీ విచారిస్తుంది

హైకోర్టుకు చెప్పిన ప్రభుత్వం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రంగారెడ్డి జిల్లా గుడిమల్కాపూర్ నానల్ నగర్‌లోని ఐదు వేలకుపైగా చదరపు గజాలకు తప్పుడు ఎన్‌ఓసీ ఇచ్చిన నాటి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నవీన్ మిట్టల్‌పై క్రమశిక్షణ చర్యల కమిటీ సెప్టెంబరు 8న విచారిస్తుందని ప్రభుత్వం హైకోర్టుకు చెప్పింది. ఎలాంటి ఆధారాలు లేకుండా తన భూమిని మరొకరి పేరుపై ఎన్‌ఓసీ కమిటీ ఛైర్మెన్ హోదాలో నవీన్ మిట్టల్ తప్పుడు రిపోర్టు ఇచ్చారని హైదరాబాద్‌కు చెందిన శాంతి అగర్వాల్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఎన్‌ఓసీని రద్దు చేసిన హైకోర్టు, అప్పటి కమిటీ ఛైర్మెన్ నవీన్ మిట్టల్, జాయింట్ కలెక్టర్ వీవీ దుర్గాదాస్, తహసీల్దార్లు, ప్రయివేటు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సింగిల్ జడ్జి ఆదేశించారు.

దీనిని సవాల్ చేస్తూ దాఖలైన అప్పీల్ పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ అశోక్ ఆరాధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ గురువారం విచారించింది. క్రమశిక్షణ చర్యల కమిటీ ఇప్పటికే నలుగురు సాక్షులను విచారించిందనీ, నవీన్ మిట్టల్‌పై 8వ తేదీన కమిటీ విచారిస్తుందని ప్రభుత్వం చెప్పింది. క్రమశిక్షణ చర్యల కమిటీ విచారణను పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. విచారణను జనవరి 24కు వాయిదా వేసింది.

A.P. JANATA CO-OPERATIVE URBAN BANK LTD.

T.A.No. 1472/1999, # 43-44, Basement, Minerva Complex, S.D. Road, Secunderabad - 500003. Ph: 040-27892866, 27892377 & 27890117, Website: www.apjanatabank.com

BALANCE SHEET AS ON 31-03-2023

Particulars	Schedule No.	As on 31-03-2023 Rs. Ps.	As on 31-03-2022 Rs. Ps.
CAPITAL & LIABILITIES			
Paid up Share Capital	A	2,16,15,900.00	1,95,05,100.00
Demand Deposits	B	4,15,42,389.06	3,63,21,439.09
Term Deposits	C	29,23,34,552.00	26,64,18,457.00
Other Liabilities	D	14,90,702.02	13,51,197.10
Reserves & Provisions	E	1,60,53,540.25	1,40,94,275.88
Total Capital & Liabilities		37,30,37,083.33	33,76,90,469.07
Net Profit / Profit after Tax		46,58,991.43	30,73,199.37
	Total	37,76,96,074.76	34,07,63,668.44
ASSETS			
Cash on Hand		57,63,971.00	63,54,841.00
Cash at ATM / CRM		13,26,100.00	0.00
Balances with other Banks	F	5,46,19,437.11	4,32,06,927.73
Investments	G	6,35,82,900.00	5,75,99,050.00
Loans and Advances	H	24,69,63,126.54	22,93,46,949.71
Fixed Assets	I	6,98,485.74	11,18,514.00
Other Assets	J	47,42,054.37	31,37,386.00
	Total	37,76,96,074.76	34,07,63,668.44
Contingent Liabilities			
i).DEAF Accounts with RBI		50,784.00	50,784.00
Significant Accounting Policies and Notes to Accounts	K		

PROFIT AND LOSS ACCOUNT FOR THE YEAR 2022-2023

Particulars	Schedule No.	For the Year 2022 - 2023 Rs. Ps.	For the Year 2021 - 2022 Rs. Ps.
I INCOME			
Interest on Loans & Advances	L	3,39,26,197.00	3,05,16,847.00
Interest on Investments	M	49,99,167.04	48,27,353.50
Commission & Exchange	N	42,834.00	47,837.00
Other Income	O	13,24,045.48	18,15,042.11
	Total	4,02,92,243.52	3,72,07,079.61
II EXPENDITURE			
Interest on Deposits	P	2,47,23,467.00	2,54,03,708.00
Staff Salaries & Allowances	Q	31,56,407.00	27,66,562.00
Operating Expenditure	R	49,27,329.09	38,88,582.24
Depreciation on Fixed Assets		4,72,372.00	5,20,806.00
Standard Assets Provision		44,041.00	1,08,567.00
Total Expenditure		3,33,23,616.09	3,26,88,225.24
III Operating Profit (I - II)		69,68,627.43	45,18,854.37
Less : -			
Provision for Income Tax		23,09,636.00	14,45,655.00
Profit after Tax		46,58,991.43	30,73,199.37
	Total	4,02,92,243.52	3,72,07,079.61

Sd/- Pradeep Kumar Rout, Chairman — Sd/- Sanjay Kumar Sabat, Vice - Chairman — Sd/- D.V.S.S. Murthy, Director

Sd/- G.Haridhar, Chief Executive Officer — For BALASUBRAMANYAM & CO. Chartered Accountants, Firm Regn No. 014079S — Sd/- K. Balasubramanyam, Partner, M.No.229163

Date : 17-06-2023
Place : Secunderabad

బిల్లులు రావు.. వేతనాలు ఇవ్వరు..!

అప్పుల్లో మధ్యాహ్న భోజన కార్మికులు • 5 నెలలుగా బిల్లులు పెండింగ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల కడుపు నింపుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల కడుపు మాడుతోంది. అప్పులు చేసి విద్యార్థులకు భోజనం వండి పెడుతున్నా.. ప్రభుత్వాలు వారికి బిల్లులు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు బిల్లులు రాక.. మరోవైపు వేతనాలు అందక మధ్యాహ్న భోజన కార్మికులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. కార్మికులకు చెల్లించాల్సిన రూ.వెయ్యి గౌరవ వేతనం కూడా పెండింగ్‌లోనే ఉంది. అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా.. 'రేపు, మాపు' అంటూ కాలం వెళ్లదీస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గౌరవ వేతనంతోపాటు పెండింగ్ బిల్లులనూ చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికులు కోరుతున్నారు.

పెరుగుతున్న ఆర్థిక భారం

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా మొత్తం 450కు పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 350కు పైగా పాఠశాలల్లో దాదాపు 2వేల మంది మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకు భోజనం వండి పెడుతున్నారు. వీరికి ప్రభుత్వం ప్రస్తుతం మూడు నెలలు, అంతకు ముందు రెండు నెలలు కలిపి మొత్తం 5 నెలల బిల్లులు చెల్లించాల్సి ఉంది. ఒక్క నెల మాత్రమే కోడిగుడ్డు బిల్లు విడుదల చేసింది. ఇలా దాదాపు జిల్లా వ్యాప్తంగా రూ.60 లక్షల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దీనికితోడు ఓ వైపు మార్కెట్‌లో ధరలు భగ్గుమంటుంటే ప్రభుత్వం మాత్రం పెరిగిన ధరలకు అనుగుణంగా బడ్జెట్‌ను పెంచడం లేదు. మధ్యాహ్న భోజనం మెనూలో మార్పులు చేస్తూ వంట కార్మికులతో ఆర్థిక భారంతోపాటు పనిభారం కూడా పెంచుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది నుంచి రాగి జావ కూడా విద్యార్థులకు ఇవ్వాలని నిర్ణయించిన ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఎలాంటి హెల్పర్లను ఇవ్వకుండానే ఆ పని కూడా మీరే చేయా లంటూ ఆదేశించింది.

అప్పులు చెల్లించలేక ఇబ్బందులు

స్కూల్ పిల్లలు పస్తులుం డొద్దని మేడ్చల్‌కు చెందిన ఓ మధ్యాహ్న భోజన కార్మికురాలు అప్పు చేసి మరీ మధ్యాహ్న భోజనాన్ని వండి పెట్టింది. సర్కార్ బిల్లులు ఇవ్వక 'ఇంతింతై వటుడింతై' అన్నట్టుగా అమె అప్పు కుప్పయి కూర్చుంది. అప్పు అక్షరాలా రూ.35 వేలకు చేరుకున్నది. అది తీర్చేం దుకు బంగారం కుదువపెట్టి, చుట్టాలను కాళ్ల వేళ్లా పడి చేబదులు తెచ్చి ఇటు.. అటు చెల్లించే క్రమంలో భార్య భర్తల మధ్య గొడవకు దారి తీసింది. ఇలాంటి సమస్యలే జిల్లాలో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులందరినీ వెంటాడుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం నెలల తరబడి బిల్లులు చెల్లించకపోవడంతో ఆ ప్రభావం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులపై పడుతోంది. మధ్యాహ్న భోజన కార్మికులు తమ స్థాయికి మించి అప్పులు చేసి వంట చేసి పెడుతున్నా, సర్కార్ మాత్రం బిల్లుల చెల్లింపులో జాప్యం వహిస్తోంది. ఫలితంగా వంటలు చేద్దామన్నా, అప్పు పుట్టక, సర్కార్ నుంచి బిల్లులు రాక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

అప్పు చేసి పెట్టుబడి పెడితే, సర్కార్ బిల్లులు చెల్లించకపోవడం బాధాకరం. దాదాపు 5 నెలలుగా బిల్లులు రాకపోవడంతో కార్మికులు అప్పుల్లో కూరుకుపోయారు. ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు, పెంచిన గౌరవ వేతనం చెల్లించేలా చూడాలి.

మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఉన్ని కృష్ణ

అమలు కాని రూ.3వేల వేతనం

మధ్యాహ్న భోజన కార్మికులు పలు సమస్యలతో సతమతం అవుతున్నారు. అరకొర వసతులతో అష్టకష్టాలు పడుతూ వండి పెడుతున్నా, తమకు కనీస వేతనంతోపాటు పెండింగ్ బిల్లులను చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించాలని గతంలో 45 రోజులు సమ్మె, ఆందోళనలు, ధర్నాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ స్పందించి మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనం రూ.3వేలకు పెంచుతున్నట్టు ప్రకటించారు. 2022 ఫిబ్రవరిలో వేతన పెంపు జీవోను కూడా ప్రభుత్వం జారీ చేసింది. అయినా నేటికీ వేతనాలు మాత్రం పెరగడం లేదు.



రెండు సీట్లు సాధ్యమేనా..?

- కాంగ్రెస్‌లో బీసీ వాదం.. నేతల మల్లగుల్లాలు
- ఆ ఇద్దరు పార్లమెంట్‌కేనా..?
- కోమటిరెడ్డి వ్యాఖ్యల వెనుక వ్యూహం ఏంటి?

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం అమలు అవుతుందా...? అధిష్టానం నిర్ణయించిన ప్రకారం ఒక్కో పార్లమెంటు పరిధిలో రెండు టికెట్లు బీసీలకు కేటాయించాలనే నిర్ణయం ఆచరణకు వస్తుందా..? హేమహేమీలున్న కాంగ్రెస్‌లో అది సాధ్యమేనా...? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఎక్కడ నలుగురు కూడినా బీసీ వాదమే చర్చకు వస్తోంది. అది కచ్చితంగా అమలు చేస్తే ఎవరి సీటుకు ఎసరు వస్తుందో అనే దానిపై నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఇటీవల భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యల వెనుక వ్యూహం ఏమిటనేది చర్చనీయాంశంగా మారింది.

రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు ప్రాధాన్యత ఇస్తామని పీసీసీ ఇప్పటికే ప్రకటించింది. ఇందులో భాగంగా భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఒక పార్లమెంటు పరిధిలో రెండు టికెట్లు బీసీలకు ఇవ్వాలనే వాదనను తెరపైకి తెచ్చారు. అవసరమైతే బీసీల కోసం నల్లగొండ పార్లమెంటు పరిధిలో నల్లగొండ సీటు తాను వదులుకుంటానని, అధిష్టానం సూచన మేరకు బీసీలకు ఇచ్చి గెలిపించుకుంటానని వ్యాఖ్యలు చేశారు. మిగిలిన ఆరు సెగ్మెంట్లలో మరొక సీటు ఎవరైనా ఒకరు త్యాగం చేయాలని సూచించారు. దాంతో రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. నల్లగొండ పార్లమెంటులోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఒకటి ఎస్టీ (దేవరకొండ) పోగా మిగిలిన 6 స్థానాల్లో ఓసీలు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఒకవేళ వదులుకోవాల్సి వస్తే హుజూర్‌నగర్ లేదా కోదాడ నియోజకవర్గాన్ని బీసీలకు కేటాయించే అవకాశం ఉంది. కాగా నల్లగొండ నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు మరో ఆరుగురు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో బీసీ సామాజిక తరగతికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మెన్ బొడ్డుపల్లి లక్ష్మి.. కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అత్యంత సన్నిహితురాలు. అలాగే, తండు సైదులు యాదవ్, చెరుకు సుధాకర్ ఉన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యూహాత్మకంగా బొడ్డుపల్లి లక్ష్మితో దరఖాస్తు చేయించారని ప్రచారం ఉంది. బీసీకి అవకాశం కల్పిస్తే లక్ష్మికి టికెట్ ఇప్పించే ప్రయత్నంలో ఉన్నట్టు సమాచారం. తాను ఎంపీగా పోటీ చేస్తానని, లేకపోతే ఎమ్మెల్సీగా ఉంటానని చెప్పుకొచ్చారు. దాంతో నల్లగొండలో బీసీ నాయకులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఆ ఇద్దరు పార్లమెంటుకేనా..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ, భువనగిరి పార్లమెంటు స్థానాలున్నాయి. నల్లగొండ నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి, భువనగిరి నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలో నల్లగొండ, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గాలున్నాయి. భువనగిరి పార్లమెంట్ పరిధిలో భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి, నకిరేకల్‌లో సగం, మునుగోడులో సగం, జనగామ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలున్నాయి. భువనగిరి అసెంబ్లీ నియోజవర్గానికి 11 మంది దరఖాస్తు చేసుకోగా అందులో ఒక మైనార్టీ, ఇద్దరు ఓసీలు, మిగిలిన ఎనిమిది మంది బీసీలున్నారు. బీసీలకు కేటాయిస్తారని ప్రచారం ఉండటంతో ఆశావహులు ఎదురుచూస్తున్నారు. మరొక స్థానంలోనూ బీసీలకు అవకాశం కల్పిస్తారని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. ఆ స్థానం ఏదయి ఉంటుందని చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరు ఎంపీలను తిరిగి పార్లమెంట్‌కే పోటీ చేయాలని ఢిల్లీ అధిష్టానం సూచించినట్టు సమాచారం. పార్లమెంట్‌కు పోటీ చేయడం వల్ల ఆ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థికి కలిసి వస్తుందని అధిష్టానం భావిస్తోంది. ఎక్కువ స్థానాలు గెలవడంతోపాటు బీసీ ఓట్లు తమకు అనుకూలంగా మారుతాయని అంచనాకొచ్చారు. దీనికి తోడు రెండు పార్లమెంటు స్థానాలూ గెలిచేందుకు అవకాశం ఉంటుందని భావించి పార్లమెంటుకి పోటీ చేయాలని ఉత్తమ్ కమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలపై అధిష్టానం ఒత్తిడి చేస్తున్నట్టు సమాచారం. అందులో భాగంగానే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బీసీలకు ఇస్తే తన సీటును త్యాగం చేస్తానని వ్యాఖ్యానించినట్టు తెలుస్తోంది.

హయత్‌నగర్ అధ్యాపకురాలికి..

గిన్నిస్ రికార్డులో చోటు



నవతెలంగాణ-హయత్‌నగర్

రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగాధికారి, ఎన్ఎస్ఎస్ అధికారి, రాచకొండ మార్గదర్శక్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జహీదా బేగంకు ప్రపంచ అత్యున్నత గిన్నిస్ రికార్డులో చోటు లభించింది. తమిళనాడులోని ఈఎస్ఎన్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో 10 మంది రచయితలతో కలిసి 200 ఆర్టికల్స్‌తో 1,00,00,100 పేజీలతో ప్రపంచంలోనే అతి పెద్ద గ్రంథం షీ ఫర్ హర్ సెల్ఫ్' ను రూపొందించారు. ఈ గ్రంథానికి గిన్నిస్ రికార్డులో చోటు లభించింది. దాంతో ఈ గ్రంథానికి పుస్తక రచయితగా, సంపాదకురాలిగా ఉన్న డాక్టర్ జహీదా బేగంకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నుంచి ప్రత్యేకంగా ప్రశంసాపత్రం, గిన్నిస్ రికార్డ్ అఫీషియల్ సర్టిఫికెట్ దక్కింది.

ఈ మేరకు ఇటీవల చెన్నైలోని హెూటల్ తురియాలో జరిగిన కార్యక్రమంలో వాటిని ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.జోత్స్న ప్రభ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాస్ రెడ్డి, ఇన్‌చార్జి డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారుకి, సిబ్బంది డాక్టర్ కె.సురేష్, డాక్టర్ రవీందర్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, డీవీ రావు, డాక్టర్ సునీత, డాక్టర్ శంకర్, హృదయ రాజు, డాక్టర్ ధనరాజ్, డాక్టర్ నాగేంద్ర, చెన్నాజి, మల్లేశం విద్యార్థినీవిద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

కార్యకర్తలకే సంక్షేమ పథకాలు

- అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న అధికారులు
- ప్రజల కోసం పనిచేసే వారిని ఆదరించండి
- నేటి నుంచి నిరసనలు :సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆ పార్టీ కార్యకర్తలకే అందిస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. గురువారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు, బీసీ, మైనార్టీ బంధు, గృహలక్ష్మి పథకాలను తీసుకొచ్చి.. వాటిని సొంత పార్టీ కార్యకర్తలకు ఇస్తూ నిజమైన అర్హులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు సూచించిన పేర్లను అర్హత లేకుండా అధికారులు లబ్దిదారులుగా ఎంపిక చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కూడా అమలు చేయడం లేదని, ఇప్పుడు కొత్త పథకాలు తీసుకొచ్చి ఎన్నికల్లో లబ్ది పొంది ఆ తర్వాత ఆ పథకాలనూ ఎత్తివేస్తారని చెప్పారు. 'ఊరికి ఓ కోడి.. ఇంటికో ఈగ..' అనే రీతిలో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, వాటిని ప్రజలకు వివరించేందుకు నేటి నుంచి 10వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. గ్రామగ్రామాన వాడవాడన నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో రాజకీయంగా లబ్ది పొందాలని కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర తగ్గించి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయిందని తెలిపారు. పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని, గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు, వినోద్‌నాయక్, పాదూరి శశిధర్‌రెడ్డి, ఎండీ.అంజాద్, పాపా నాయక్, పాల్వాయి రాంరెడ్డి, పిల్లుట్ల సైదులు, వాడపల్లి రమేష్,వెంకట్‌రెడ్డి, కరిమున్నిసా బేగం, బాబునాయక్, చిరుమళ్ల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ 4న ధర్నా

- టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్



నవతెలంగాణ-హైదరాబాద్

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాల్సిన అవసరం ఉందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై భరోసాను పార్టీ కార్యకర్తలకు నాయకులు ఇవ్వాలని చెప్పారు. ఈ మేరకు సెప్టెంబర్ నాలుగున ఇందిరాపార్కు దగ్గర ధర్నా నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు గురువారం పార్టీ శ్రేణులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు, కో-ఆర్డినేటర్లు, త్రిమెన్ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్లమెంటరీ పార్టీ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఖీ పండగ పురస్కరించుకొని టీడీపీ కుటుంబ సభ్యులకు ముఖ్యంగా రాష్ట్రంలోని యావత్ మహిళా సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

పీఈసీ సమావేశం వాయిదా

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక కోసం సెప్టెంబర్ 2న నిర్వహించాల్సిన తెలంగాణ కాంగ్రెస్ 'ప్రదేశ్ ఎన్నికల కమిటీ' (పీఈసీ) సమావేశం వాయిదా పడింది. అదే రోజు వైఎస్ఆర్ వర్ధంతితోపాటు పలు కార్యక్రమాలు ఉన్నందున సమావేశం వాయిదా వేయాలని పార్టీ నిర్ణయించింది. తదుపరి సమావేశం ఈనెల 3న సాయంత్రం నాలుగు గంటలకు జరగనుంది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల పూర్తి వివరాలతో పరిశీలన చేయనుంది. ఈనెల 4న టీపీసీసీ స్క్రీనింగ్ కమిటీ సమావేశం కానుంది. పీఈసీతో స్క్రీనింగ్ కమిటీ చైర్మెన్ మురళీధరన్ సమావేశం కానున్నారు.

ఖర్గే గురించి మాట్లాడే అర్హత హరీశ్‌కు లేదు

- మహేష్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గురించి మాట్లాడే అర్హత మంత్రి హరీశ్‌రావుకు లేదని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ఖర్గే చరిత్ర ఏంటో హరీశ్‌రావు తెలుసుకుంటే మంచిది. ఖర్గే దళితవర్గంలో పుట్టి ఏఐసీసీ అధ్యక్షులు అయ్యారు ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ మా నిబద్ధత. నిదర్శనం. గత తొమ్మిదేండ్లుగా బీఆర్ఎస్ దళితులను మోసం చేస్తూనే ఉన్నది. రాష్ట్ర సంపదను కల్వకుంట్ల కుటుంబం కొల్లగొట్టింది. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలకు డిపాజిట్లు రావు. సెప్టెంబర్ 2వ తేదీన షాద్‌నగర్‌లో బీసీ డిక్లరేషన్ సభ ఉంటుంది' అని తెలిపారు.

బీజేపీకి అభ్యర్థులు కరువు

కాంగ్రెస్, బీఆర్ఎస్ అసంతృప్తుల కోసం ఎదురుచూపు

ఉన్నవారిలో గ్రూప్ వార్

- భువనగిరిలో జిట్టా ఉండేనా.. పోయేనా..
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉనికి కోసం వెతుకులాట



నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నల్లగొండ జిల్లా బీజేపీలో ముసలం మొదలైంది. గ్రూప్ వార్ తారాస్థాయికి చేరింది. పార్టీలో ఉన్న ఒకరిద్దరు లీడర్ల మధ్య కూడా టికెట్ కోసం పోటీ పెరగడం.. కొత్త నేతల చేరికతో పాత క్యాడర్ అయోమయానికి గురవుతోంది. దాంతో బీజేపీకి ఉమ్మడి జిల్లాలోని ఒకట్రెండు నియోజకవర్గాలపై ఉన్న కొద్దిపాటి పట్టు కూడా సన్నగిల్లుతోంది. దీనికితోడు పార్టీ కార్యక్రమాలు మినహా ఏ ప్రజాసమస్యలపైనా పనిచేయకపోవడం, క్షేత్రస్థాయి క్యాడర్‌కు లీడర్లు అందుబాటులో ఉండకపోవడం.. తదితర అంశాల వల్ల గ్రామీణ స్థాయిలో ఆ పార్టీకి ఆదరణ కరువైంది. దాంతో రాష్ట్ర నాయకత్వానికి సైతం ఏం చేయాలో పాలుపోవడం లేదనే చర్చ నడుస్తోంది.

ఉమ్మడి జిల్లాలో బీజేపీ పరిస్థితి ఇదీ..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీజేపీ పరిస్థితి గతం కంటే దారుణంగా తయారయ్యిందనే చెప్పాలి. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కొద్దోగొప్పో చెప్పుకోదగ్గ లీడర్లు కన్పించారు. ఈసారి అభ్యర్థులను వెతుక్కోవడం గగనంగా మారింది. భువనగిరి, మునుగోడు, నల్లగొండ, నకిరేకల్, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో గ్రూప్ వార్ నడుస్తోంది. భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు ఓవైపు గూడూరు నారాయణరెడ్డి.. మరోవైపు జిట్టా బాలకృష్ణారెడ్డిల పేర్లు వినిపిస్తుండగా, ఇద్దరు నేతల మధ్య సఖ్యత కొరవడింది. దాంతో నియోజకవర్గంలో బీజేపీ క్యాడర్‌లో అయోమయం నెలకొంది. దీనికితోడు కాంగ్రెస్ పార్టీ నుంచి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్ కండువా కప్పుకోవడంతో అక్కడ కాంగ్రెస్‌కు బలమైన క్యాండెట్ అవసరం పడింది. దాంతో జిట్టా బాలకృష్ణారెడ్డి బీజేపీకి బై.. బై.. చెప్పి చెయ్యి అందుకోవాలని ఆరాట పడుతున్నారనే ప్రచారమూ సాగుతోంది.

నియోజకవర్గాల్లో బలమైన నేతల కోసం వెతుకులాట..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, వాటిలో బీజేపీ ప్రభావం ఎంతోకొంత ఉన్నవి రెండు మూడు నియోజకవర్గాలకు మించిలేవు. మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరిలో జిట్టా బాలకృష్ణారెడ్డి, గూడూరు నారాయణరెడ్డి, నల్లగొండలో మాదగోని శ్రీనివాస్‌గౌడ్, కన్మంతరెడ్డి శ్రీదేవి, నాగం వర్షిత్‌రెడ్డి, నాగార్జునసాగర్‌లో ఉప ఎన్నికలో పోటీకి దిగిన రవినాయక్, కంకణాల నివేదితారెడ్డి, సూర్యాపేటలో సంకినేని వెంకటేశ్వరావుల పేర్లు ప్రధానంగా విన్పిస్తున్నాయి. ఇందులో చివరకు ఎంతమంది ఉంటారనేది ఆ పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

మిగిలిన నియోజకవర్గాల్లోనైతే బీజేపీకి చెప్పుకోదగిన లీడర్లు లేరని సొంత పార్టీ నేతల్లోనే చర్చ జరుగుతుండటం గమనార్హం. ఇదే తరహాలో నాగార్జునసాగర్ ఉప ఎన్నికలో రవి నాయక్ కనీసం గౌరవప్రదమైన ఓట్లను దక్కించుకోకపోవడం.. మునుగోడు ఉప ఎన్నికలో రెండో స్థానంలో నిలిచినా.. అది రాజగోపాల్‌రెడ్డికి వ్యక్తిగతంగా పడిన ఓట్లేననే ప్రచారం ఉంది. మిర్యాలగూడ, నకిరేకల్, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్, దేవరకొండ తదితర నియోజకవర్గాల్లో అభ్యర్థులే లేరని సమాచారం. అయితే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో టికెట్ దక్కని ఆశావాహులు బీజేపీ వైపు చూస్తారని, వారిని పోటీలోకి దింపేందుకు చివరి నిమిషం వరకు వెయిట్ చేయాలనే ధోరణితో ఉన్నట్టు ఇటీవల జరిగిన పార్టీ అంతర్గత సమావేశంలో చర్చకు వచ్చినట్టు సమాచారం. ఏదేమైనా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీజేపీ మనుగడ కష్టమైన పనే..

నల్లగొండ, మునుగోడు అసెంబ్లీల్లో..

నల్లగొండ, మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ బీజేపీ గడ్డు పరిస్థితి ఎదుర్కొంటోంది. నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మాదగోని శ్రీనివాస్‌గౌడ్, కన్మంతరెడ్డి శ్రీదేవి, నాగం వర్షిత్‌రెడ్డిల మధ్య గ్రూప్ వార్ జోరుగా నడుస్తోంది. టికెట్ కోసం ఎవరి ప్రయత్నాల్లో వారు ముమ్మరంగా ఉన్నారనే చెప్పాలి. అయితే నల్లగొండ అసెంబ్లీ బాధ్యతలను మొదటి నుంచి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ మోస్తూ వచ్చారనే ప్రచారం ఉంది. ఇటీవల తెరపైకి వచ్చిన నాగం వర్షిత్ రెడ్డి పార్టీ నియమావళిని పక్కకు నెట్టి.. బీజేపీ టికెట్ తనదేననే ప్రచారం చేస్తుండటంపై సొంత పార్టీ నేతల నుంచి భిన్నస్వరం విన్పిస్తోంది. మునుగోడు నియోజకవర్గంలోనూ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తీరుపై పాత బీజేపీ క్యాడర్ అసంతృప్తితో ఉంది. దీనికితోడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరతారనే ప్రచారం సైతం బీజేపీ క్యాడర్‌ను సందిగ్ధంలో పడేస్తోంది.

కొత్తగూడెం ఏరియాలో 121 శాతం బొగ్గు ఉత్పత్తి

- నిరంతరంగా కారుణ్య నియామకాలు
- విలేకర్ల సమావేశంలో జీఎం షాలేం రాజు



నవతెలంగాణ-కొత్తగూడెం

ఆగస్టు నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడిన 9.39 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 11.39 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 121 శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించారని, ఈ ఏరియాలో ఇప్పటి వరకు 522 వారసులకు కారుణ్య నియామకాలు కల్పించామని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు తెలిపారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రుద్రంపూర్ జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి ఏరియా 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 49.93 లక్షల టన్నులకు గాను 56.78 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 114 శాతం ఉత్పత్తి లక్ష్యం సాదించామని తెలిపారు. ఉత్పత్తి చేసిన బొగ్గును రోడ్డు, రైల్ మార్గాల ద్వారా 13.08 లక్షల టన్నులు రవాణా చేసినట్టు చెప్పారు. ఇలా ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 64.56 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందన్నారు. ఏరియాలో 114 శాతం ఉత్పత్తిని సాధించడం పట్ల కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగులు, అధికారులకు, సూపర్‌వైజర్లకు అభినందనలు తెలిపారు. ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తిని రక్షణతో, ఎలాంటి ప్రమాదాలు లేకుండా ఉత్పత్తి సాధించడం గర్వకారణమన్నారు. జేవీఆర్ సీహెచ్‌పీలో అత్యధిక బొగ్గు రవాణాకు సహకరించి పనిచేసిన ఉద్యోగులు, అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కొత్తగూడెం ఏరియాలో కారుణ్య నియామకాల కింద ఇప్పటి వరకు 522 మంది వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్టు చెప్పారు. 58 మందికి ఉద్యోగం బదులుగా ఏక మొత్తంలో బెనిఫిట్స్, ఒకరికి నెలవారి భృతి మంజూరు చేశామన్నారు. రూ.10 లక్షల వరకు ఇంటి రుణంపై వడ్డీని కొత్తగూడెం ఏరియా 373 దరఖాస్తులకు గాను 352 మందికి మంజూరు అందచేశామని, మిగిలిన 21 సరైన పత్రాలు సమర్పిస్తే మంజూరు పత్రాలు అందచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజీఎం (ఫైనాన్స్) కె.హానా, సుమలత, పర్సనల్ మేనేజర్ డి.కిరణ్ బాబు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ డి.రమణ రెడ్డి, సింగరేణి సేవా సమితి కో- ఆర్డినేటర్ సాగర్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

సంపాదకీయం

చైనాను కవ్విస్తున్న అమెరికా, బ్రిటన్!

ఒకవైపు ఐరాస ఆమోదించిన ఒకే చైనా విధానానికి తాము కట్టుబడి ఉన్నామని చెబుతూనే దాన్నుంచి వైదొలగటమే కాదు, చైనాను రెచ్చగొట్టే విధంగా అమెరికా, బ్రిటన్ వాటిని అనుసరించే పశ్చిమ దేశాల తీరు గర్హనీయం. ఇటీవలి కాలంలో వాటి వేగం పెరిగింది. ఈ శక్తుల కుట్రలను ఎప్పటికప్పుడు పసిగడుతూ తన జాగ్రత్తలో తానుంటున్న చైనా అమెరికా కూటమికి ధీటుగా తన సత్తా ఏమిటో మిలిటరీ విన్యాసాల ద్వారా

> బ్రిటన్ విదేశాంగ మంత్రి జేమ్స్ క్లవర్లీ చైనా పర్యటనలో ఉండగా తైవాన్‌ను ఒక స్వతంత్ర దేశంగా పార్లమెంట్‌కు సమర్పించిన పత్రాల్లో పేర్కొన్న అంశం వెలుగులోకి వచ్చింది. నోటితో మాట్లాడుతూ నొసటితో వెక్కిరించటం ఇది. ఐదు సంవత్సరాల తరువాత చైనాతో సంబంధాలను మెరుగుపరచుకొనే పేరుతో బీజింగ్ వచ్చిన తమ మంత్రి అక్కడ ఉండగానే సునాక్ సర్కార్ ఈ విధంగా వ్యవహరించటం ఏ విధంగా చూసినా రెచ్చగొట్టటమే. ఒకే చైనా విధానాన్ని బ్రిటన్ కూడా ఆమోదించింది. అలాంటిది ఐదు దశాబ్దాల తరువాత ఒక స్వతంత్ర దేశంగా పేర్కొనటం వెనుక దుష్ట ఆలోచన తప్ప మరొకటి కనిపించటం లేదు.

చూపుతున్నది. రష్యాను దెబ్బతీసేందుకు గాను దాని సరిహద్దుల వరకు నాటోను విస్తరించేందుకు వేసిన ఎత్తులో భాగంగా ఉక్రెయిన్‌కు సభ్యత్వమివ్వాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. దానికి ప్రతిగా రష్యా 2022 ఫిబ్రవరి 24 నుంచి సైనిక చర్యను ప్రకటించి నాటో పథకాలను దెబ్బతీస్తున్నది. ఎదురుదాడి పేరుతో ఇటీవలి కాలంలో పశ్చిమ దేశాలు ఇచ్చిన అస్త్రాలతో ఉక్రెయిన్ మిలిటరీ ఏకంగా రష్యా భూభాగాల మీద దాడులకు పాల్పడుతూ పుతిన్ సేనలను కవ్విస్తున్నది. ఇపుడు పశ్చిమ దేశాలు చైనా మీద కేంద్రీకరించాయి. ఎక్కడో ఒక చోట చిచ్చు ఆరకుండా చూడటమే వాటి లక్షణం.



ఒక సర్వసత్తాక దేశానికి అందించే మాదిరి మిలిటరీ సాయాన్ని గత ఏడున్నర దశాబ్దాలుగా చైనా తిరుగుబాటు రాష్ట్రమైన తైవాన్‌కు అందించాలని తాజాగా అమెరికా నిర్ణయించింది. అన్ని అంతర్జాతీయ సూత్రాలు, సంప్రదాయాలకు ఇది విరుద్ధమే. ఎనిమిది కోట్ల డాలర్ల విలువ గల మిలిటరీ సామగ్రిని అందచేసేందుకు అనుమతించాలని పార్ల మెంటును ఒక నోటిఫికేషన్ ద్వారా కోరింది. ఇదిగాక కొద్ది వారాల క్రితం 34.5 కోట్ల డాలర్ల ఆయుధాలు, ఎఫ్-16 యుద్ధ విమానాల ద్వారా కిరణశోధనకు అవసరమైన మరో 50 కోట్ల డాలర్ల వ్యవస్థలను కూడా అందించాలని బైడెన్ సర్కార్ నిర్ణయించింది. అమెరికా కనుసన్నలలో నడిచే బ్రిటన్ కూడా చైనాను గిల్లుతున్నది. బ్రిటన్ విదేశాంగ మంత్రి జేమ్స్ క్లవర్లీ చైనా పర్యటనలో ఉండగా తైవాన్‌ను ఒక స్వతంత్ర దేశంగా పార్లమెంట్‌కు సమర్పించిన పత్రాల్లో పేర్కొన్న అంశం వెలుగులోకి వచ్చింది. నోటితో మాట్లాడుతూ నొసటితో వెక్కిరించటం ఇది. ఐదు సంవత్సరాల తరువాత చైనాతో సంబంధాలను మెరుగుపరచుకొనే పేరుతో బీజింగ్ వచ్చిన తమ మంత్రి అక్కడ ఉండగానే సునాక్ సర్కార్ ఈ విధంగా వ్యవహరించటం ఏ విధంగా చూసినా రెచ్చగొట్టటమే. ఒకే చైనా విధానాన్ని బ్రిటన్ కూడా ఆమోదించింది. అలాంటిది ఐదు దశాబ్దాల తరువాత ఒక స్వతంత్ర దేశంగా పేర్కొనటం వెనుక దుష్ట ఆలోచన తప్ప మరొకటి కనిపించటంలేదు. తైవాన్‌తో ఎలాంటి దౌత్య సంబంధాలు లేకుండా ఇలా చిత్రించటం ఉద్రిక్తతలను పెంచటమే. బ్రిటన్ చరిత్రలో అతి తక్కువగా 50 రోజులు మాత్రమే ప్రధాని పదవిలో ఉన్న నాయకురాలిగా చరిత్రకెక్కిన లిజ్ ట్రస్ కన్సర్వేటివ్ పార్టీ నేత. భద్రతా పరంగా బ్రిటన్‌కు ముప్పు తెచ్చే దేశంగా చైనాను ప్రకటించాలని, దానికి అనుగుణంగా ఉండాలని, కాని అందుకు భిన్నంగా జరుగుతోందని స్వంత పార్టీకి చెందిన సునాక్ ఏలిక మీద ఆమె ధ్వజమెత్తింది. పార్టీలో ప్రత్యర్థులను సంతుష్టీకరించేందుకు జేమ్స్ క్లవర్లీ కూడా చూశారు. చైనా ఉపాధ్యక్షుడు హన్ ఝెంగ్‌తో భేటీ తరువాత విలేకర్లతో మాట్లాడుతూ చైనా ప్రతినిధులతో జరిపిన అన్ని సమావేశాల్లోనూ చైనాలో మానవ హక్కుల భంగం గురించి చెప్పానని, ఇక ముందు కూడా చెబుతూనే ఉంటానని చెప్పుకున్నాడు.

దక్షిణ చైనా సముద్రంలో స్వేచ్ఛా నౌకాయానం పేరుతో ఆ ప్రాంత దేశాలను చైనా వ్యతిరేక కూటమిలో చేర్చేందుకు అమెరికా చేయని ప్రయత్నం లేదు. ఒక వైపు దౌత్యపరంగా వత్తిడి, ప్రలోభాలతో అనేక దేశాలను తన అదుపులోకి తెచ్చుకొనేందుకు చూస్తున్నది. మరోవైపు చైనా కూడా దాన్ని అడ్డుకొనేందుకు దౌత్యపరంగా పావులు కదపటమే గాక ఎవరైనా తైవాన్ పేరుతో రాజకీయం చేస్తే డొక్క చించుతామని హెచ్చరిస్తున్నది. దానిలో భాగంగానే నలభై గంటల పాటు ఏకధాటిగా శత్రు జలాంతర్గాములను ఎదుర్కొని దెబ్బతీసే మిలిటరీ విన్యాసాలను తాజాగా జరిపింది. డజనుకు పైగా జలాంతర్గాలపై నిఘావేసే వైమానిక దళాలతో యుద్ధం సంభవించినపుడు ఎలా వ్యవ హరించేదీ అచరణాత్మంగా నిర్వహించి సిబ్బందికి అవగాహన కలిగించారు. శత్రు జలాంతర్గాములను పసిగట్టటం, వాటి మీద దాడులను ఎలా జరపాల్సిందీ శిక్షణ ఇచ్చారు. దక్షిణ చైనా సముద్రంలో చైనాను కవ్విస్తూ మరో యుద్ధ రంగాన్ని తెరిచేందుకు పశ్చిమ దేశాలు పూనుకున్నాయి. అందుకోసం తైవాన్‌ను పావుగా వాడుకుంటున్నాయి. ఈ నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోకుండా అక్కడ జరుపుతున్న కుట్రలను అర్థం చేసుకోలేము.

మనువాదం వర్సెస్ మానవవాదం


డాక్టర్ దేవరాజు మహారాజు

ఇవాళ ప్రపంచంలో మూడు అతిపెద్ద భారీ వ్యాపార వస్తువులు ఉన్నాయి. ఒకటి-ఆయుధాలు, రెండు- మాదక ద్రవ్యాలు, మూడు-ఆధ్యాత్మికత. ఆయుధాలు, మాదక ద్రవ్యాలు తయారీలో ఎంతోకొంత పనిచేయాల్సి ఉంటుంది. ఏదో ఒకటి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఆధ్యాత్మికతలో ఇవ్వాల్సింది ఏమీ ఉండదు. చేయాల్సింది కూడా ఏమీ ఉండదు. అందుకే భారతదేశంలో ఆధ్యాత్మికవేత్తలు ఎక్కువ. ఈ ఆధ్యాత్మిక సూపర్ మార్కెట్‌లో అడిగిన వెంటనే నిర్వాణం దొరుకుతుంది. ఈ మెయిల్‌లో మోక్షం అందుతుంది. ఆత్మ సాక్షాత్కారంలో క్రాష్ కోర్సు ఉంటుంది. నాలుగైదు సులభ వాయిదాలలో విశ్వచైతన్యం లభిస్తుంది. ఈ ఆధ్యాత్మిక సూపర్‌మార్కెట్‌కు ప్రపంచ వ్యాప్తంగా గొలుసు దుకాణాలున్నాయి. అశాంతితో ఉన్న ఉన్నత వర్గాలు, సంపన్న కుటుంబాలు ఆ దుకాణాలలో ఆధ్యాత్మికత పేరుతో దొరికే ఫాస్ట్‌ఫుడ్ కొనుక్కుని తింటూ ఉంటాయి. అదేమిటో పూటపూటకూ రెక్కలు ముక్కలు చేసుకునే అలగా జనానికి దీని అవసరమే ఉండదు.

నిజాలు చెప్పినప్పుడు ఎవరి మనోభావాలైనా దెబ్బ తింటే, వారు-వారి మనోభావాల్ని మార్చుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే నిజాలు ఎప్పుడూ మారవు. వాటిని మార్చి చెప్పి కొందరికి సంతోషం కలిగించాలనుకుంటే అవి, అప్పుడు నిజాలుగా ఉండవు కదా? నిజాలు తెలుసుకోవాలనుకున్న నిజాయితీ గలవారు మనోభావాల్ని మూసి పెట్టుకుని, నిజాలు అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలి! కృష్ణా కాన్షస్‌నెస్‌కు సంబంధించిన ఓ స్వామి, మనల్ని ఎలా ఆలోచించమని చెపుతున్నాడో చూడండి... దేవాలయాల అవసరం చాలా ఉంది అని, మనతోనే చెప్పించాలని చాలా తాపత్రయ పడుతున్నాడు. ఆయన ఇలా అన్నారు...

"దేవాలయాలు కట్టడానికి అనవసరంగా ధనం ఎందుకు ఖర్చు చేస్తున్నారూ? అని కొందరు అంటూ ఉంటారు. దేవాలయాలు కట్టడంకంటే పేదల ఆకలి తీర్చవచ్చు కదా? పాఠశాలలు, ఆసుపత్రులు కట్టొచ్చుకదా? అవసరమైన వారికి అవసరమైన రీతిలో ఖర్చు చేయవచ్చు కదా?" అని ప్రశ్నిస్తుంటారు. నిజమే! కానీ, క్లబ్‌లు, పబ్‌లు, సినిమా హాళ్ళు, క్రికెట్‌ల మీద ఎందుకు ఖర్చుచేస్తున్నారు - అనేది మాత్రం ఆలోచించరు. మనిషన్నాక ఎంటర్‌టెయిన్‌మెంట్ అవసరం కదా అని అంటారు. కానీ, ఎన్‌లైట్‌మెంట్ (ENLIGHTENMENT) కూడా అవసరమని ఆలోచించరు. మనిషైన వాడికి ఆధ్యాత్మిక చింతన, ప్రశాంత జీవనం అవసరమే కదా? మానసిక వేదనలతో రోజుకు ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అదుపుతప్పిన ఆవేశాలతో ఎందరో ఎన్నో దుర్మార్గాలు చేస్తున్నారు. వారిని సన్మార్గంలో పెట్టాల్సిన పనిలేదా? దైవ చింతనతో గడుపుతూ జీవితాన్ని సక్రమ మార్గంలో పెట్టుకోవాల్సిన పని లేదా? మా హరేరామ హరేకృష్ణ మిషన్‌లాంటివి పేదలకు ఉచిత భోజనం కూడా అందిస్తున్నాయి. మత పరమైన విహార యాత్రలు పెరిగితే, ఆర్థిక వనరులు పెరుగుతాయి. వాటి చుట్టూ మరెన్నో వ్యాపారాలు పెరుగుతాయి. ఇవన్నీ ఎందుకు ఆలోచించరూ?" అని స్వామి ప్రశ్నించారు.


ఇందులో మనం ఎన్‌లైట్‌మెంట్ - జ్ఞానో దయం గురించి మాట్లాడే పనేలేదు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని మతాల ప్రార్థనా స్థలాల్లో 'పూజారులు'గా ఉన్నవారికే జ్ఞానోదయం కాలేదు. ఇక ఓ గంట కోసమో, పూటకోసమో ఇలా వెళ్ళి అలా వచ్చేవారికి ఏం జ్ఞానోదయం అవుతుందీ? హరేరామ హరేకృష్ణ వాళ్ళు, సిక్కు గురుద్వార వాళ్ళు, సంత్ సంగ్‌ల వాళ్ళు వాళ్ళదగ్గరికి వచ్చిన వారికి భోజనం పెడుతుంటారు. ఎందుకంటే వారి దగ్గరికి వచ్చినవారి సంఖ్య తగ్గిపోగూడదని! అది వారి జాగ్రత్త!! జనం ఆకలి తీర్చాలంటే మురికివాడల్లో తిండిలేక మలమల మాడుతున్న వారి దగ్గరికి వెళ్ళాలి. హిందూ దేవాలయాల ముందు మెట్ల ముందు అడుక్కునేవారు ఉంటారు. వారి ఆకలి తీర్చాలి కదా?

క్రికెట్, పబ్స్, సినిమాహాళ్ళు ఎలా వ్యాపార కేంద్రాలో- అలా అన్ని మతాల అన్ని ప్రార్థనా స్థలాలు, దేవాలయాలు కూడా వ్యాపార కేంద్రాలేనని మొదట ఒప్పుకోండి! ఎన్ని ఆత్మహత్యలు ఈ దేవాలయాలు ఆపగలిగాయి? ఎన్ని అత్యా చారాల్ని, ఎన్ని హత్యల్ని, ఎన్ని డ్రగ్స్ దందాల్ని ఈ దైవ క్షేత్రాలు ఆపగలిగాయీ? ఎవరైనా లెక్కలివ్వగలరా? ఈ ఆధ్యాత్మికత ఎంతమందికి ప్రశాంతత ఇవ్వగలుగుతోంది? ఎంతమందికి ఆత్మస్థయిర్యాన్ని ఇవ్వగలుగుతోంది? ప్రపంచంలో ఎక్కడా లేని ఆధ్యాత్మిక కేంద్రాలు ఈ దేశంలో ఎక్కువ! మరి ఏ దేశంలోనూ లేని అల్లకల్లోలం ఈ దేశంలో ఎందుకుందీ? ఆత్మవిమర్శ చేసుకోవాలి కదా? దేవుడొక్కడే అని చెపుతున్నప్పుడు ఇన్ని రకాల ప్రార్థనా స్థలాలు ఎందు కున్నాయీ? వాటి మధ్య విభేదాలెందుకున్నాయి? వాటి కారణంగా జనం ఎందుకు విడిపోతున్నారూ? జనం మధ్య రాజకీయాలు చొరబడి అఘాధాలు ఎందుకు పెంచుతున్నాయీ? జనం మధ్య చిచ్చు పెట్టి ఘర్షణలకు ఎందుకు దారి తీస్తున్నాయీ? ఏ మత కేంద్రంలోనైనా 'మానవత్వం' అనే మాట వినిపించదు ఎందుకూ? మనిషి ప్రమేయం లేకుండా ఏ మతానికి చెందిన ఏ దేవుడైనా ఏమీ చేయలేడని ఎందుకు ప్రకటించరు? జ్ఞానోదయం సంగతి తర్వాత చూద్దాం ముందు మీరు చెప్పే దేవదేవుణ్ణి 'నిజం' చేసి చూపండి.

దేవుడే అబద్ధం! అబద్ధానికి బంగారు కిరీటాలు పెట్టి,

> క్రికెట్, పబ్స్, సినిమాహాళ్ళు ఎలా వ్యాపార కేంద్రాలో- అలా అన్ని మతాల అన్ని ప్రార్థనా స్థలాలు, దేవాలయాలు కూడా వ్యాపార కేంద్రాలేనని మొదట ఒప్పుకోండి! ఎన్ని ఆత్మహత్యలు ఈ దేవాలయాలు ఆపగలిగాయి? ఎన్ని అత్యాచారాల్ని, ఎన్ని హత్యల్ని, ఎన్ని డ్రగ్స్ దందాల్ని, ఈ దైవ క్షేత్రాలు ఆపగలిగాయీ? ఎవరైనా లెక్కలివ్వగలరా? ఈ ఆధ్యాత్మికత ఎంత మందికి ప్రశాంతత ఇవ్వగలుగుతోంది? ఎంత మందికి ఆత్మస్థయిర్యాన్ని ఇవ్వగలుగుతోంది? ప్రపంచంలో ఎక్కడా లేని ఆధ్యాత్మిక కేంద్రాలు ఈ దేశంలో ఎక్కువ! మరి ఏ దేశంలోనూ లేని అల్లకల్లోలం ఈ దేశంలో ఎందుకుందీ? ఆత్మవిమర్శ చేసుకోవాలి కదా?

పట్టుబట్టలు కట్టి, గుళ్ళూ గోపురాలు కట్టి, పూజలు, భజనలు చేసినంత మాత్రాన అబద్ధం నిజమైపోతుందా? కల్పించుకున్న దేవుడు శక్తిమంతుడైపోతాడా? ఒకవైపు దేవుణ్ణి శక్తిమంతుణ్ణి చేయడానికి-మరోవైపు మనుషుల్ని విభజించి శక్తిహీనులుగా తయారుచేయడానికి రాసుకున్నదే 'మనుధర్మ శాస్త్రం'. ఇది మనుషులంతా ఒక్కటే అని చెప్పే ఆధునిక మానవవాదం ముందునిలవదు- మనసు ప్రశాంతంగా ఉండాలంటే ఏ ప్రార్థనా స్థలమూ అక్కరలేదు. ఏ నది ఒడ్డునో, చెరువు గట్టునో, చెట్ల మధ్యో గడిపితే చాలు. ఏదీ లేకపోతే డాబామీద పడుకుని ఆకాశం, నక్షత్రాలు చూస్తూ ఆనందించగలిగితే చాలు. ఇష్టమైన సంగీతం వింటేనో, ఇష్టమైన సాహిత్యం చదివితేనో మనసు ప్రశాంతంగా ఉంటుంది. దేవాలయాల చుట్టూ, ప్రార్థనా స్థలాల చుట్టూ తిరిగి ఎన్‌లైట్‌మెంట్ పొందిన వాడు ఎవడైనా ఉన్నాడా? వేల వేల మందితో కలిసి, క్యూలలో నిలబడి, దైవదర్శనం గోలలో పడి, ఒళ్ళు హూనమై తలనొప్పులు తెచ్చుకునే వారికి నిజంగానే జ్ఞానోదయం కావాలి. కానీ అవుతోందా? ఆధ్యాత్మిక ప్రశాంతత-అక్కడ లభిస్తోందా? ఎవరికి వారు ఆలోచించుకోవాల్సిన విషయం. పారసిటమాల్ బిళ్ళవేసుకుంటే జ్వరం తగ్గినట్టు-ఏ ప్రార్థనా స్థలానికో పోయి కూచుంటే జ్ఞానోదయమైన ఉదంతా



లున్నాయా? దేవాలయాల నిర్మాణం కన్నా పాఠశాలలు కట్టండి! ఆసుపత్రులు కట్టండి!! అని చెప్పేది ఎందుకంటే భావితరాల కోసం. ఇప్పటి పిల్లల్ని రేపటి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడం కోసం. ఇక ఆసుపత్రులుంటేనే అందరి ఆరోగ్యాలు బావుంటాయి గనుక!

ప్రార్థనా స్థలాలకు వెళితే చదువురాదు, ఆరోగ్యమూ బాగుపడదు. లేని దేవుణ్ణి నమ్మి మూఢభక్తికి అలవాటు పడి జీవితాన్ని అబద్ధంగా మార్చుకోవడం జరుగుతోంది. జబ్బులకు వైద్యం చేయించుకోకుండా దేవుడికి మొక్కుకున్నంత మాత్రాన, ముడుపులు కట్టినంత మాత్రాన, ఉపవాసాలున్నంత మాత్రాన ఎవరికీ ఏ జబ్బూ ఎప్పుడూ తగ్గలేదు. తగ్గినవి ఉంటే నిరూపించి చూపాలి కదా? ప్రార్థనా స్థలాన్ని కానీ, దైవ క్షేత్రాన్ని కానీ దర్శించుకుని వస్తే శరీరం నుంచి నెగటివ్ ఎనర్జీ వెళ్ళిపోయి పాజిటివ్ ఎనర్జీ వస్తుంది- అని కొందరు విశ్వాసకులు దుష్ప్రచారం చేస్తుంటారు. వ్యక్తిగతంగా మనిషి ఆలోచనా విధానాన్ని బట్టి పాజిటివ్, నెగిటివ్‌లు ఉంటాయి తప్పితే ఏ దేవుడి దగ్గరికి వెళ్ళినా వెళ్ళకపోయినా ఏమీ ఉండదు. మొక్కులు, ముడుపులు ఎంత హాస్యాస్పదంగా ఉంటాయో చెప్పడానికి ఇక్కడ ఒక వాస్తవ సంఘటనని గుర్తుచేస్తున్నాను. ఒకసారి ఒకతను అడవిలో నడుస్తూ ఉండగా చెప్పు తెగిపోయింది. తెగిన చెప్పుతో ముందుకు నడవలేక అతను ఒక చిలిపి పనిచేశాడు. దాని పక్కన గల ఒక చెట్టుకు తెగిన చెప్పులు తగిలించి, చెట్టు పక్కన ఉన్న బండమీద బొగ్గుతో ఇలా రాశాడు... "ఈ చెట్టు కొమ్మమీద మీ చెప్పులను వేలాడదీస్తే మీ భార్య మీ చెప్పుచేతల్లో ఉంటుంది" అని... రాసి వెళ్ళిపోయాడు. అంతే! కొన్నాళ్ళకు ఆ చెట్టుకొమ్మలకు వందల చెప్పులు వేలాడబడ్డాయి. తెగిన చెప్పులు కాదు, వాడుకుంటున్న మంచి జతలు, కొత్తగా కొన్నవీ, అన్నీ చెట్టుకొమ్మల మీదికి చేరాయి. ఆ ప్రాంతంలో అదొక ఆచారమైంది. తర్వాత కాలంలో ఆ చెప్పుల చెట్టును వెతుక్కుంటూ జనం రాసాగారు. కొంతకాలానికి ఆ చెట్టు ఎటువైపు ఉందో చూపడానికి డైరెక్షన్ బోర్డులు వెలిశాయి. చెప్పులచెట్టు - తిరనాళ్ళ అయ్యింది. ప్రతి సంవత్సరం జనం గుమిగూడి ఉత్సవం చేయడం ప్రారంభించారు. సంప్రదాయాల పేరుతో మూర్ఖత్వం ఎలా వ్యాప్తి చెందుతుందో చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ! ఇలాంటివి దేశంలో అనేక చోట్ల అనేక ఉత్సవాలు జరుగుతూనే ఉన్నాయి.

"ప్రపంచం మారాలని మనం కోరుకోవడం కాదు, మార్పు మనతో మొదలైతే ప్రపంచం అదే మారుతుంది" అని అన్నాడు ప్రపంచ ప్రసిద్ధ రష్యన్ రచయిత లియో టాల్‌స్టాయ్. మనదేశానికి సంబంధించి ఆలోచిస్తే, ఇక్కడ వేళ్ళూనుకుని ఉన్న మనువాదాన్ని తిరస్కరిస్తూ మానవవాదాన్ని బలపరుస్తూ ముందుకు సాగాల్సి ఉంది. మారిన పరిస్థితుల్లో ఇప్పుడు బ్రాహ్మణిజాన్ని బ్రాహ్మణులే కాదు, అధిక సంఖ్యాకులైన బ్రాహ్మణేతరులే - నెత్తిన మోస్తున్నారు. ఉదాహరణకు అయ్యప్పదీక్ష, భవానీ దీక్ష వంటి దీక్షలు తీసుకునేది బ్రాహ్మణేతరులే. అయ్యప్ప మాల, భవానీమాల, శ్రీనివాస మాల, శివమాల వంటి మాలలు వేసుకుని తిరిగేది బ్రాహ్మణేతరులే. వినాయక చవితి చందాలకు తిరిగేది, శోభాయాత్రలు నిర్వహించేది, పోటీ పడి వేలం పాటలో వినాయకుడి లడ్డూలు కొనుగోలు చేసేది బ్రాహ్మణులు కాదు, బ్రాహ్మణేతరులే. బ్రాహ్మణులు తెరవెనక ఉంటారే గానీ, కార్యరంగంలో కళ్ళముందు కనిపించే వారంతా ఇతర జాతులవారే. మనుధర్మ శాస్త్రంలో రాసి పెట్టినవన్నీ స్వంతం చేసుకుని, మనువాదాన్ని బలంగా నిలబెడుతున్నది శూద్రులే. ఈ మాట ఊరికే అనడం లేదు. పార్టీలు వేరైనా, వారు రాజకీయ ప్రత్యర్థులయినా దేశ ప్రధాని, కొందరు ముఖ్యమంత్రులు చేసే పనులన్నీ ఒకటే! వీరు బ్రాహ్మణులేం కాదు, బ్రాహ్మణిజాన్ని మోస్తున్న పక్కా శూద్రులు. ప్రజా ధనాన్ని ఒకరు ఒక దేవాలయం మీద ఖర్చుపెడితే, మరొకరు మరో దేవాలయం మీద ఖర్చుపెడుతున్నారు. పూజలకు, యాగాలకు ప్రాధాన్యమిస్తున్నారు. వాటి వల్ల సామాన్యులకు ఒరిగేదేమిటి? మూఢత్వంలోంచి వారు బయటికి రాకుండా అణిచిపెట్టడమే కదా? ఒకసారి ఆలోచించండి!

కొందరు కులం తోకల్ని "కొత్తగా"గా పేర్లకు తగిలించుకుని, తమది అస్తిత్వ పోరాటమని రొమ్ములు విరుచుకుంటున్నది చూస్తున్నాం. సామాజిక న్యాయం చేస్తున్నామంటూ ప్రభుత్వాలు కూడా కులమతాల్ని ప్రోత్సహించడం చూస్తున్నాం. ధనిక,, పేద ప్రాతిపదికన చర్యలుండాలి. కానీ, అలా జరగడం లేదు. ఒక్కోసారి ధనిక-నిమ్నవర్గాల వారికే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి. పేద-అగ్రవర్ణం వారికి అందడం లేదు. అందుకే, నాస్తికులు, హేతు వాదులు, వైజ్ఞానిక పరిశీలకులు ఈ సమాజ స్వరూపాన్ని మరింత లోతుగా, కొత్తకోణంలో పరిశీలించాల్సి ఉంది. భిన్నంగా విశ్లేషించాల్సి ఉంది!



అవినీతి నిరోధక కవచానికి బీటలు!

గత కాంగ్రెస్, యుపిఎ ప్రభుత్వాల అవినీతి పాలనకు వ్యతిరేకంగా రోజు విడిచి రోజు ప్రధాని నరేంద్ర మోడీ ధ్వజమెత్తుతునే వుంటారు. బీజేపీకి వ్యతిరేకంగా పని చేసే, పాలక ప్రాంతీయ పార్టీలకు చెందినవారి అవినీతిని లక్ష్యంగా చేసుకుంటారు. బీజేపీ ప్రభుత్వం, తాను అవినీతి రహితులమని చెప్పుకోవడానికి, అలాగే ఏ రకమైన అవినీతిని సహించబోమని (నేను తినను, నిన్ను తిననివ్వను అని) చెప్పడానికి మోడీ ప్రారంభం నుండీ ప్రయత్నిస్తూనే వున్నారు. వివిధ ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంలో వున్నప్పటి రికార్డుకు ఇది పూర్తి విరుద్ధంగా వుంది. గత తొమ్మిదేండ్లుగా ఉన్నత స్థాయిలో జరిగిన అవినీతి కేసుల్లో ఏ అధికార దర్యాప్తు సంస్థ కూడా వాస్తవమైన దర్యాప్తు నిర్వహించకుండా చూడడం వల్లనే ఈ అవినీతి రహిత అనే అభివర్ణన కొనసాగుతోంది. ప్రతిపక్ష రాజకీయ నేతలపై, బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాల్లోని మంత్రులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి), సీబీఐ వంటి సంస్థలు అనేక దర్యాప్తులు ప్రారంభించాయి. ముఖ్యంగా సంజయ్ మిశ్రా నేతత్వంలోని ఇ.డి, బీజేపీయేతర రాజకీయ వర్గాల్లోని వారి అవినీతిని మాత్రమే గుర్తిస్తున్నట్లు కనిపిస్తోంది.

ప్రభుత్వ అవినీతి కార్యకలాపాలను పరిశీలించేందుకు ఏర్పడిన వ్యవస్థ లోక్‌పాల్ ఎలాంటి అధికారాలు లేని, నిష్క్రియాపరమైన సంస్థగా మారిపోవడంతో అవినీతికి సంబంధించినంత వరకు, మోడీ ప్రభుత్వ రికార్డు కూడా పరిశుద్ధంగానే వుంచబడింది. పవిత్రమైపోయింది. అన్నా హజారే అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని ప్రారంభించడంతో 2013లో యుపిఎ ప్రభుత్వం లోక్‌పాల్, లోకాయుక్త చట్టాన్ని ఆమోదించింది. కానీ లోక్‌పాల్ సభ్యులు- ఐదుగురు జ్యుడీషియల్, నలుగురు జ్యుడీషియల్ యేతర సభ్యులను నియమించడానికి మోడీ ప్రభుత్వానికి ఐదేండ్లు పట్టింది. 2019లో వారిని నియమించారు. అప్పటి నుండి మూడేండ్లుగా లోక్‌పాల్ విచారిస్తున్న ఎలాంటి గణనీయమైన కేసు లేదా ఫిర్యాదుకు సంబంధించిన నివేదికే లేదు. వాస్తవానికి, లోక్‌పాల్ ఏం చేస్తోందన్నది పెద్ద మిస్టరీగానే వుంది. ఇకపోతే, ప్రభుత్వ వ్యయంపై నిశిత పరిశీలన జరిపే రాజ్యాంగ సంస్థ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్-కాగ్‌కు సంబంధించినంత వరకు చూసినట్లైతే, ప్రభుత్వ నిధుల్లో పెద్దఎత్తున ఏ దుర్వినియోగాన్ని వెలికి తీయకుండా కేంద్ర ప్రభుత్వంతో చక్కని సహకార స్ఫూర్తితో వ్యవహరిస్తోంది. రాఫెల్ ఒప్పందం కేసులో, కాగ్ ఒక నివేదికను ఇచ్చింది. ఫ్రెంచి కంపెనీ నుండి ఈ యుద్ధ విమానాల కొనుగోలులో నిధుల దుర్వినియోగం జరగలేదంటూ క్లీన్‌చిట్‌ని ఇస్తూ నివేదిక రూపొందించింది.

అయితే, కాగ్ ఇటీవల ఇచ్చిన నివేదికలో హైవే ప్రాజెక్ట్ అయిన ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే మీద పెట్టిన ప్రభుత్వ వ్యయంలో తీవ్రమైన అవకతవకలు జరిగాయని వెల్లడించింది. ఆర్థిక వ్యవహారాలపై కేబినెట్ కమిటీ ఆమోదించిన వ్యయం కన్నా ఏకంగా 14 రెట్లు ఈ ప్రాజెక్టు నిర్మాణం పెరిగిందని కాగ్ వెల్లడించింది. మొదట, ఆమోదించిన వ్యయం కిలోమీటరుకు రూ.18.20 కోట్లు, కానీ అది పెరిగి, పెరిగీ దిగ్భ్రాంతి కలిగించే రీతిలో కిలోమీటరుకు ఏకంగా రూ.250.77 కోట్లకు పెరిగింది. సవివరమైన ప్రాజెక్టు నివేదిక లేదని నివేదిక ఎత్తి చూపింది. అలాగే ఇతర ప్రశ్నార్థకమైన నిర్ణయాలను కూడా ఆ నివేదికలో వివరించింది. జాతీయ రాజధాని ప్రాంతంలో చేపట్టిన ఇటువంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టే సంబంధిత కొన్ని పక్షాలకు విపరీతంగా లాభాలు చేకూర్చినట్లైతే, ఇతర హైవే ప్రాజెక్టుల్లో, మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో అవినీతి ఏ స్థాయిలో నెలకొని వుంటుందో ఊహిస్తే అందరూ ఆశ్చర్యపోవాల్సిందే.

ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పి.ఎం-జెఎవై) వంటి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కుంభకోణాలు ఎలా శాశ్వతమయ్యాయో కాగ్ మరింతగా బట్టబయలు చేసింది. వైద్య రికార్డుల ప్రకారం మరణించినట్లుగా కనుగొన బడిన 3,446 మంది రోగుల చికిత్స కోసం రూ.6.97 కోట్లు పంపిణీ చేసినట్లు కాగ్ కనుగొంది. పి.ఎం-జెఎవై కింద నమోదైన దాదాపు 7.5 లక్షల మంది లబ్ధిదారులు ఒకే మొబైల్ నెంబరుతో అనుసంధానమై వున్నారు. పైగా, పి.ఎం-జెఎవై అనేది కాగిత రహిత, నగదు రహిత సర్వీస్. అయినప్పటికీ ఈ పథకం కింద అనేక రాష్ట్రాల్లో, పలువురు రోగులు నగదును చెల్లిస్తున్నారు. ఆ మొత్తాలు వివిధ రకాలుగా వుంటున్నాయి. డేటాబేస్‌లో, ధృవీకరణలో వివిధ లోపాలు, లొసుగులను కూడా గుర్తించారు. సంక్షేమ పథకాలకు చెల్లింపులను డిజిటలైజ్ చేయడం ద్వారా మధ్య దళారీలను, అవినీతిని నిర్మూలించామన్నది మోడీ ప్రభుత్వం చెబుతున్న, చేస్తున్న బడా ఆర్భాట ప్రచారాల్లో ఒకటి. అయితే, ఇటువంటి అన్ని డిజిటలైజ్ చేయబడిన పథకాలు పెద్ద ఎత్తున అవకతవకలకు వీలున్నవని పి.ఎం-జెఎవైలోని కుంభకోణాలు రుజువు చేస్తున్నాయి.

మైనారిటీ స్కాలర్‌షిప్‌ల చెల్లింపుల్లో పెద్ద కుంభకోణం జరిగిందని బయటకు వచ్చిన మరో అంశం ఈ భయాందోళనలను ధృవీకరించింది. మైనారిటీ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ కింద చురుకుగా వున్నాయంటున్న దాదాపు 53 శాతం సంస్థలు బూటకమైనవని సిబిఐ దర్యాప్తులో వెల్లడైంది. 832 సంస్థల్లో అవినీతి నెలకొని, ఐదేండ్లలో రూ.144 కోట్ల మొత్తం దుర్వినియోగం కావడానికి దారి తీసిందని పేర్కొంది. రాష్ట్రాల్లో వున్న మోసగాళ్ళే ఇటువంటి కుంభకోణాలకు, నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మోడీ ప్రభుత్వం చెప్పుకోవచ్చు. అంతేకానీ కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఎక్కడా ఎలాంటి అవినీతి లేదని చెప్పవచ్చు. అయితే, అవినీతిని అణచివేసే బాధ్యతలను చేపట్టాల్సిన కేంద్ర దర్యాప్తు సంస్థలు ఈ కర్తవ్యాన్ని చేపట్టడానికి సుముఖంగా లేవన్న వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకుంటే తీవ్రంగా దర్యాప్తు జరగాల్సిన అవసరం వుంది. ఏదేమైనా, కేంద్ర స్థాయిలో అవినీతి చొరబడకుండా చుట్టూ కట్టిన రక్షణ గోడ, కాగ్ తాజా నివేదిక వల్ల స్వల్పంగా బీటలు వారింది.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

పురుషాహంకార భాష ఇంకానా?


కె. శాంతారావు

'ఆడది తిరిగి చెడింది-మగాడు తిరగక చెడ్డాడు' ఈ సామెత స్త్రీలను కట్టిపడేసే బంధిఖానాగానూ, మగవానికి అపరిమిత స్వేచ్ఛని చ్చేదిగాను బోధిస్తుంది. అంతేకాదు, తిరుగుబోతుతనాన్ని స్త్రీకైతే నీచమైనదిగాను, మగవానికైతే రాచకార్యంగానూ విపరీతార్థంలో నొక్కి చెబుతుంది. స్త్రీ పురుషులిద్దరూ సమానమైనప్పుడు ఈ సామెత లేమిటి? అందులోని భాషా భావం మాటేమిటి? ఇలాంటి వాటిని ఎక్కడబడితే అక్కడ ఎలాబడితే అలా వాడి పురుషాహంకారాన్ని పెంచవచ్చునా? స్త్రీలను న్యూనతా భారంలోకి నెట్టవచ్చునా? అనేది విజ్ఞులే కాదు ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన విషయం. అందుకే సుప్రీం ధర్మాసనం ఇటీవల కంబాటింగ్ జెండర్ స్టీరియో టైప్స్ (మూస ధోరణి లైంగిక భావాలను ఎదుర్కొవడం) అను కరదీపికను విడుదల చేసింది.

పండిత పామరులు ఎవరెవరో ఏదేదో తెలిసీ తెలియక అహంకారంతోనో, స్వార్థంతోనో అలాంటి వక్రభాషను ఉపయోగించడం వేరు. విచక్షణ, విజ్ఞత చూపవలసిన న్యాయమూర్తులు న్యాయవాదులు ఉపయోగించడం వేరు. ఎందుకంటే వారు సామాజిక ప్రవర్తనకు దిక్సూచి వంటివారు కదా!చట్టం దృష్టిలో అందరూ సమానులే. నిష్పక్షపాతంగా, నిర్భయంగా ఎలాంటి చెడు తలంపులేకుండా, ప్రభావం గుర్తెరిగి న్యాయం అందిస్తామని చేసే ప్రమాణానికి జెండర్ మూసధోరణి అడ్డంకిగా నిలుస్తున్నట్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ తెలిపారు. న్యాయ వృత్తికి సంబంధించిన భాషల్లో, తీర్పుల్లో, అంతర్గతంగా పురుషాధిక్య భావజాలం ద్యోతకమవుతున్నట్టు తెలపడం మహిళా ఉద్యమం సాధించిన గొప్ప విజయంగా పరిగణించాలని ఆయన ఉద్ఘాటించారు. ఈ 21వ శతాబ్దంలో కూడా ఇంకనూ అలాంటి వివక్షా పద్ధతుల్లోనే కేసులు వాదించడం, తీర్పులు చెప్పడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అసలు మనుధర్మ శాస్త్రమే స్త్రీ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను కాలరాస్తూ శ్లోకాలను ఉటంకించింది. పితారక్షిత కౌమారే, భర్తారక్షిత యవ్వనే, పుత్రా రక్షిత వార్ధక్యే... నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి అని తెలిపింది. తండ్రి రక్షణలో కౌమార బాలిక, భర్త రక్షణలో యవ్వన వంతురాలైన భార్య, పుత్రుని రక్షణలో వార్ధక్య తల్లి ఉంటారు గనుక స్త్రీ స్వాతంత్ర్యానికి అర్హురాలు కాదు అనేది తాత్పర్యం. అంటే స్త్రీ ఏ వయసులోనైనా పురుషుని సన్నిధిలోనే, పరాధీనంగానే బతకాలని మనుధర్మశాస్త్రం వక్కాణిస్తున్నది. కనుకనే ప్రవచనకారులు చాలామంది పతిసేవయే సతిధర్మం అన్నట్టుగానే బోధిస్తున్నారు. కానీ స్త్రీలు తనకు



లభిస్తున్న పరిమితి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతోనే ఆటంకాలను అధిగమించి, అన్ని రంగాల్లో పురుషునితో సమానంగా అభివృద్ధి పథాన ముందుంటున్న వాస్తవాన్ని అలాంటివారు జీర్ణించుకోలేక పోతున్నారు. వారి పురుషాహంకారమే వారికి అడ్డొస్తున్నది.అందుకే తీర్పు ఇచ్చే సమయంలో మీ విధేయురాలైన భార్య, మీ విశ్వసనీయమైన భార్య అన్న పదాలు కాకుండా కేవలం భార్య అని మాత్రమే రాస్తే సరిపోతుందని ఆ కరదీపిక తెలిపింది. అలాగే ఆటపట్టించడం, వేధించడం అని కాకుండా, ఘటన తీవ్రమైనప్పుడు లైంగిక బహి రంగదాడి అని, ఇల్లాలు స్థానంలో గృహనిర్మాత, పతిత స్థానంలో సెక్స్ వర్కర్, పెళ్ళికాని తల్లి అని కాకుండా తల్లి అని మొదలైన సూచనలు ఆ కరదీపికలో చోటు చేసుకున్నాయి.

అలాగే మహిళల విషయంలో కొనసాగు తున్న అనుచిత ధోరణిని (మిత్-భ్రమ) కరదీపిక నిరసించింది. ఆడది కోరుకునే వరాలు రెండే రెండు. చల్లని సం సారం, చక్కని సంతానం అనే పాటలు మాటలు మనకు కోకొల్లలు. స్త్రీల కోర్కెలను, ఆలోచన లను నియంత్రించడం అంటే ఇదే. పరిమితం గానే ఆలోచించాలని చెప్పడం, మరల వాటినే తిరిగి వరంగా భావించాలనే ధోరణి ఇది. స్త్రీ ఎదురు మాట్లాడకూడదు. లేదంటే స్త్రీ బుద్ధి ప్రళయాంత అని మనుధర్మశాస్త్రం ఘోషిస్తుంది. స్త్రీలు పెద్దపెద్ద నిర్ణయాలు తీసుకోలేరు. పురుషులకన్నా తక్కువ సామర్థ్యం కలిగి ఉంటారు. ఈ భావనలతోనే స్త్రీలను అబలగా తీర్మానిస్తారు. తదనుగుణంగానే సాహిత్యాన్ని, సినిమాలను ఉత్పత్తి చేస్తారు. ఎప్పటికైనా స్త్రీలను పురుషులే రక్షించాలి. స్త్రీలను బలహీనం గాను, సుకుమారంగానూ, పురుషులను హీరోలుగానూ, కండల వీరుడుగానూ చూపిస్తారు. ఇదంతా వాస్తవ జీవితానికి విరుద్ధమే. స్త్రీలు ఎప్పటికీ పురుషులకు అణగిమణిగి ఉండాలని పరోక్షంగా చెప్పడమే ఇది. స్త్రీలు వారు కోరుకునే సంప్రదాయ దుస్తులే ధరించాలని, లేదంటే బరితెగించిందని, పురుషులను రెచ్చగొట్టిందని నిందలు వేస్తారు. ఇలాంటి అక్రమాలకు చెక్‌పెట్టేలా ఈ కరదీ పిక ఉన్నదని పలువురి అభిప్రాయం.

ఇలాంటి పుస్తకాలు వ్యక్తిగత స్థాయిలో కాకుండా, సామూహికంగా ప్రజానీకంను ప్రభావితం చేసేలా, వ్యవస్థలోనే పెద్ద మార్పు తీసుకువచ్చేలా పాఠ్యపుస్తకాలు రావల్సి ఉన్నది. చాలామందికి సెక్స్- జండర్‌కు తేడానే తెలియకున్నది. సెక్స్ అంటే పుట్టుకతో వచ్చేది లింగత్వం. మార్పులేనిది. జండర్ అంటే ఒక రకమైన దృష్టి కోణం. స్త్రీలు ఇలానే ఉండాలి. పురుషులు ఇలా ఉండాలని భావించడం. ఈ భావనలు -భాష - వేష ధారణ ప్రాంతం ప్రాంతానికి, కాలం కాలానికి మారుతూ ఉంటాయనే శాస్త్రీయ స్పృహ అందరం కలిగి ఉండాలి. ఇప్పటికే చాలా తిట్లు లం.. తో సంబోధిస్తూ స్త్రీలను కించపరిచే విధంగానే ఉంటాయి. సభల్లో స్త్రీలు ఉన్నారన్న విషయాన్ని మరిచి ప్రజాప్రతినిధులు సైతం ప్రత్యర్థులను ఆ విధంగా తిట్టడం మనం చూస్తూనే ఉన్నాం. ఇది ఎటువంటి భాషా సంస్కృతి?

వాడు మగాడ్రా! ఏది నీ మగతనం చూపించు? లేదా నా మగతనం చూస్తావా? అంటూ రంకెలేయడం ఇక్కడెవడూ గాజులు తొడిగించుకున్నోడు లేడు. మగవారిని అవమానించడానికి పసుపు కుంకాలు పంపడం - ఇలా ఎన్నో సంకేతాలు పురుషులను శౌర్యవంతులుగానూ, స్త్రీలను నీచంగానూ చూపడం మనం గమనిస్తూనే ఉన్నాం. చాలా సినిమాల్లో స్త్రీలను ఒసేయ్, ఏమే, రావే, పోవే అని పిలవడమే ఉంటుంది. ఎందుకిలా? అని ఎవరైనా అడిగితే పురుషాధిక్య సమాజంలో ఇలానే ఉంటుంది కదా అనే సమర్థింపు జవాబులొస్తాయి. అంటే స్త్రీ-పురుష సమానత్వం, సమాన గౌరవం ఎప్పటికీ సాధించలేని ఆశయంగానే మిగిలిపోతుందన్న సత్యాన్ని గ్రహించరు.ఉత్తమ ఇల్లాలు, పతివ్రత లేదంటే అబల, కాదంటే పతిత తప్ప ఓ సాధారణ మహిళకు ఈ సమాజం ఇచ్చే నిర్వచనం ఏమిటి? అని ఆక్రో శంతో ప్రశ్నించే మహిళా లోకానికి ఈ కరదీపిక ఇప్పుడు ఓ గొప్ప ఊరట. ఆరేండ్ల క్రితం రాజధాని ఢిల్లీలో ఫెమినిస్ట్ ప్రాజెక్ట్ పేరున ఓ జాతీయ సదస్సు జరిగింది. స్త్రీల విషయాల్లో పురుష న్యాయమూర్తులు వెల్లడించిన ముప్పై తీర్పులను, వాడిన భాషను ఆ సదస్సు చర్చించింది. వాటిని స్త్రీవాద దృక్పథం నుండి తిరగ రాస్తే ఆ తీర్పులు ఎలా ఉంటాయో కూడా తెలిపింది. అప్పుడు ఆ సదస్సుకు చంద్రచూడ్ హాజరయ్యారు.

మారిటల్ రేప్ (దాంపత్య బలాత్కారం) కూడా నేరంగా భావించాలని ఆ సదస్సు దృఢంగా భావించడం పెద్ద సంచలనం. రేప్‌లో హింసా పార్శ్వాన్ని గమనించకపోతే ఒకరు ఎప్పుడూ హింసపెట్టేవారు గాను, మరొక హింస అనుభవించేవారు గాను మిగిలిపోతారు. అప్పుడది గౌరవప్రదమైన సహజీవనం ఎలా అవుతుందని ప్రశ్నించారు. అలాగే స్త్రీలను ఇబ్బంది పెట్టే అనుచిత పదాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించరాదని, ఆంగ్ల పదాలకు సరైన అర్థాలు స్ఫురించే ప్రాంతీయ భాషా పదాలు వెతకవలసి ఉందని అభిప్రాయ పడ్డారు. ఈ కరదీపికలో కొన్ని తీర్పులను ఉల్లే ఖించారు. ఆ సందర్భాల్లో ఏ పదాల వెనుక ఏ భావాన్ని న్యాయమూర్తులు వ్యక్తీకరించారో సులభంగానే అర్థమవు తుంది. ఎందుకంటే అవి పురుషాధిక్య మూసపోసిన ధోరణిలోనే ఉన్నాయి గనుక. నిష్పక్షపాత తీర్పులు ఇవ్వ వలసిన న్యాయమూర్తులు ఇలా పక్షపాతులుగా వ్యవహరించడం సరికాదు కదా? అనేది కర దీపిక సారాంశం.

సెల్ : 9959745723

> చాలా సినిమాల్లో స్త్రీలను ఒసేయ్, ఏమే, రావే, పోవే అని పిలవడమే ఉంటుంది. ఎందుకిలా? అని ఎవరైనా అడిగితే పురుషాధిక్య సమాజంలో ఇలానే ఉంటుంది కదా అనే సమర్థింపు జవాబులొస్తాయి. అంటే స్త్రీ-పురుష సమానత్వం, సమాన గౌరవం ఎప్పటికీ సాధించలేని ఆశయంగానే మిగిలిపోతుందన్న సత్యాన్ని గ్రహించరు.ఉత్తమ ఇల్లాలు, పతివ్రత లేదంటే అబల, కాదంటే పతిత తప్ప ఓ సాధారణ మహిళకు ఈ సమాజం ఇచ్చే నిర్వచనం ఏమిటి? అని ఆక్రోశంతో ప్రశ్నించే మహిళా లోకానికి ఈ కరదీపిక ఇప్పుడు ఓ గొప్ప ఊరట.

అంతటా రక్షాబంధనం...

- రాజ్‌భవన్‌లో 'రాఖీ ఫర్ సోల్జర్స్...'
- ప్రగతి భవన్‌లో సీఎంకు అక్కల ఆశీర్వాదం
- రాజకీయ, సినీ ప్రముఖుల నివాసాల్లో ఘనంగా వేడుకలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాఖీ పండుగను పురస్కరించుకుని గురువారం రాష్ట్రవ్యాప్తంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజకీయ, సినీ, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులకు వారి వారి అక్కలు, చెల్లెళ్లు రాఖీలు కట్టి...ప్రేమానుబంధాలను చాటుకున్నారు. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో 'రాఖీ ఫర్ సోల్జర్స్' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందర రాజన్ ముఖ్య అతిథిగా పాల్గొని...పలువురు సైనికాధికారులకు రాఖీలు కట్టారు. వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినీలు పాల్గొన్నారు. సీఎం అధికారిక నివాసమైన ప్రగతి భవన్‌లో కేసీఆర్ అక్కలు లక్ష్మీబాయి, జయమ్మ, లలితమ్మ, చెల్లెలు వినోదమ్మ... ఆయనకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా సీఎం తన అక్కలకు పాదాభివందనం చేసి, ఆశీర్వాదాలు పొందారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత... తన సోదరుడు, రాజ్యసభ సభ్యుడు జోగినేపల్లి సంతోశ్‌కుమార్‌కు రాఖీ కట్టారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే సీతక్క రక్షాబంధనం కట్టారు. వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుకు నిమ్స్‌లో అక్కడి నర్సులు, సిస్టర్లు, ఇతర మహిళా సిబ్బంది రాఖీలు కట్టారు. మహిళా సంఘాల సహాయకుల(వీవోఏ)కు వేతనాలను పెంచిన నేపథ్యంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకరరావు, హరీశ్‌రావుకు ఆయా సంఘాల మహిళా నేతలు రాఖీలు కట్టి... కృతజ్ఞతలు తెలిపారు. స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రులు తలసాని శ్రీనివాసయాదవ్, ఇంద్రకరణ్‌రెడ్డి, శ్రీనివాసగౌడ్, ప్రముఖ సినీ నటుడు చిరంజీవి తదితరులకు వారి వారి సోదరీమణులు రాఖీలుకట్టి అభిమానాన్ని చాటారు.

ఆడబిడ్డల ఆత్మగౌరవానికి వెలకట్టిన బీఆర్ఎస్: రేవంత్ రెడ్డి

నవతెలగాణ బ్యూరో - హైదరాబాద్



బోనం ఎత్తడం ఆడబిడ్డల ఆత్మగౌరవమనీ, అలాంటి బోనానికి బీఆర్ఎస్ వెలకట్టిందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు గురువారం ఆయన ట్వీట్ చేశారు. తెలంగాణ సంస్కృతికి సంకేతమైన దానికి వెలకట్టడం ఆ పార్టీ నేతల అహంకారానికి పరాకాష్ట అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సంస్కృతిని విధ్వంసం చేయడం బీఆర్ఎస్ పతనానికి సంకేతమని పేర్కొన్నారు. బోనం ఎత్తితే రూ.400, డ్యాన్స్ చేస్తే బీర్ బాటిల్ ఇచ్చారంటూ పత్రికలో వచ్చిన కథనాన్ని ఆయన ట్యాగ్ చేశారు.

కల్వకుంట్ల కవిత స్పందించరెందుకు?-సునీతారావు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి మహిళలను, బతుకమ్మను కించపరిస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించరెందుకు? అని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. బతుకమ్మ బోనాలు హారతులు ఇస్తే డబ్బులు ఇస్తామని దండోరాలు వేయిస్తూ బీఆర్ఎస్ నేతలు మహిళలను అగౌరవ పరిచేలా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నోరు అదుపులోకి పెట్టుకోవాలని హెచ్చరించారు. మర్రి జనార్ధన్ రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్‌కు కౌంట్ డౌన్ స్టార్టైంది... :షర్మిల

- సోనియా, రాహుల్ తో షర్మిల భేటీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేసీఆర్ కౌంట్ డౌన్ స్టార్టైందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హెచ్చరించారు. గురువారం న్యూఢిల్లీ అక్బర్ రోడ్ 24 లో సోనియా, రాహుల్ గాంధీతో షర్మిల భేటి అయ్యారు. బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో భాగంగా భర్త బ్రదర్ అనిల్‌తో కలిసి దాదాపు 20 నిమిషాలకుపైగా కాంగ్రెస్ ముఖ్య నేతలతో ముచ్చటించారు. ఈ భేటిలో తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్‌తో వైఎస్సార్ టీపీ కలిసి పనిచేసే అంశాలపై చర్చించినట్లు తెలిసింది.ముఖ్యంగా కాంగ్రెస్‌లో వైఎస్సార్ టీపీ పార్టీ విలీనం చేస్తారనే వార్తల నేపథ్యంలో ఈ భేటికి ప్రాధాన్యత సంతరించుకుంది. మీటింగ్ అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడారు. సోనియా, రాహుల్‌తో నిర్మాణాత్మకమైన చర్చ జరిగిందన్నారు. తెలంగాణ ప్రజలకు మేలు చేసే దిశలో రాజశేఖర్ రెడ్డి బిడ్డ నిరంతరం పని చేస్తుందన్నారు. కేసీఆర్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైందని చెప్పారు. అయితే కాంగ్రెస్‌లో పార్టీ విలీనం లేదా తెలంగాణలో కాంగ్రెస్‌తో పొత్తుపై మాట్లాడేందుకు షర్మిల నిరాకరించారు. ఈ దిశలో జర్నలిస్టులు వేసిన ప్రశ్నలకు సమాధానం దాటవేసారు. మిగితా అంశాలను హైదరాబాద్‌లో మాట్లాడుతానన్నారు. అనంతరం ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలు దేరి వెళ్లారు.

సీపీఎస్‌ను రద్దు చేయాల్సిందే..

- యూఎస్పీసీ ఆధ్వర్యంలో నేడు మహా ధర్నా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీపీఎస్‌ను రద్దు, పెండింగ్ బిల్లుల మంజూరు, మధ్యంతర భృతి తదితర డిమాండ్ల పరిష్కారం కోసం శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కువద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్టు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. కార్యక్రమంలో ప్రొఫెసర్ నాగేశ్వర్, ప్రొఫెసర్ హరగోపాల్, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘా ల నేతలు పాల్గొంటున్నట్టు ఆ కమిటీ నేతలు తెలిపారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినాన్ని పురస్కరించుకుని సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. 2004 సెప్టెంబర్ 1 కంటే ముందే ప్రక్రియ పూర్తై, తర్వాత నియామకమైన వారికి పాత పెన్షన్ వర్తింపజేయాలని కోరారు. ట్రెజరీల్లో ఆమోదం పొంది సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నింటినీ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రెండవ వేతన సవరణ కమిటీని నియమించి జులై 1 నుంచి మధ్యంతర భృతి ప్రకటించాలనీ, స్పెషల్ టీచర్ సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలనీ, కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఏఐసీసీకి రేవంత్‌కు వైరుధ్యమా? : దాసోజ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పాలేరులో ఎమ్మెల్యేగా పోటీ చేస్తాననే రాజకీయ సంకల్పంతో వైఎస్ షర్మిల ఏఐసీసీ అధినేత్రి సోనియాను గురువారం కలిసిన విషయం తెలి సిందే..అదే సమయంలో తుమ్మల నాగేశ్వర్‌రావును రేవంత్ రెడ్డి కలిసి కాంగ్రెస్‌పార్టీలోకి రావాలని ఆహ్వానించాడంటే..ఏఐసీసీకి రేవంత్‌కు మధ్య వైరుధ్యం ఉందని అర్థమవుతున్నదని బీఆర్ఎస్ నేత దాసోజ్ శ్రావణ్ ట్వీట్ చేశారు.

ధర తగ్గినా.. బాదుడే ..?

ఓవైపు ఉచితాలు అక్కర్లేదని సుప్రీంకోర్టు ముందు అఫిడవిట్ దాఖలు చేసింది. మరోవైపు మోడీ సర్కార్ ఎన్నికలు వస్తే చాలు..ఓటర్లపై ఎక్కడలేని మమకారం పుట్టుకొస్తోంది.అమాంతంగా రూ. వెయ్యికిపైనే పెంచేసిన బీజేపీ ప్రభుత్వం..ఇపుడు గృహావసరాల వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ.200 తగ్గించేసింది. ఇన్నాళ్లు కార్పొరేట్లకు నజరానాలిచ్చుకుంటూ..ఇపుడు ఓటర్లకు గ్యాస్ ధరను రూ.200 తగ్గించేసి..చిల్లర పడేసినట్టు ప్రచారార్భాటం చేస్తోంది. అయితే సామాన్యుల రెండో అతిపెద్ద అవసరమైన పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకని తగ్గించటంలేదు. గత 15 నెలలుగా చమురు ధరలు అలాగే ఉన్నాయి. ప్రభుత్వ చమురు కంపెనీలు చివరిసారిగా 21 మే 2022న పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని రూ. 8 , డీజిల్‌పై లీటరుకు రూ. 6 తగ్గించాయి.అది కూడా ఎన్నికలు వచ్చిన ఆ రాష్ట్రాల్లో గట్టెక్కటానికి బీజేపీ ఓటర్లపై వల విసిరింది. అయితే ఆ ప్రయత్నం కొన్నిచోట్ల బెడిసికొట్టింది. ఇపుడు మరోసారి ఆ ఐదు రాష్ట్రాల్లో గెలవటానికి గ్యాస్ ధర తగ్గించింది.

15 నెలల్లో క్రూడాయిల్ ధర 31 శాతం చౌక

- రూ. 31 వేల కోట్ల లాభంలో చమురు కంపెనీలు
- మోడీ ప్రభుత్వం పెట్రోల్..డీజిల్ ధరల్ని ఎందుకు తగ్గించటంలేదు..?



న్యూఢిల్లీ : పెట్రోల్, డీజిల్ ధరలు రూ.9.5, రూ.7 తగ్గాయి. అప్పుడు ముడి చమురు ధర (డాలర్)రూ. 109.51. దీని తరువాత, జూన్ 2023లో, ఇది 31.5 శాతం తగ్గి (డాలర్) రూ.75 కంటే తక్కువకు పడిపోయింది. ఇలా ఓవైపు పన్నులు,మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు తగ్గినా..మోడీ ప్రభుత్వం వినియోగదారులకు ఉపశమనం కలిగించటంలేదు. వచ్చిన డబ్బును ఖజానాలో నింపుకుంటోంది.ఇలాంటి పరిస్థితుల్లో రాఖీ పండుగ కానుకగా గ్యాస్ ధర తగ్గించామంటోంది. వాస్తవానికి మహిళలకు సంబంధించిన సంక్షేమపథకాలు, బేటీ బచావో..బేటీ పడావో, నిర్భయ నిధులు ఇలా మరెన్నో వాటికి కేటాయించిన నిధుల్ని మోడీ ప్రచారానికి వినియోగించుకుంటోందని కాగ్ నివేదిక ధ్రువీకరించింది.

ఈ విషయాన్ని కేంద్రం కూడా పార్లమెంట్ సాక్షిగా అంగీకరించింది. మహిళలంటే అంత ప్రేమ ఒలకబోస్తున్న బీజేపీ ప్రభుత్వం మెజార్టీ ఉన్నా..మహిళా రిజర్వేషన్లను ఎందుకని అమలు చేయటంలేదని మహిళా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

పెట్రోల్-డీజిల్‌పై రూ.5 నుంచి రూ.6 వరకు తగ్గించవచ్చు

2022లో ఖరీదైన ముడి చమురును కొనుగోలు చేయడం ద్వారా పెట్రోల్, డీజిల్ తయారీలో భారీ నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని కంపెనీలు వాదిస్తున్నాయి. అది ఇప్పుడు తిరిగి చెల్లిస్తోంది. 2022-23 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో, మూడు ప్రభుత్వ చమురు కంపెనీలు కూడా 16,700 కోట్ల నష్టాన్ని చవిచూశాయని చెబుతున్నాయి.

అయితే ఇప్పుడు చిత్రం మారిపోయింది. ఈ చమురు కంపెనీలు 2023-24 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో రూ.31,159 కోట్లు మేర లాభాన్ని ఆర్జించాయి. పెట్రోలు-డీజిల్‌పై రూ.5 నుంచి 6 వరకు చమురు కంపెనీలు తగ్గించే అవకాశాలు లీకులు ఇస్తున్నాయి. వాస్తవానికి, చమురు కంపెనీలు గత ఏడాది నుంచే ముడి చమురు కొనుగోలులో భారీ లాభాలను ఆర్జించాయి. 2022 మొదటి త్రైమాసికంలో, ముడి చమురు ప్రపంచంలో బ్యారెల్‌కు (డాలర్ రూపంలో) రూ. 131 ఉంటే.. రష్యా నుంచి రూ. 99కి సరఫరా అయింది..

దీనికి తోడు 2023 మొదటి త్రైమాసికంలో, అంటే ఏప్రిల్-జూన్ మధ్య, సౌదీ అరేబియా , యూఏఈ నుంచి చమురును బ్యారెల్ రూ.86 ధరకు విక్రయిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇది 77.7 డాలర్లుగా ఉంది. రష్యా నుంచి చమురును 70 డాలర్ల కంటే తక్కువకు పొందాం. అంటే చమురు కంపెనీలు ఇప్పటికీ ఈ చమురును బ్యారెల్‌కు 8.8 శాతం డాలర్ల తగ్గింపును పొందుతున్నాయి. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి డాక్టర్ హర్దీప్ సింగ్ పూరీ స్వయంగా చమురు కంపెనీలను ధరలు తగ్గించాలని కోరారు.

ఓటు రాజకీయం..?

చమురుధరలు పెంచేటపుడు మా చేతుల్లో ఏం లేదు. అంతా చమురు కంపెనీలదే అంటోంది మోడీ ప్రభుత్వం. ఎన్నికలపుడు మాత్రం మేమే గ్యాస్ ధర తగ్గించామని మోడీ టీవీ స్క్రీన్లపై ప్రత్యక్షమవుతారు. వాస్తవానికి పెంచిన గ్యాస్ ధరలు కానీ, ఇంధన ధరలవల్ల సామాన్యజనం ఎంతగా ఆర్థిక కష్టాల్లో కూరుకుపోతుందన్న విషయాన్ని మాత్రం లైట్ తీసుకుంటోంది. అధికారంలో వచ్చేంతవరకు అన్నీ ఇస్తాం..గద్దె నెక్కాక మీరు తీసుకున్న సంక్షేమ ఫలాలను కక్కిస్తామనేలా బీజేపీ తీరు కనిపిస్తోందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. ఓటరులో మార్పు రానంతవరకూ పాలకులను నమ్మి మోసపోవటం సర్వసాధారణమైపోతోంది.

మాది స్లోగన్ సర్కార్ కాదు.. సొల్యూషన్ సర్కార్..



కాంగ్రెస్,బీజేపీ కేవలం నినాదాల పార్టీలు..

- బీఆర్ఎస్ మాత్రమే నినాదాలను నిజం చేసే పార్టీ : మంత్రి హరీశ్‌రావు
- నిమ్స్ ఆస్పత్రిలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ వెల్నెస్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆయుష్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ను ప్రతిష్టాత్మకమైన నిమ్స్ ఆస్పత్రిలో ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రత్యేక శ్రద్ధ చూపిన సీఎస్ శాంతి కుమారికి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో ఇంటిగ్రేటెడ్ వెల్‌నెస్ సెంటర్‌ను గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ తరహా వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేసుకోవడం రాష్ట్రంలోనే తొలిసారన్నారు. ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, సిద్ధ, ప్రకృతివైద్యం.. అన్ని వైద్య విధానాలు ఇక్కడ ఒకే వేదికగా అందుబాటులో ఉంటాయని తెలిపారు. నిపుణులైన ఆయుష్ వైద్యుల ఆధ్వర్యంలో ఆయుర్వేద, ప్రకృతి వైద్య ప్రక్రియలు, చికిత్సలను నిర్వహించడానికి అత్యాధునిక సౌకర్యాలనూ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ప్రభుత్వం అలోపతితో పాటు ఆయుష్ వైద్యంను ఎంతో ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. ఇటీవల రూ.10 కోట్లతో నేచర్ క్యూర్ ఆస్పత్రిని అభివృద్ధి చేసుకున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో 834 ఆయుష్ డిస్పెన్సరీలు, 5 కాలేజీలు, 4 రీసెర్చ్ హాస్పిటల్స్ ఉన్నాయని, వికారాబాద్, భూపాలపల్లి, సిద్దిపేటలో 50 పడకల కొత్త ఆయుష్ ఆస్పత్రుల నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. సెప్టెంబర్ రెండో వారంలో మరో 9 మెడికల్ కాలేజీల్లో తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. కౌన్సెలింగ్ ప్రక్రియ తుది దశకు చేరిందని, ఒకే రోజు ఒకే వేదిక నుంచి సీఎం ప్రారంభిస్తారన్నారు. దాంతో ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 5 నుంచి 26కు చేరుతుందని, కొత్తగా 900 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. 2014లో 850 ఎంబీబీఎస్ సీట్ల నుంచి ఇప్పుడు 3915 సీట్లను పెంచుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో మరో 8 మెడికల్ కాలేజీలు ప్రారంభించి ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉన్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డ్ సృష్టించబోతున్నదని తెలిపారు.

కాంగ్రెస్, బీజేపీలు కేవలం నినాదాల పార్టీలని.. బీఆర్ఎస్ మాత్రమే నినాదాలను నిజం చేసే పార్టీ అని తెలిపారు. నకిలీ హామీలు, వెకిలి చేష్టలతో ఆ రెండు పార్టీలు ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నాయన్నారు. అమిత్ షా, ఖర్గే పర్యాటకుల్లా వచ్చి.. అవగాహన లేమితో ఇక్కడి నేతలు రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి వెళ్లిపోయారని తెలిపారు. అమిత్ షా సొంత రాష్ట్రం గుజరాత్‌లో కరెంటు కష్టాల గురించి ప్రతి రోజూ పేపర్‌లో వార్తలొస్తున్నాయన్నారు. గుజరాత్‌లో బీజేపీ పాలనను దారిలో పెట్టడం చేతగాని అమిత్ షా ఇక్కడికి వచ్చి అర్థం పర్థం లేని ఆరోపణలు చేసి వెళితే ఎవరు నమ్ముతారని ఆరోపించారు. కర్నాటకలో మూడు నెలలకే కాంగ్రెస్ తీరేమిటో తేలిపోయిందన్నారు. ముందు ఖర్గే తన సొంత రాష్ట్రాన్ని చక్కదిద్ది ఇక్కడ కొచ్చి మాట్లాడాలని సూచించారు. తెలంగాణలో కేసీఆర్‌ను విమర్శించాలంటే తమ తమ రాష్ట్రాల్లో తెలంగాణ కన్నా ఎక్కువ అభివృద్ధి సంక్షేమం చేసి ఉండాలన్నారు. తెలంగాణ ప్రజలు మీ డిక్లరేషన్లు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రజలు బీఆర్ఎస్‌కు మూడోసారి అధికారం ఇవ్వాలని ఎప్పుడో సెల్ఫ్ డిక్లరేషన్ చేసుకున్నారని చెప్పారు. మాది స్లోగన్ సర్కార్ కాదు.. సొల్యూషన్ సర్కార్.. అని స్పష్టంచేశారు. కార్యక్రమంలో సీఎస్ శాంతికుమారి, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, వెల్నెస్ సెంటర్ వైద్యులు లక్ష్మి, ఆరోగ్య శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాజకీయ నిర్ణయంతోనే వ్యవస్థలో మార్పు : మంత్రి కొప్పుల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాజకీయ నిర్ణయంతోనే వ్యవస్థలో మంచి మార్పు వస్తుందని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజం., రాజకీయాలపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు సమాజానికి మూల స్థంబాల్లాంటి వారని తెలిపారు. తెలంగాణ సచివాలయంలో గురువారం తన ఛాంబర్ లో సీఓఇ (కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీ) విద్యార్థులకు మంత్రి ల్యాప్ ట్యాప్‌లు పంపిణీ చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలే విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాయని గుర్తించాలన్నారు. రాష్త్ర ప్రభుత్వం విద్యా రంగంలో అనేక మార్పులు తీసుకు వచ్చిందనీ, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గురుకుల విద్యావిధానాన్ని అభివృద్ధి చేశామని చెప్పారు.

బీఆర్ఎస్‌లో చేరిన యాతాకుల భాస్కర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) రాష్ట్ర నాయకులు యాతాకుల భాస్కర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్ రావు ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. యాతాకుల భాస్కర్‌తో పాటు జె.ఆర్.కుమార్, శ్రీనివాసులు, సతీష్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ యాతాకుల భాస్కర్ సేవలను ఉపయోగించుకుంటామనీ, ఉన్నత స్థానం కల్పిస్తామని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పాలించే రాష్ట్రాల్లో మత కలహాలు, కరెంట్, నీళ్ల కష్టాలతో కొట్టుమిట్టాడుతున్నాయని చెప్పారు.బీఆర్ఎస్‌ను మూడోసారి అధికారంలోకి తేవాలని ఇప్పటికే ప్రజలు సొంతంగా నిర్ణయించుకున్నారని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 60,160	▲	160
22 క్యారెట్లు	- 55,150	▲	150
కిలో వెండి	- 80,700		----



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 129
రిటైల్ (లైవ్)	రూ. 151
స్కిన్‌తో	రూ. 219
స్కిన్‌లెస్	రూ. 249

రసకందాయంలో 'హుస్నాబాద్'



కాంగ్రెస్‌లో పొన్నం, అలిగిరెడ్డి మధ్య సయోధ్య కుదిరేనా?

- టిక్కెట్ ఎవరికి ఇచ్చినా ఒకేనంటూనే వేర్వేరుగా సన్నాహాలు
- పొత్తు కుదిరి సీపీఐకి అవకాశమిస్తే ఏంటని 'హస్తం' శ్రేణుల్లో అంతర్మథనం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కరీంనగర్ నుంచి హుస్నాబాద్‌కు అనూహ్యంగా ఎంట్రీ ఇచ్చిన మాజీ ఎంపీ ప్రభాకర్‌తో ఇక్కడి 'హస్తం' పరిస్థితి రసకందాయకంగా మారింది. కొన్ని నెలలుగా నియోజకవర్గంలో తిరుగుతూ గ్రామాలను చుట్టుముట్టిన ప్రవీణ్‌రెడ్డిని కాదని పొన్నం ప్రభాకర్ వైపు కాంగ్రెస్ అధిష్టానం మొగ్గుచూపినట్టు తెలుస్తోంది. బుధవారం కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ కమిటీ చైర్మెన్‌గా పొన్నంను నియమించడం, హుస్నాబాద్‌లో బీసీ ఓటర్లే ఎక్కువగా ఉండటం ఇందుకు అద్దం పడుతోంది. దాంతో టిక్కెట్ రానిపక్షంలో కాంగ్రెస్‌లోనే ఉండటమా? లేదా బీజేపీలో చేరి పోటీ చేయడమా? లేదంటే మళ్లీ బీఆర్ఎస్ గూటికి చేరి నామినేటెడ్ పోస్టు తీసుకోవడమా? అన్న ఆలోచనల్లో ప్రవీణ్‌రెడ్డి ఉన్నట్టు ఆయన అనుచరుల్లో చర్చ నడుస్తోంది. మరోవైపు పొత్తు కుదిరి మళ్లీ సీపీఐకి అవకాశం ఇస్తే 2018 సీన్ రిపీట్ అవుతుందా? అన్న అంతర్మథనంలో 'హస్తం' శ్రేణులు ఉన్నాయి.

2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఏర్పడిన హుస్నాబాద్ నుంచి కాంగ్రెస్ నుంచి అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఒడితెల సతీష్‌బాబుపై ఓడిపోయారు. 2018లో మళ్లీ కాంగ్రెస్ నుంచి పోటీ చేద్దామనుకున్న ప్రవీణ్‌రెడ్డికి అప్పుడు కూటమిలో భాగంగా కాంగ్రెస్ హైకమాండ్ సీపీఐకి అవకాశం ఇచ్చింది. సీపీఐ నుంచి పోటీ చేసిన చాడ వెంకటరెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్‌బాబు చేతిలో 70,157ఓట్ల తేడాతో ఓడిపోయారు. దాంతో అలిగిన ప్రవీణ్‌రెడ్డి 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌లో చేరారు. నాలుగేండ్లుగా ఆ పార్టీలో ప్రాధాన్యత దక్కకపోవడంతో మళ్లీ టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో టిక్కెట్ హామీతో హస్తం గూటికి వచ్చారు. కొద్దిరోజులుగా ప్రచారమూ నిర్వహించుకుంటున్నారు. ఈ క్రమంలో కరీంనగర్ నుంచి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఎంట్రీతో మళ్లీ అంతర్మథనంలో పడ్డారు. అయిననప్పటికీ టిక్కెట్ తనకే వస్తుందని భావించినా బీసీ డిక్లరేషన్ కమిటీ చైర్మెన్‌గా పొన్నంకు అవకాశం ఇవ్వడం, ఇక్కడ బీసీ ఓటర్లే ఎక్కువగా ఉండటం ఆయన్ను ఆలోచనలో పడేసింది.

టిక్కెట్ రాకపోతే ప్రవీణ్‌రెడ్డి దారెటు?

మాజీ ఎంపీ ప్రభాకర్, ప్రవీణ్ రెడ్డి మధ్య కుదిరిన ఒప్పందం మేరకే పొన్నం హుస్నాబాద్‌కు మారాలని నిర్ణయించుకున్నట్టు కొందరు 'హస్తం' నాయకులు చెబుతున్నప్పటికీ ఇరువురూ వేర్వేరుగానే పార్టీలో సన్నాహకాలు చేసుకుంటున్నారు. అయితే పొన్నంకు అవకాశం ఇచ్చి ప్రవీణ్ రెడ్డి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి పోటీ చేసే అవకాశం ఇస్తారనే చర్చ సాగింది. అయితే ప్రవీణ్ రెడ్డి ఎప్పుడూ హుస్నాబాద్ నియోజకవర్గానికే పరిమితమయ్యారు. కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో ఆయనకు పెద్దగా పట్టు కూడా లేదు. ముల్కనూర్ కో ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ అండ్ మార్కెటింగ్ సొసైటీ ప్రెసిడెంట్‌గా ఉన్న తనకు నియోజకవర్గంలో మంచి పట్టుంది. 2009 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికై నియోజకవర్గ ప్రజలకూ సేవలందించారు. అలాంటిది ఆయన కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్‌కు పోయే అవకాశం లేనట్టే కనిపిస్తోంది. మరోవైపు ప్రవీణ్ రెడ్డి తన అసెంబ్లీ ప్రచారాన్ని కొన్ని నెలల కిందట ప్రారంభించారు. నియోజకవర్గంలోని 160 గ్రామాలకు గాను ప్రతిరోజూ రెండు గ్రామాల చొప్పున 70కిపైగా గ్రామాల్లో తిరిగారు. ఇప్పుడు పొన్నం ప్రభాకర్ ఎంట్రీ ఇవ్వడంతో ప్రవీణ్‌రెడ్డి అంతర్మథనంలో పడ్డారు.

వరుస ఓటమితోనే హుస్నాబాద్‌కు..

2009లో కరీంనగర్ నుంచి ఎంపీగా ఎన్నికైన ప్రభాకర్, 2014లో బీఆర్ఎస్ అభ్యర్థి బి.వినోద్ కుమార్ చేతిలో ఓడిపోయారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లోనూ కరీంనగర్ శాసనసభ స్థానం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2019 వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లోనూ కరీంనగర్ నుంచి పోటీ చేసి మళ్లీ మూడో స్థానంలో నిలిచారు. ఈ క్రమంలో వరుస పరాజయాల తర్వాత ప్రభాకర్ బీసీ ఓటర్లు ఎక్కువగా ఉన్న హుస్నాబాద్‌ను ఎంచుకున్నట్టు తెలుస్తోంది. ఇక్కడ తన గౌడ సామాజిక తరగతితో పాటు ఇతర బీసీ కులాల ఓటర్లూ ఎక్కువగా ఉన్నారు. మొత్తం ఓటర్లలో సుమారు 70శాతం (1.10 లక్షల నుంచి 1.20 లక్షలు) బీసీ ఓటర్లే ఉన్నట్టు లెక్కలు చెబుతున్నాయి.





పొత్తుకుదిరి మళ్లీ సీపీఐకి ఇస్తే...

పొన్నం, ప్రవీణ్‌రెడ్డి మధ్య టికెట్టు కోసం పోటాపోటీ నెలకొని ఉన్న తరుణంలో అనూహ్యంగా ఇప్పుడు కమ్యూనిస్టులతో పొత్తు అంశం తెరపైకి వచ్చింది. సీపీఐ కోరుతున్న స్థానాల్లో హుస్నాబాద్ నియోజకవర్గమే కీలకంగా ఉంది. 2018లోనే హుస్నాబాద్‌ను సీపీఐకి ఇచ్చి చేజార్చుకున్నామని, ఇప్పుడు మళ్లీ ఇస్తే పరిస్థితి ఏంటనే అంతర్మథనంలో 'హస్తం' శ్రేణులు పడ్డాయి. మరోసారి ఆ పరిస్థితి రాకుండా కాంగ్రెస్ ఇక్కడి నుంచి పోటీ చేయాలంటూ పార్టీ వర్గాలు హైకమాండ్‌కు సంకేతాలూ పంపుతున్నాయి.

కమ్యూనిస్టులకు కంచుకోటగా..

హుస్నాబాద్ ఏర్పడకముందు ఇందుర్తి అసెంబ్లీ నియోజకవర్గంగా ఉన్న ఈ ప్రాంతానికి 11సార్లు ఎన్నికలు జరిగితే పీడీఎఫ్ ఒకసారి, కాంగ్రెస్, కాంగ్రెస్(ఐ)లు కలిసి నాలుగుసార్లు గెలిచాయి. సీపీఐ ఆరుసార్లు విజయం సాధించింది. అందులోనూ సీపీఐ నుంచి దేశిని చిన మల్లయ్య నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2002లో ఆయన పార్టీని వదిలివెళ్లిపోయారు. మరో సీపీఐ నేత బద్దం ఎల్లారెడ్డి ఇక్కడ ఒకసారి, బుగ్గారంలో మరోసారి గెలిచారు. టీడీపీ ఒక్కసారి కూడా ఇక్కడ ప్రాతినిధ్యం వహించలేదు. మొత్తంగా కమ్యూనిస్టులకు కంచుకోటగా హుస్నాబాద్ పేరొందింది.

గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌ను ఢీకొట్టేదెవరు?

(మొదటిపేజీ తరువాయి)

ఢీ కొట్టాలంటే బలమైన అభ్యర్థి కావాలని ప్రతిపక్ష పార్టీల్లో అంతర్గతంగా చర్చ జరుగుతోంది. 1983 నుంచి ఇప్పటివరకూ సీఎం కేసీఆర్ ఒక్కసారి మినహా ఓటమి చవిచూడలేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ మీద పోటీ చేస్తానని బీజేపీలో చేరిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గతంలో బహిరంగంగా ప్రకటించినప్పటికీ ప్రస్తుతం ఆ ఊసే ఎత్తడం లేదు. ప్రజా గాయకుడు గద్దర్ గతంలో కేసీఆర్‌పై పోటీ చేస్తారనే చర్చ జరగగా, ఇప్పుడు ఆయన కొడుకు కాంగ్రెస్ నుంచి రంగంలోకి దిగడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు వినిపిస్తోంది.

2014, 2018 ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన సీఎం కేసీఆర్ ఈ ఏడాది జరిగే సాధారణ శాసనసభ ఎన్నికల్లో మరోసారి గజ్వేల్ నుంచే పోటీ చేస్తున్నానని తొలి జాబితాలోనే ప్రకటించుకున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కామారెడ్డి అసెంబ్లీ స్థానంలోనూ పోటీ చేస్తున్నారు. 1983 నుంచి 2004 వరకు కేసీఆర్ సిద్దిపేట అసెంబ్లీ నుంచి పోటీ చేశారు. 1983లో తొలిసారిగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కేసీఆర్ కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. ఆ తర్వాత జరిగిన 1985 నుంచి 2004 వరకు సిద్దిపేట అసెంబ్లీ నుంచి వరుసగా కేసీఆర్ ఆరుసార్లు విజయం సాధించారు. అంతేకాకుండా 2004లో కరీంనగర్ ఎంపీగా, 2009లో మహబూబ్‌నగర్ ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడటంతో మారిన పరిణామాల్లో గజ్వేల్‌ను ఎంచుకున్నారు. గజ్వేల్ బరిలో తొలిసారిగా 2014 అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందారు. 2018 ఎన్నికల్లో కూడా గజ్వేల్ నుంచే విజయం సాధించారు. మూడోసారి కూడా గజ్వేల్ అసెంబ్లీ నుంచి పోటీ చేస్తున్నట్టు ప్రకటించారు.

కాంగ్రెస్, బీజేపీల నుంచి..

గజ్వేల్ అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఒకసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన తూముకుంట నర్సారెడ్డి, ఆయన కూతురు అంక్షారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జస్వంత్ రెడ్డి, బండారు శ్రీకాంత్ రావు, కాంగ్రెస్ యూత్ నాయకులు రాచకొండ ప్రశాంత్, కొండపాక చెందిన విజయ్ కుమారులు దరఖాస్తు చేసుకు న్నారు. వారి దరఖాస్తులను పరిశీలించి బలా బలాలను నాయకత్వం అంచనా వేస్తోంది. బీజేపీ పార్టీ నుంచి.. నల్లమల్ల శ్రీనివాస్, నంద గౌడ్, రాంప్రసాద్ రావు తదితరులు టికెట్ ఆశిస్తున్నారు. ఇంకా బీఎస్పీ, ఇతర పార్టీలు తమ అభ్యర్థుల విషయంలో ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు.

దక్షిణాఫ్రికాలో దారుణం

(మొదటిపేజీ తరువాయి)

ప్రాణనష్టం సంభవించింది. వలస వచ్చిన వారు, నిరాశ్రయులు ఎలాంటి లీజ్ అగ్రిమెంట్లు లేకుండానే ఈ భవనంలో నివాసముంటున్నారని. అందువల్ల భవనంలో చిక్కుకుపోయిన వారిని వెతకడం కష్టంగా మారిందని అధికారులు చెబుతున్నారు. ఈ భవనంలో సుమారు 200 మంది నివాసముంటున్నట్లు స్థానికులు తెలిపారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. మంటల ధాటికి భవనం చాలా వరకు ధ్వంసమైంది. జోహన్నెస్‌బర్గ్‌లోని ప్రముఖ సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్‌లో ఈ భవనం ఉంది. జొహన్నెస్‌బర్గ్‌లో చాలా ప్రాంతాల్లో అనేక భవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. ఇందులో చాలా భవనాలు వరకు క్రిమినల్ సిండికేట్ల అధీనంలో ఉంటాయి. ఇతర దేశాల నుంచి వచ్చిన శరణార్థులకు అక్రమంగా ఈ భవనాలు అద్దెకు ఇస్తారు. గురువారం ప్రమాదం జరిగిన భవనంలోనూ అలాంటి శరణార్థులే ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇలాంటి భవనాలకు విద్యుత్, నీటి సరఫరా నిలిపివేసినా శరణార్థులు అక్కడే ఉంటున్నారని అధికారులు చెప్పారు.

నిబంధనలకు పాతర

న్యూఢిల్లీ : నిబంధనలకు పాతర వేస్తూ అదానీ గ్రూప్ వాటాలలో మారిషస్‌కు చెందిన కంపెనీలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాయంటూ వచ్చిన వార్తలు దేశంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. పైగా మారిషస్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ పేరుతో ఈ పెట్టుబడులు పెట్టింది అదానీ కుటుంబ సభ్యుల సన్నిహితులేనని ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఓసీసీఆర్పీ) అనే సంస్థ తాజాగా ఆరోపించింది. ఈ సంస్థ విడుదల చేసిన నివేదికను ఫైనాన్షియల్ టైమ్స్, గార్డియన్ పత్రికలు ప్రచురించాయి. నివేదిక బయటకు రావడంతో పలు ప్రతిపక్ష పార్టీలు ప్రధాని నరేంద్ర మోడీ, అదానీ గ్రూపుపై విమర్శనాస్త్రాలు సంధించారు.

ఓసీసీఆర్పీ నివేదిక ప్రకారం...అదానీ కుటుంబ సభ్యుల సన్నిహితులు మారిషస్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ పేరుతో అదానీ గ్రూపులో వాటాల కొనుగోలు, అమ్మకాలు సాగించారు. నాసర్ అలీ షబాన్ అలీ, చాంగ్ చుంగ్-లింగ్ అనే వ్యక్తులు ఆఫ్‌షోర్ వ్యవస్థల ద్వారా అనేక సంవత్సరాలుగా అదానీ గ్రూపు వాటాలు కొంటూ అమ్ముతున్నారు. వీరిద్దరికీ అదానీ కుటుంబ సభ్యుల వ్యాపారాలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీకి చెందిన కంపెనీలతో పాటు అదానీ గ్రూపు కంపెనీలలో కూడా వీరికి వాటాలు ఉన్నాయి. ఈ ఇద్దరు వ్యక్తులు అదానీ ప్రమోటర్ల తరఫున పనిచేస్తున్నారు. భారత లిస్టింగ్ చట్టం ప్రకారం ఏదైనా గ్రూపులో 75% వరకూ కుటుంబ సభ్యులు, సన్నిహితులు పని చేయవచ్చు. కానీ అదానీ గ్రూపులో ఆ పరిమితి దాటిపోయింది. అయితే చాంగ్, అలీలు అదానీ కుటుంబం ఇచ్చిన సొమ్ముతో పెట్టుబడులు పెట్టారా లేదా అనేది మాత్రం తెలియడం లేదు. కానీ అదానీ కుటుంబ సభ్యులతో సన్నిహిత సంబంధాలు ఉన్నందున వీరిద్దరూ ఆ కుటుంబంతో సమన్వయం చేసుకుంటూ వ్యవహారాలు నడిపారని మాత్రం అర్థమవుతోంది.

ఓసీసీఆర్పీ నివేదిక చెప్పిన మరో విషయమేమంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టడానికి ముందు అంటే 2013 సెప్టెంబర్ నాటికి అదానీ గ్రూపు ఆస్తుల విలువ సుమారు ఎనిమిది బిలియన్ డాలర్లు మాత్రమే. అది ఇంతింతై వటుడింతై అన్నట్లు గత ఏడాదికి ఏకంగా 260 డాలర్లకు పెరిగింది. మోడీ ప్రభుత్వ అండదండలే దీనికి కారణమని అర్థమవుతోంది.

అబ్బే...అలాంటిదేమీ లేదు : అదానీ గ్రూపు

తనపై ఓసీసీఆర్పీ చేసిన ఆరోపణలను అదానీ గ్రూప్ షరా మామూలుగానే ఖండించింది. హిండెన్‌బర్గ్ నివేదికలో చేసిన ఆరోపణలే ఇందులోనూ పునరావృతమయ్యాయని తేల్చేసింది. విదేశీ మీడియా సంస్థల ప్రోద్బలంతో తమను అప్రదిష్టపాలు చేసేందుకు కుట్ర జరుగుతోందని ఎదురు దాడి చేసింది.

అవినీతిపరుల కొమ్ము కాస్తున్న ప్రధాని : కాంగ్రెస్

అవినీతిపరులైన స్నేహితులకు, వారి అక్రమ చర్యలకు కొమ్ము కాసేందుకు ప్రధాని ఎంత దూరమైనా వెళతారని తాజా నివేదిక రుజువు చేసిందని కాంగ్రెస్ ప్రతినిధి జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. అవినీతి, అక్రమాలు బయటపడకుండా ఉండేందుకే రెగ్యులేటరీ, విచారణ సంస్థలను కోరలు తీసిన పాముల మాదిరిగా మార్చారని మండిపడ్డారు. తప్పుడు పనులపై విచారణ జరపడానికి బదులు ఈ సంస్థలు ప్రతిపక్షాలను భయపెట్టేందుకు రాజకీయ సాధనాలుగా మారాయని విమర్శించారు. 'తాజాగా బయటపడిన వాస్తవాలు వందకు పైగా ప్రశ్నలకు సమాధానం ఇచ్చాయి. హమ్ అదానీ కీ హైన్ కౌన్ (హెచ్ఏహెచ్‌కె) సిరీస్‌లో భాగంగా అదానీతో ఉన్న మకిలి సంబంధాలపై కాంగ్రెస్ పార్టీ ప్రధానిని ప్రశ్నిస్తోంది. జాతి ప్రయోజనాలతో ముడిపడి ఉన్న ప్రశ్నలపై ఆయన మౌనం వహిస్తున్నారు' అని జైరాం రమేష్ ట్వీట్ చేశారు. హిండెన్‌బర్గ్ పరిశోధన చేసిన ఆరోపణలను నిరూపించే సాక్ష్యాధారాలను తాజా నివేదిక అందించిందని కాంగ్రెస్ ప్రతినిధి షమా మొహమ్మద్ తెలిపారు.

పలు పార్టీల మండిపాటు

అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపించేందుకు మోడీ ప్రభుత్వం పార్లమెంటులో నిరాకరించడాన్ని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా గుర్తు చేస్తూ వాటాల యాజమానులను 'బినామీ'గా అభివర్ణించారు. తాజా ఆరోపణలపై విచారణ జరపాల్సిందిగా అదే పార్టీకి చెందిన సాకేత్ గోఖలే సెబీకి లేఖ రాశారు. వాస్తవానికి అదానీపై వచ్చిన ఆరోపణలను సెబీ, ఈడీలు విచారించాలని, అయితే ఆ పనిని ఆ సంస్థలు పాత్రికేయులకు వదిలేశాయని శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) నేత ప్రియాంక చతుర్వేది వ్యాఖ్యానించారు. అదానీ కుంభకోణం పైన, ప్రశ్నించే గొంతుకల అణచివేత పైన ప్రధాని మౌనం వహిస్తున్నప్పటికీ అంతర్జాతీయ మీడియాను నిలువరించడం సాధ్యం కాదని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య అన్నారు.

అదానీపై వివాదంలో మరిన్ని ఆధారాలు

సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో

న్యూఢిల్లీ : అదానీ గ్రూపు తన కంపెనీల స్టాక్ ధరలను, వాటి విలువను పెంచడానికి అక్రమాలకు పాల్పడిందనే అంశంలో మరిన్ని నూతన సాక్ష్యాధారాలు వెలవడ్డాయని, కాబట్టి ఈ అంశంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో పేర్కొంది. ఈ మేరకు పొలిట్‌బ్యూరో గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. అదానీ గ్రూప్ అక్రమాలపై ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్టు ఆధారంగా ది ఫైనాన్షియల్ టైమ్స్, ది గార్డియన్ పత్రికలు కథనాలు వెలువరించాయని పొలిట్ బ్యూరో తెలిపింది. వినోద్ అదానీకి చెందిన ఇద్దరు అత్యంత సన్నిహితులు పెట్టుబడి నిధులను బెర్ముడాలో వినియోగం చేయడం, అదానీలో మిలియన్ డాలర్ల షేర్లను కొనుగోలు చేయడానికి షెల్ కంపెనీలను ఏ విధంగా ఏర్పాటు చేశారో ఈ కథనాలు స్పష్టంగా తెలిపాయని పొలిట్‌బ్యూరో వెల్లడించింది. అదానీ గ్రూప్ కంపెనీలకు విదేశీ నిధుల విషయాన్ని 2014లో సెబీ విచారణ చేసిందని, అయితే ఆ తరువాత విచారణను ముగించిందని కూడా ఈ కథనాలు తెలిపాయని పొలిట్ బ్యూరో తన ప్రకటనలో తెలిపింది. అదానీకి ప్రధాన మంత్రి మోడీతో ఉన్న సంబంధాలు కారణంగా స్టాక్ మార్కెట్‌లో విస్తృతంగా జరుగుతున్న మోసాలు, అక్రమాలకు వ్యతిరేకంగా సెబి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కూడా కథనాలు నిర్ధారించాయని పొలిట్‌బ్యూరో తెలిపింది. తాజా కథనాలపై పూర్తిస్థాయి విచారణ అవసరం, అదానీ వివాదంలో ఎలాంటి రహస్యాలను లేవని నిర్ధారించడానికి సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని పొలిట్‌బ్యూరో స్పష్టం చేసింది.

సెంట్రల్ బ్యాంక్ జోనల్ హెడ్‌గా దారాసింగ్ నాయక్ బాధ్యతలు



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోనల్ హెడ్, జనరల్ మేనేజర్‌గా దారాసింగ్ నాయక్ కె బాధ్యతలు స్వీకరించారు. ఈ జోన్‌లోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల్లోని 332 శాఖలు ఉన్నాయి. దాదాపుగా రూ.36,031 కోట్ల వ్యాపారం జరుగుతుంది. ఉస్మానియా యూనివర్శిటీ నుంచి కామర్స్ డిగ్రీ, మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ చేశారు. సెంట్రల్ బ్యాంక్‌లో వివిధ హోదాల్లో.. వివిధ ప్రాంతాల్లో పని చేసిన విశేష అనుభవం కలిగి ఉన్నారు.

లోకేష్ పాదయాత్రలో నందమూరి, నారా కుటుంబాలు



నవతెలంగాణ-హైదరాబాద్

నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200వ రోజుకు చేరిన నేపథ్యంలో నందమూరి, నారా కుటుంబాలు గురువారం సంఘీభావం చెప్పాయి. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం సీతంపేట వద్ద పైలాన్‌ను తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆవిష్కరించారు. నందమూరి, నారా వారి కుటుంబాల నుంచి పలువురు పాదయాత్రలో పాల్గొన్నారు.

కొద్దిసేపు లోకేష్‌తో కలిసి నడిచారు. లోకేష్ తల్లి నారా భువనేశ్వరి కుమారుడి పాదయాత్ర పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రెండు కుటుంబాలు కలిసిరావడం పట్ల లోకేష్ సైతం ఆనందం వ్యక్తం చేసినట్టు హైదరాబాద్‌లోని టీడీపీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో గారపాటి లోకేశ్వరి, నందమూరి జయకృష్ణ, చైతన్యకృష్ణ, ఆయన భార్య రేఖ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘం సహాయకు(వీవోఏ)ల జీతాల పెంపు

(మొదటిపేజీ తరువాయి)

అదనపు భారం పడనున్నది. వీఓఏల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను మంత్రి హరీశ్ రావు వెల్లడించారు. రెన్యూవల్ విధానం ఏడాదికి పెంచాలనీ, జీవిత బీమా అమలు చేయాలనీ, యూనిఫాం డ్రెస్ విధానం కోసం ఏడాదికి రూ.2 కోట్లు విడుదలకు సీఎం అంగీకరించినట్టు తెలిపారు. దీనికి సంబంధించి విధి విధానాలను అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును సీఎం ఆదేశించినట్టు తెలిపారు.

తుమ్మలతో రేవంత్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

తీవ్ర నైరాశ్యంలో ఉన్న తమ్మలపై పార్టీ మారాలని అభిమానుల నుంచి ఒత్తిడి తీవ్రమైంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో గురువారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, టీపీసీసీ నాయకులు మల్లు రవి తదితరులు వెళ్లి పార్టీలోకి రావాల్సిందిగా తుమ్మలను ఆహ్వానించారు. ఈ మేరకు అయన సానుకూలంగా స్పందించినట్టు తెలుస్తోంది. ఈనెల 6వ తేదీన ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే, రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరతారని సమాచారం.

గండుగులపల్లి నుంచి హుటాహుటిన...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లిలోని స్వగృహంలో అభిమానులు, నాయకులతో సమావేశాలు నిర్వహిస్తున్న ఆయన టీపీసీసీ నేతలు తనను కలిసేందుకు వస్తున్నామని తెలపడంతో హుటాహుటిన హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. తుమ్మల ఇంట్లో సుమారు 40 నిమిషాల పాటు టీపీసీసీ నేతలు ఆయనతో భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా తుమ్మల కొన్ని అభ్యర్థనలను వారి ముందు ఉంచినట్టు తెలుస్తోంది. తుమ్మల వెంట అయన ప్రధాన అనుచరుడు సాధు రమేష్ రెడ్డి ఉన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న తుమ్మల ఆరోగ్య పరిస్థితి కాస్త మెరుగయ్యాక ఈనెల 25వ తేదీన ఖమ్మం వచ్చారు.

ఈ సందర్భంగా వేలాది కార్లు, బైక్‌లతో అభిమానులు భారీ ర్యాలీతో ఆహ్వానం పలికారు. జై తుమ్మల... జై కాంగ్రెస్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుమ్మల ఉద్వేగంగా ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేసి తీరుతానని ప్రతినబూనారు.

ఆ మూడు స్థానాల్లో ఎక్కడి నుంచి..?

తుమ్మల తాను పాలేరు నుంచి పోటీ చేసి తీరుతానని అంటుండగా కాంగ్రెస్ నుంచి ఈ స్థానానికి పోటీ తీవ్రంగా ఉంది. గురువారం ఢిల్లీలో రాహుల్, సోనియా గాంధీలతో భేటీ అయిన వైఎస్ఆర్ టీపీ అధినేత వైఎస్ షర్మిల సైతం పాలేరు నుంచి టికెట్ ఆశిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా కందాల ఉపేందర్ రెడ్డి పేరు ఖరారవడంతో సామాజిక సమీకరణాల దృష్ట్యా పొంగులేటి శ్రీనివాసరెడ్డిని లేదంటే షర్మిలను బరిలో నిలపాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తున్నట్టు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలో తుమ్మలను ఖమ్మం నియోజకవర్గం నుంచి పోటీ చేయిస్తే ఎక్కువగా ఉపయోగం ఉంటుందని, ఈ స్థానం నుంచి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉండటంతో సామాజిక సమీకరణాల కోణంలో మేలు జరగవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది.

ఇవి రెండూ వీలుకాని పక్షంలో తుమ్మలను హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేయించే ఆలోచన కూడా ఉన్నట్టు సమాచారం.

డాక్టర్ శాంతా తౌతమ్‌కు వరల్డ్ ఇన్నోవేషన్ అవార్డు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద

తెలంగాణ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ శాంతా తౌతమ్ వరల్డ్ ఇన్నోవేషన్ అవార్డును అందుకున్నారు. మాస్కోలో నిర్వహించిన బ్రిక్స్ ఇన్నోవేషన్ ఫోరంలో ఆమెకు ఈ అవార్డును అందజేశారు. అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ డెవలప్ మెంట్ ఈ అవార్డును ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో ఇన్నోవేషన్ ఎకోసిస్టం రంగంలో తౌతమ్ ఏడేండ్ల నుంచి సేవలందిస్తున్నారు. అవార్డును స్వీకరించిన అనంతరం తౌతమ్ మాట్లాడుతూ, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ దార్శనికత వల్లే ఈ అవార్డు వచ్చిందని తెలిపారు.

నైరాశ్యంలో ఆశావహులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వారంతా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. కేసీఆర్ అడుగులో అడుగేశారు. ఆయన చెప్పిన దాన్ని తూ.చా.తప్పకుండా పాటించారు. ఆ క్రమంలో సీఎంకు, ఆయన కుటుంబ సభ్యులకు అత్యంత సన్నిహితులుగా మారారు. స్వరాష్ట్రం సిద్ధించింది. పదేండ్లు గడిచిపోయాయి. పెద్ద సారు కరుణించకపోతారా..? తమకు ఏదో ఒక పదవిని ఇవ్వకపోతారా..? అని వేచి చూసిన ఆ నాయకులంతా ఎమ్మెల్యే టిక్కెట్‌పై గంపెడాశలు పెట్టుకున్నారు. కానీ బీఆర్ఎస్ తొలి జాబితాతో వారు తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనయ్యారు. వాస్తవానికి ఈ పాటికే తాము ఆశించిన నియోజకవర్గాల్లో తీవ్ర నిరసనలను వ్యక్తం చేయాలని భావించినా.. జాబితాలో మార్పులు.. చేర్పులకు అవకాశం ఉండకపోతుందా..? అనే ఆశతో ఎదురు చూస్తున్నారు. దాంతోపాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉండటంతో... ఆయనతో ఉన్న స్నేహం, సాన్నిహిత్యం మూలంగా ఇప్పటికిప్పుడు పార్టీ మారటం లాంటి పెద్ద పెద్ద నిర్ణయాలు తీసుకోకుండా మిన్నకుండిపోయారు. కేటీఆర్ హైదరాబాద్‌లో దిగాక... ఆయనతో ఒకసారి చర్చించి.. తదుపరి నిర్ణయం ప్రకటించేందుకు వారు రెడీగా ఉన్నారు.

వర్కింగ్ ప్రెసిడెంట్ రాక కోసం ఎదురు చూస్తున్న వారిలో గజ్జెల నరేశ్, క్రిశాంక్ (కంటోన్మెంట్), భేతి సుభాష్‌రెడ్డి, బొంతు రామ్మోహన్ (ఉప్పల్), రామ్మోహన్ గౌడ్ (ఎల్బీ నగర్), కె.శశిధర్‌రెడ్డి (కోదాడ), బొమ్మెర రామ్మూర్తి (మధిర), దిండిగళ్ల రాజేందర్ (కొత్తగూడెం), ఢిల్లీ వసంత్ (జహీరాబాద్) ఉన్నారు. వీరందరూ అయితే ఉద్యమకారులుగానో, లేక కేసీఆర్ కుటుంబానికి అత్యంత సన్నిహిలుగానో ఉన్నారు. ఉప్పల్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా భేతి సుభాష్‌రెడ్డి...ఈసారి కూడా టిక్కెట్ ఆశించినా, ఆయనకు భంగపాటే ఎదురైంది. ఆయనతో పాటు హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కూడా అక్కడి నుంచి బరిలోకి దిగాలని భావించారు. టిక్కెట్ దక్కించుకోవటం కోసం శతవిధాలా ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. ఈ క్రమంలో భేతి, బొంతు...ఇద్దరూ రాజీ ధోరణిని ప్రదర్శించారు. తామిద్దరిలో ఎవరికి టిక్కెట్ ఇచ్చినా ఫరవాలేదు.. కానీ కొత్త వారికి టిక్కెట్ ఇవ్వొద్దని కోరుతూ సీఎం తనయ, ఎమ్మెల్సీ కవితకు మొరపెట్టుకున్నారు. కానీ వారి మొరను కేసీఆర్ ఆలకించలేదు. అక్కడ కొత్త వారికి టిక్కెట్ ఇచ్చారు. దీంతో వారిద్దరూ తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. వీరిద్దరిలో బొంతు రామ్మోహన్... కేటీఆర్‌కు 'అత్యంత సన్నిహితుడ'నే విషయం విదితమే.

కోదాడ మాజీ ఎమ్మెల్యే సీనియర్ నేత వేనేపల్లి చందర్‌రావు అనుయాయుడిగా గుర్తింపు పొందిన కె.శశిధర్‌రెడ్డి... ఆయన ద్వారా సీఎం మెప్పు పొంది.. టిక్కెట్ దక్కించుకోవాలని చూశారు. తొలుత సిట్టింగ్ అయిన బొల్లం మల్లయ్య యాదవ్‌కి కాకుండా కొత్త వారికి టిక్కెట్ ఇస్తారనే ప్రచారం కూడా కొనసాగింది. చివరికి మల్లయ్య యాదవ్‌నే సీఎం కరుణించారు. దీంతో రగిలిపోయిన చందర్‌రావు, శశిధర్‌రెడ్డి...తమ అసంతృప్తిని వెళ్లగక్కుతూ పలు సమావేశాలు, శిబిరాలు నడిపారు. సీఎంను కలిసి అసమ్మతిని తెలపాలని భావించినా, వారికి ఇప్పటి వరకూ అపాయింట్‌మెంట్ దొరక్కపోవటం గమనార్హం. మరోవైపు రైతు ఆత్మహత్యలపై దేశ రాజధానిలో పాదయాత్రలు చేయటం ద్వారా 'ఢిల్లీ వసంత్'గా పేరు తెచ్చుకున్న జహీరాబాద్ టిక్కెట్ ఆశావహుడు వసంత్... తనకు ఈసారి ఎన్నికల్లో కేసీఆర్ కచ్చితంగా అవకాశం ఇస్తారని భావించారు. కానీ టిక్కెట్ దక్కకపోవటంతో భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రతీ రోజూ ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ చర్చలు కొనసాగిస్తున్నారు. నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరును పెట్టటం ద్వారా సీఎం.. దేశంలోని దళిత మేధావులతోపాటు ఆయా వర్గాల్లో మంచి ఇమేజ్‌ను సంపాదించుకోగలిగారు. ఈ క్రమంలో సంపత్...హైదరాబాద్ రవీంద్రభారతిలో పలు రాష్ట్రాలకు చెందిన దళిత ప్రొఫెసర్లు, మేధావులతో కేసీఆర్‌కు ధన్యవాద సభను ఏర్పాటు చేశారు. ఆయనకు టిక్కెట్ ఇవ్వకపోవటంపై ఆయా వర్గాల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతున్నది. కాగా... ఎట్టిపరిస్థితుల్లోనూ ఈసారి పోటీ చేసి తీరతానని సంపత్ చెబుతుండటం గమనార్హం. అయితే ఇలాంటి ఉద్యమకారులు, సన్నిహి తులు, ఆశావహుల్లో ఏ ఒక్కరికీ సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. కనీసం పిలిచి మాట్లాడకపోవటంతో వారు వర్కింగ్ ప్రెసిడెంట్ వచ్చాక తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నారు.

స్థానికత ధ్రువీకరణ పత్రంలో స్పష్టత ఉండాలి

- హైకోర్టు ఆదేశం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

స్థానిక కోటాలో మెడికల్ ప్రవేశాల కోసం స్థానికత్వ ధ్రువీకరణ పత్రాల జారీకి ఎమ్మార్వోల చర్యలను సవాల్ చేస్తూ హైకోర్టులో రిట్లు దాఖలయ్యాయి. గత రెండేండ్లుగా నివాసం ఉంటున్నారంటూ, ఇంటి వివరాలతో ధ్రువీకరణ పత్రం ఇస్తున్నారనీ, దరఖాస్తుదారుడు తెలంగాణ వ్యక్తి అవునో కాదో తేల్చడం లేదని పిటిషనర్లు హైకోర్టు దృష్టికి తెచ్చారు. పిటిషనర్లు కోరుతున్నట్టు నివాస ధ్రువీకరణపత్రాలు ఇచ్చేందుకు ఎమ్మార్వోలు ప్రయత్నించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి చీఫ్ జస్టిస్ అశోక్ ఆరాధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ గురువారం ఆదేశించింది.

వేరే రాష్ట్రాల్లో చదివిన అభ్యర్థులకు ఇచ్చిన స్థానిక నివాస ధ్రువీకరణ పత్రాల్లో ఏ ఇంట్లో నివాసం ఉంటున్నారో పేర్కొన్నారనీ, స్థానికత గురించి పేర్కొనలేదని గుర్తు చేసింది. దీని వల్ల తెలంగాణ విద్యార్థులకు మేలు జరుగుతుందని చెప్పింది. సీఎస్ ద్వారా ఎమ్మార్వోలకు స్థానిక ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు తీసుకోవాలని చెప్పింది.

శ్రేయాస్ కళాశాల

చోరీ కేసు విచారణ వేగవంతం..!

నవతెలంగాణ-హయత్ నగర్

శ్రేయాస్ కళాశాలలో జరిగిన దొంగతనం కేసును రాచకొండ పోలీస్ కమిషనర్ చాలా సీరియస్‌గా తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే ఆగస్ట్ 29న రాత్రి నాగోల్ బండ్ల గూడ లో ఉన్న శ్రేయాస్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల నుండి వసూలు చేసిన ఫీజుల డబ్బులను కళాశాల యాజమాన్యం లాకర్‌లో పెట్టారు. 13 లక్షల రూపాయల డబ్బును మాస్క్ ధరించి గుర్తు తెలియని వ్యక్తి అపహరించుకుపోయాడు.కళాశాల యాజమాన్యం నాగోల్ పోలీసులకు పిర్యాదు చేయగా సమాచారం అందుకున్న కమిషనర్ తన కమిషనరేట్ పరిధిలో నేరాలు జరగడానికి అవకాశం ఇవ్వొద్దని, ఒక వేళ జరిగిన 14గంటల్లో ఛేదించే దిశగా 20 టీమ్‌లు ఏర్పాటు చేసినట్టు సమాచారం. పండుగ పబ్బం అని లేకుండా పలు చోట్ల సీసీ కెమెరాలను తనిఖీలు చేస్తున్నట్టు తెలిసింది. ఇట్టి కేస్ విచారణలో డీసీపీ స్థాయి అధికారులు సైతం పాల్గొన్నట్టు సమాచారం.

డీసీసీబీ వైస్ చైర్మెన్ రక్షాబంధన్ శుభాకాంక్షలు



నవతెలంగాణ-తుర్కయంజాల్

ప్రజలకు, అక్కాచెల్లెళ్లకు డీసీసీబీ వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సోదరీ సోదరుల మధ్య విడదీయరాని బంధానికి ప్రతీక రక్షాబంధన్ అని ఒక ప్రకటనలో అన్నారు. విశ్వాసం, ప్రేమకు అంకితమైన పవిత్రమైన పండుగ రక్షాబంధన్ అన్నారు. ఈ పండుగ ప్రతీ ఒక్కరి జీవితాల్లో ఆప్యాయత, సామరస్య భావాన్ని పెంపొందించాలని సత్తయ్య ఆకాంక్షించారు.

ఇంటింటా రాఖీ సంబరాలు



నవతెలంగాణ-సంతోష్ నగర్

భారతీయ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతిరూపంగా భావించే రక్షాబంధన్ వేడుకలను గురువారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆడపడుచులు పుట్టింటికి చేరుకుని తమ సోదరులకు ప్రేమతో, కలకాలం సంతోషంగా జీవించాలని ఆకాంక్షిస్తూ రాఖీలు కట్టి దీవించారు. దీనికి ప్రతిగా సోదరులు నూతన వస్త్రాలు, బహుమతులను కానుకగా అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులంతా సమీప ఆలయాలకు తరలివెళ్లి ప్రత్యేక పూజలు జరిపారు. రంగారెడ్డి జిల్లా చంపాపేట్ డివిజన్ దుర్గా భవాని నగర్ స్వగృహంలో రక్షాధారణ, కార్యక్రమాలు చేపట్టారు. రాఖీలు కట్టి ఆత్మీయ భావాన్ని పంచారు. అన్న తమ్ముళ్ల అక్క చెల్లెలు సంఘాలు రాఖీ పండుగను భారతీయ సంప్రదాయానికి నిలువుటద్దంగా భావించి ఘనంగా జరుపుకున్నారు. పలు రకాల రాఖీలు కట్టి స్వీట్లను పంచి పెట్టారు. రక్షాబంధన్ వేడుకలను జరుపుకున్నారు. చిన్నా, పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల నడుమ రాఖీ పౌర్ణమి వేడుకలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి ముంజేతులకు వివిధ రంగుల్లో, ఆకర్షణీ యమైన రూపాల్లో కళకళలాడుతూ రాఖీలు దర్శనమిచ్చాయి.

నూతన వస్త్రాలను ధరించి, ప్రత్యేక పూజలు చేసి సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టడం ఆనవాయితీగా వస్తోంది. చెడుపై విజయాలను సాధిస్తూ, ఎల్లవేళలా తనకు రక్షగా ఉండాలని సోదరీమణులు ఆకాంక్షించగా, సోదరులు ఆ హామీని నిలబెడ్తామని ఆశీర్వదిస్తూ కానుకలను సమర్పించుకున్నారు. ప్రతి ఇంట్లోనూ రక్షాబంధన్ వేడుకల సందడే కనిపించింది. కుల, మతాలకు అతీతంగా ఆత్మీయులైన ముస్లింలకు సైతం హిందూ సోదరీమణులు రాఖీలు కడుతూ సామరస్యానికి ప్రతీకగా ఈ వేడుకను జరుపుకున్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం సాధించిందన్న నానుడికి ఈ వేడుక ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోందని వక్తలు అభిప్రాయపడ్డారు. మొదటి నుంచి రాఖీపౌర్ణమిని ఈ ప్రాంతంలో ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. దీనికి ప్రాధాన్యతనిస్తూ స్వచ్ఛంద సంస్థలు, ఇతరత్రా సంఘాలు సైతం రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీలు కట్టడం ద్వారా తమ కుటుంబీకులకు దూరంగా ఉన్నామనే భావనను తాత్కాలికంగానైనా వారి దరి చేరకుండా చేశారు. రక్షాబంధనాలు ధరింపజేసి వారి మధ్య సోదరభావాన్ని పెంపొందించారు. మహిళా విభాగం నాయకులు కలుసుకుని రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో సభావాట్ బిందు పృథ్వీరాజ్ చౌహాన్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ రామావత్ పద్మ తారా సింగ్, రామావత్ ధనరాజ్, రామావత్ నవదీప్ కుటుంబ సభ్యులు బంధువు మిత్రులు అభిమానులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



అబ్దుల్లాపూర్‌మెట్ : మండలంలోని వివిధ గ్రామాలతో పాటు, పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీలో ప్రజలు రాఖీ పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు.అన్న ,చెల్లలు అనుబంధానికి ప్రతీక గా ఆడపడుచులు తన పుట్టింటికి వచ్చి సోదరులకు రాఖీ కట్టి ఆత్మీయ బంధాన్ని పంచుకున్నారు. పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ లోని టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి సోదరులు నరసింహారెడ్డి కృష్ణారెడ్డిలకి తన సోదరీ మణులు నాతాల స్వరూప, గుజ్జ మాధవీలు రాఖీ కట్టి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. అలాగే అబ్దుల్లాపూర్ మెట్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన విభాగం నాయకులు మొగుళ్ల జీవన్ కుమార్ రెడ్డి కి తన సోదరి మాధవి రాఖీ కట్టి ఆత్మీయ బంధాన్ని పంచుకున్నారు.



బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, కార్యదర్శి వెంకటేష్ గౌడ్‌లకు రాఖీ కట్టిన డివిజన్ మహిళలు. డివిజన్ మహిళా కార్యదర్శి అనురాధ, పుష్పమ్మ, సైదా బేగం, ప్రమీల, కౌసల్య, రుకియా, యాదమ్మ, ఎల్లమ్మ. నవతెలంగాణ-చైతన్యపురి



బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మకు రాఖీ పండుగ సందర్భంగా ఆర్కే పురం డివిజన్ మహిళలు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుష్పమ్మ, సైదా బేగం, రుకియా తదితరులు ఉన్నారు. నవతెలంగాణ-చైతన్యపురి

హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నాం..

- ప్రభుత్వం వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి
- టీఎస్‌యూటీఎఫ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌పై గత ఏడు నెలలుగా కొనసాగుతున్న స్టేను హైకోర్టు ఎత్తివేయడాన్ని టీఎస్‌యూటీఎఫ్ హైదరాబాద్ జిల్లా కమిటీ స్వాగతిస్తున్నదని, గుర్తింపు సంఘాల రాష్ట్ర, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ప్రత్యేక పాయింట్లను తాత్కాలికంగా తొలగిస్తూ న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను గౌరవిస్తున్నామని టీఎస్‌యూటీఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. రాజారావు, ఎ.శ్యామ్ సుందర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎనిమిదేండ్లుగా పదోన్నతులు, ఐదేండ్లుగా బదిలీలు జరగక వేలాది పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తీరని నష్టం జరిగిందని వివరించారు. ఇప్పటికే తీవ్రమైన జాప్యం జరిగినందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే షెడ్యూల్ ప్రకటించి బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు. మిగతా సమస్యల పరిష్కారం కోసం నేడు ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు హైదరాబాద్ జిల్లా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

బీటీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

- బీఆర్ఎస్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

వినాయకహిల్స్ బీటీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి అన్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడ వినాయక హిల్స్ మెయిన్ రోడ్డు నుంచి శ్రీ హిల్స్ సాయిబాబా దేవాలయం వరకు నిర్మాణం చేస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసినట్టు తెలిపారు.రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివద్ధికి సీఎం కేసీఆర్ సహకారంతో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ఇంకా కోట్లాది ప్రత్యేక నిధులు మంజూరు చేసి ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

హయత్‌నగర్‌లో ఉచిత మెడికల్ క్యాంప్



నవతెలంగాణ-వనస్థలిపురం

హయత్ నగర్ డివిజన్‌లోని సుభద్రనగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా సహాయంతో సీనియర్ సిటిజన్ ఫోరం హాల్ వద్ద గురువారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమన్నారు. సీనియర్ సిటిజన్ సభ్యులందరూ కలిసికట్టుగా ఉంటూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందించవలసిన విషయమని, అదేవిధంగా రెడ్ క్రాస్ సొసైటీ పేద ప్రజల కోసం చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఉచిత మెడికల్ క్యాంప్ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పద్మజ రమణ, మదన మోహన్ రావు, స్వర్ణలత , రాఘవ రెడ్డి,, నరసయ్య, హరినాథ్ బాబు, హరగోపాల్, లక్ష్మణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద యువతి వివాహానికి అండగా 'ఉప్పల'



నవతెలంగాణ-నాగోల్

ఒక పేదింటి అమ్మాయి పెండ్లి కోసం గురువారం ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల్ ఫౌండేషన్ చైర్మెన్, ఐవీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాసగుప్త పెద్ద కుమారుడు ఉప్పల సాయి కిరణ్ పుస్తె, మెట్టెలు, చీర, గాజులు విరాళంగా అందజేసి వారికి అండగా నిలిచారు.

సిద్దిపేట జిల్లా తొగుట మండలం వెంకట్రావుపేట్‌కు చెందిన పేద కుటుంబం పిట్ల లక్ష్మి సత్యనారాయణల కూతురు మానస వివాహం కోసం హైదరాబాద్ నాగోల్ లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంప్ కార్యాలయంలో శ్రీనివా స గుప్తను కలిసి తమ కూతురు పెండ్లికి సహకారాలు అందిం చాలని కోరారు. వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న ఉప్పల సాయి కిరణ్ వెంటనే స్పందించి పుస్తె మెట్టెలు, చీర, గాజు లు విరాళంగా అందజేశారు. పెండ్లి కూతురు కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా..

నవతెలంగాణ-తుర్కయంజాల్

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని బీఆర్ఎస్ తుర్కయంజాల్ మున్సిపాల్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన ధారా వెంకటేష్ అన్నారు. గురువారం బీఆర్ఎస్ మున్సిపాల్టీ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి చేతుల మీదుగా ధారా వెంకటేష్ కు, బీఆర్ఎస్ 8వ వార్డు ఉపాధ్యక్షుడిగా గోరిగా శేఖర్‌లకు నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం యువజన విభాగం ఉపాధ్యక్షుడు కందడ సురేందర్ రెడ్డి , 8వ వార్డ్ అధ్యక్షుడు కందాడ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ స్థలాన్ని కబ్జా నుంచి కాపాడాలి

- కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి



నవతెలంగాణ-హయత్‌నగర్

నియోజకవర్గ పరిధిలో ఉన్న చెరువులు,ఎఫ్‌టీఎల్,సీలింగ్,బఫర్ జోన్ భూములు కబ్జా పాలవుతున్నా సంబంధించిన అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిం చడం చాలా సిగ్గు చేటని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి మండి పడ్డారు. గురు వారం ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువు, హాకీమాబాద్ కాలనీ వైపు ఎఫ్‌టీఎల్ ప్రాంతం రోజురోజుకు కబ్జా అవుతున్నా ప్రజా ప్రతినిధులు, అధికా రులు స్పందించక పోవడం చాలా బాధాకరం అన్నారు. ప్రతి రోజు పెద్ద చెరువు ప్రాంగణ అభివద్ధి కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయడం జరుగుతుందని వివిధ సమాజ మానవాళికి ఉపయోగపడే కార్యక్రమాలతో కూడా ఈ ప్రాంతం నుండే ప్రజలను చైతన్య పరుస్తు న్నానని తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ,జీహెచ్ఎంసీ అధికా రులు చెరువు స్థలంలో డిస్మెంటల్ వ్యర్థాలతో చదును చేసి కబ్జా చేస్తున్న వారి ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. కబ్జా కాకుండా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాతూరి శ్రీధర్

ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన మహిళ అధ్యక్షురాలు



నవతెలంగాణ-హయత్ నగర్

ఎమ్మెల్యే దేవి రెడ్డి సుదీర్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి రాఖీ కట్టి ఆయన నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆమె వెంట మల్లీశ్వరి రెడ్డి,సుజాత నాయక్ ఉన్నారు.

అన్నా చెల్లెల అనుబంధానికి అద్దం పట్టే పండగే రాఖీ

- రాష్ట్ర పర్యటక అభివద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ- నాగోల్

పవిత్ర సోదర బంధానికి చిహ్నంగా అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల అనుబం ధానికి అద్దం పట్టే అపురూపమైన పండగ రాఖీ పండగ అని రాష్ట్ర పర్యాటక అభి వృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఐవీఎఫ్ జాతీ య ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆప్యాయతలకు ,అను రాగాలకు ప్రతీక రక్షాబంధన్ అన్నారు. తోబుట్టువుల బంధానికి పరిపుష్టం చేసే ఈ పండగ గొప్పతనాన్ని భావిత రాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల శ్రీనివాస్ గుప్తాకు వారి అక్క రాఖీ కట్టి స్వీట్ అందించి ఆశీర్వదించారు.

మాతృదేవోభవ అనాథాశ్రమంలో రక్షాబంధన్ వేడుకలు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని మాతదేవోభవ అనాథ ఆశ్రమంలో 120 మంది అనాథ,మానసిక వికలాంగుల మధ్యన ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి తన కుటుంబ సభ్యులతో కలిసి రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనాథలందరికి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా అనేవారు ఏవరులేని అనాథల మధ్య కుటుంబ సభ్యులుగా భావించి వారందరికీ రాఖీలు కట్టడం సంతోషంగా ఉందన్నారు. నేను ఉన్నంత వరకు ఎవరూ అనాథ కాదని వారికి తాను ఉన్నానని భరోసానిచ్చారు. మానసిక వికలాంగులందరూ వారికి కట్టిన రాఖీలను చూసి చాల సంతోషపడ్డారు.అనంతరం ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి ఆయన కుటుంబసభ్యులు మానసిక వికలాంగులందరికి స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుదీర్ రెడ్డికి రాఖీ కడుతున్న మహిళలు నవతెలంగాణ-ఎల్‌బీనగర్



చైతన్యపురి కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తకు రాఖీ కట్టిన తన చెల్లి నవతెలంగాణ-చైతన్యపురి

అన్న, చెల్లెళ్లు.. అక్క, తమ్ముళ్లు ఘనంగా జరుపుకునే పండుగ రాఖీ



నవతెలంగాణ- సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహిళా ప్రదాన కార్యదర్శి కొల్లోల సుజాత వారి చెల్లెళ్లు కలిసి వారి తమ్ముడికి రాఖీ కట్టి, అలాగే అందరికీ రాఖీ పండుగ శుభాకంక్షలు తెలిపారు. అలాగే పండుగ విశిష్ఠత గురించి వివరించారు. 'భారతీయులు రాఖీ పౌర్ణమి, రక్షాబంధన్, రాఖీగా పిలవబడే ఈ పండుగ సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా, వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకునే పండుగ. సోదర సోదరీమణులు ఒకరికి ఒకరు అండగా ఉంటామని భరోసా ఇచ్చే పండుగ. మానవ సంబంధాలకు, అనుబంధాలకు, రక్త సంబంధీకులకు, ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ. ఈ రాఖీ పండుగ రోజున సోదరీమణులు తమ అన్నదమ్ములకు రాఖీని కట్టి వారి మీద ఉన్న ప్రేమను తెలుపుతారు. రాఖీ అనేది ఒకరికి ఒకరు రక్షాణ బంధనం. సుజాత వారి తముడు నగసాని జగదీష్ ముదిరాజ్, చెల్లెలు సరిత, సునీత, రేఖ, చిట్ల కుందన్, కార్తిక్ ముదిరాజ్ (యువ పెన్సిల్ చిత్రకారులు) అక్కలు, చెల్లెలు- సంధ్య, సౌందర్య ఆరుగురు చెల్లెళ్లు రాఖీ కట్టి ఒకరికి ఒకరు.. మిఠాయిలు పంచుకుని పండుగ శుభాకంక్షలు తెలిపారు..



రాఖీ పండగను పురస్కరించుకొని గురువారం తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాగోల్ డివిజన్ అధ్యక్షురాలు మంజుల రెడ్డి కలిసి రాఖీ బంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాఖీని కట్టారు. నవతెలంగాణ-నాగోల్

ఎస్ఎస్ఎఫ్ స్టూడెంట్ స్పోర్ట్స్ ఫెడరేషన్ స్థాపన

- ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నందు నాయక్



నవతెలంగాణ- చైతన్యపురి

ఎస్ఎస్ఎఫ్ స్టూడెంట్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆర్గనైజేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నందు నాయక్ నియామకం అయ్యారు. ఇంటర్నేషనల్ స్పోర్ట్స్‌డే హాకీ లెజెండ్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా రాజేష్ అధ్యక్షతన ఎస్ఎస్ఎఫ్ స్టూడెంట్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ను స్థాపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ స్పోక్స్ పర్సన్ దాసోజు శ్రవణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దాసోజు శ్రవణ్ చేతుల మీదుగా నందు నాయక్ నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు అంటే భారతదేశానికి ఒక వెన్ను ముక అని చాటి చెప్పడానికి స్టూడెంట్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఉందన్నారు. క్రీడాకారులకు మనోధైరము నింపడానికి ఆర్గనైజేషన్ ప్రారంభించామన్నారు. క్రీడాకారులకు జరిగే అన్యాయాన్ని అరికట్టడానికి స్టూడెంట్ స్పోర్ట్స్ ఫెడరేషన్ పనిచేస్తుంది అని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పదవి బాధ్యతలు అప్పగించిన రాజేష్, జాయింట్ సెక్రెటరీ వెంకట్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టిస్టి క్లిక్ ది ప్రీ స్కూల్లో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



నవతెలంగాణ- చైతన్యపురి

ఆర్కే పురంలోని ఆర్టిస్టి క్లిక్ ది ప్రీ స్కూల్‌లో రాఖీ పండుగ సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించినట్టు పాఠశాల ఫౌండర్, ప్రిన్సిపాల్ ఎం.నీలిమ తెలిపారు. పండుగ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొన్నారు. అనంతరం నీలిమ మాట్లాడుతూ అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల ప్రేమానురాగాలు ఆప్యాయతే రాఖీ పండగ అని అన్నారు. తమ పాఠశాలలో ఏ పండుగ వచ్చినా విద్యార్థులకు ఆ పండగ విశిష్టతను తెలియ వేసే విధంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సంస్కతి సాంప్రదాయాలను తెలిసే విధంగా విద్యార్థులకు పాఠశాల దశ నుంచే నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కో-ఫౌండర్ చక్రీ జాక్సన్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.







రాఖీ సందర్భంగా కుటుంబ సభ్యులతో సెల్ఫీ దిగుతున్న యువకుడు

ఆడపడుచుల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

- మంత్రి మల్లారెడ్డి
- మంత్రికి రాఖీ కట్టిన ఎంపీపీ ఎల్లూభాయిబాబు
- ఆడపడుచులతో కిటకిటలాడిన ఇండ్లు

నవతెలంగాణ- శామీర్‌పేట

అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్ అని మంత్రి మల్లారెడ్డి అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా గురువారం తూంకుంట మున్సిపాలిటీ, మూడు చింతల పల్లి, శామీర్ పేట మండలాల వ్యాప్తంగా అక్క చెల్లెళ్ళు, అన్న తమ్ముళ్లకు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా శామీర్ ఎంపీపీ దాసరి ఎల్లూభాయిబాబు యాడారం సర్పంచ్ సుజాతతో కలిసి మంత్రి మల్లారెడ్డికి రాఖీ కట్టి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మల్లారెడ్డి దంపతులు ఎంపీపీని సర్పంచ్‌ను ఆశీర్వదించి కానుకలు అందజేశారు. తూంకుంట మున్సిపాలిటీ దేవర్ యాంజల్ గ్రామంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డికి తన సోదరి రాఖీ కట్టి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

జవహర్‌నగర్‌లో..

అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక ఈ రక్షా బంధన్ అని జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య అన్నారు. అన్నాచెల్లెళ్ల లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారని చెప్పారు. అన్నాదమ్ముళ్లకు రాఖీలు కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలువాలని అక్కాచెల్లెల్లు ఆకాంక్షిస్తారని వివరించారు. మానవ సంబంధాలను, కుటుంబ అనుబంధాలను మరింతగా బలోపేతం చేసే దిశగా కార్యాచరణ కొనసాగుతున్నదన్నారు.

మేడ్చల్‌లో..

అన్నా చెల్లెళ్లకు, అక్క-తమ్ముళ్లకు ప్రతిరూపమైన రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట్ గ్రామ వార్డు సభ్యురాలు, బీఆర్ఎస్ మండల మహిళా ప్రధాన కార్యదర్శి కొరుపార్తీ నవనీతారామకృష్ణ గురువారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్, కంటోన్మెంట్ నియోజకవర్గాల బీఆర్ఎస్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డిలను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి రాఖీలు కట్టి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

మేడ్చల్ మండల జెడ్పీటీసీ శైలజావిజయానందా రెడ్డి, నూతన్‌కల్ సర్పంచ్ చిన్నోళ్ల కవితాజీవన్, లింగపూర్ సర్పంచ్ బైరి లక్ష్మీసంజీవ, మండల కో ఆప్షన్ సభ్యురాలు షేక్ రుక్సానా యూనీస్ పాషా, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు సద్ది రామదేవి, ప్రధాన కార్యదర్శి కొరుపార్తీ నవనీత రామకృష్ణ, మనస్వి రెడ్డిలు మంత్రి మల్లారెడ్డికి రాఖీలు కట్టి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్ రెడ్డి, నాయకులు జీవన్, యూనీస్ పాషా, బైరి సంజీవ పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లి మున్సిపల్ 5వవార్డు నాయకుడు భానుచందర్ మాట్లాడుతూ..ఆడపడుచులు తమ పుట్టింటికి వెళ్లి అన్నాతమ్ములను ఆప్యాయంగా పలకరించుకొని రాఖీలు కడతారని తెలిపారు. రాఖీలు మేము ఉన్నామనే భరోసా కల్పిస్తూ అన్నయ్యలకు చెల్లెలు కడతారని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో రాఖీలు బంధుత్వాలను పెంచాతాయని తెలిపారు.



కీసరలో..రాఖీ కడుతున్న ములుగు ఎమ్మెల్యే సీతక్క



మేడ్చల్‌లో రాఖీ సందర్భంగా మల్లారెడ్డిని కలిసిన నాయకులు



శామీర్‌పేటలో మల్లారెడ్డికి రాఖీ కడుతున్న ఎంపీపీ



జవహర్‌నగర్‌లో రాఖీ కడుతున్న మేయర్ కావ్య



మేడ్చల్‌లో మల్లారెడ్డికి రాఖీ కడుతున్న నవనీతారామకృష్ణ



మర్రి రాజశేఖర్‌రెడ్డికి రాఖీ కడుతున్న నవనీతారామకృష్ణ



కుటుంబ సభ్యులతో భానుచందర్



రాఖీలు కడుతున్న చిన్నారులు

అన్నాచెల్లెల్ల అనురాగానికి ప్రతి రూపం రాఖీ

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ ముదిరాజ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల ఆత్మీయతకు ప్రతిరూపం ఈ రాఖీ పండుగా అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ ముదిరాజ్ అన్నారు. సోదరుడు సోదరిమణుల అనురాగానికి సంకేతమైన ఈ పండుగను కుటుంబ సభ్యులందరూ సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ.. అక్కాచెల్లెళ్లకు, ఆడపడుచులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.





కీసరలో.. రాఖీ కడుతున్న దృశ్యం



దమ్మాయిగూడ కౌన్సిలర్ రమేష్‌గౌడ్‌కు రాఖీలు కడుతున్న దృశ్యం



బక్కని నర్సింగ్‌రావు ఇంట్లో రాఖీ వేడుకలు



నాగారం మున్సిపల్ చైర్మెన్ చంద్రారెడ్డికి రాఖీ కడుతున్న మహిళ



రాఖీ కడుతున్న మహిళా..



రాఖీ వేడుకల్లో కుటుంబ సభ్యుల ఆనందోత్సవం



తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క

ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయాలి



- ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కవిత

నవతెలంగాణ-బోడుప్పల్

విధి నిర్వహణనే కర్తవ్యంగా సంస్థ అభివృద్ధికి కృషి చేసి తోటి ఉద్యోగుల మన్ననలను పొందాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కవిత అన్నారు. చెంగిచెర్ల డిపోలో అసిస్టెంట్ క్లర్కులుగా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ నాజర్ అహ్మద్, వి. రవీందర్ గురువారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా వారికి మేనేజర్ శాలువ, పూలమాలతో సన్మానించారు.సంస్థ అభివృద్దే లక్ష్యంగా కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. వారిని మిగతా ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజం (ట్రాఫిక్) ఆనందరావు, డిప్యూటీ సూపరిండెంట్(పర్సనల్) సత్యన్, డిప్యూటీ సూపరిండెంట్ (ఫైనాన్స్) అశోక్ కుమార్, అధికారులు, సూపర్ వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పట్టుబడిన గంజాయి విక్రయదారులు



- 2.6 కిలోల ఎండు గంజాయి, మూడు ఫోన్‌లు స్వాధీనం

నవతెలంగాణ-బోడుప్పల్

కష్టపడకుండా డబ్బు సంపాదించేందుకు అక్రమ మార్గం పట్టిన ముగ్గురు యువకులకు పోలీసులు చెక్ పెట్టారు. ఏపీ నుంచి గంజాయిని తీసుకొచ్చి మేడ్చల్ జిల్లాలో విక్రయించడానికి ప్రయత్నిస్తుండగా ఎస్ఓటీ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసున్నది. మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులు తెలిపిన ప్రకారం.. నారపల్లికి చెందిన కుంచె మణికంఠ (23), చెంగిచర్లకు చెందిన బి.శ్రీధర్ (23), అన్నోజీ గూడ ఘట్ కేసర్‌కు చెందిన కారు మెకానిక్ పి. సాయికుమార్ (22) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు నుంచి గంజాయిని కొనుగోలు చేశారు. అక్కడి నుంచి రైలు, బస్సుల్లో దొంగచాటుగా హైదరాబాద్‌కు తీసుకువచ్చి మేడ్చల్ జిల్లా చెంగిచెర్ల బస్ డిపో సమీపంలో విక్రయించడానికి ప్రయత్నించారు. సమాచారం అందుకున్న మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఆ ముగ్గురిని పట్టుకున్నారు. వారి వద్ద 2.6 కిలోల ఎండు గంజాయి ప్యాకెట్లు, మూడు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. వారితో పాటు గంజాయి స్మగ్లింగ్ చేసే సీలేరుకు చెందిన ఎం. కైల పరారీలో ఉన్నాడు. విచారణ కోసం నిందితులను మేడిపల్లి పోలీసులకు అప్పగించారు. గతంలో రెండు ఎన్డీపీఎస్ కేసులలో వారి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం



నవతెలంగాణ- జవహర్‌నగర్

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని బూత్ లెవల్ సూపర్‌వైజర్ పాండు అన్నారు. గురువారం కార్పొరేషన్‌లోని డ్వాక్రాభవన్‌లో మెప్మా, బీఎల్‌వోల ఆధ్వర్యంలో శ్రీ విజ్ఞాన భారతి కళాశాల విద్యార్థులకు ఓటు నమోదుపై అవగాహన సదస్సును నిర్వహించారు. 18ఏండ్లు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికే నమోదు చేసుకున్న వాటిలో తప్పులుంటే సరి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు వేయించిన కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి రూ.50వేల సొంత డబ్బుతో సీసీ రోడ్డును వేయించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ఆదేశాలతో నాగారం మున్సిపాలిటీ 16వార్డులోని గౌరీ ఎంక్లేవ్‌లో రోడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడను తొలగించి రోడ్డు వేయించారు. గత కొంత కాలంగా ప్రధాన రోడ్డుకు వెళ్లాలంటే సమస్యగా ఉండేదని సమస్యను చైర్మెన్ దృష్టికి తీసుకుపోవడంతో పరిష్కరించారని కాలనీ వాసులు తెలిపారు. దీంతో కాలనీ వాసులు చైర్మెన్‌ను అభినందించారు.

నిజాయితీని చాటుకున్న ట్రాఫిక్ పోలీస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మలక్‌పేట ట్రాఫిక్ డబ్ల్యూపీసీ జీ.మమత(4898),హెూమ్ గార్డ్ ఏ.దాసు. (1890) గురువారం ట్రాఫిక్ డ్యూటీ చేస్తున్న క్రమంలో దిల్‌సుక్ నగర్ ట్రాఫిక్ పాయింట్ సమీపంలో రోడ్డుపై రూ.33వేల నగదు ఉన్న ఒక వాలెట్ కనబడింది. వెంటనే మలక్‌పేట ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్‌కు సమాచారం ఇచ్చారు. ఒక గంట తర్వాత యజమానులు వచ్చి పర్స్ కోసం వెతుకుతుండగా WPC మమత గమనించి వారిని పిలిచి SHO ట్రాఫిక్ మలక్‌పేట సమక్షంలో అందజేసింది. దీంతో ఆమె ట్రాఫిక్ పోలీసుల నిజాయితీని మెచ్చుకుని ధన్యవాదాలు తెలిపింది. సంఘటనా స్థలంలో ఉన్న ప్రజలు ట్రాఫిక్ పోలీసుల తీరును ప్రశంసించారు. డి.శ్రీనివాస్ డీసీపీ ట్రాఫిక్ సిబ్బందిని ప్రశంసించారు.



సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో

గ్రాండ్ ఫ్రెష్‌మెన్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్



నవతెలంగాణ- మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల బీ టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల కోసం గురువారం గ్రాండ్ ఫ్రెష్‌మెన్ ఓరియెం టేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంఆర్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్స్ వైస్ చైర్మెన్ సీహెచ్ భూపాల్‌రెడ్డి, సీఎంఆర్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్ సెక్రటరీ, కరస్పాం డెంట్ సీహెచ్ శ్రీశైలంరెడ్డి స్వాగతోపన్యాసం చేశారు.

సీఎంఆర్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్ సీఈవో సీహెచ్ అభినవ్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు కళాశాలలోని సౌకర్యాలను వినియో గించుకుని భావి భారత పౌరులుగా, పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.శ్రీనివాసులు రెడ్డి విద్యార్థులు, తల్లిదండ్రులకు ముఖ్య సూచనలు చేశారు. కళాశాల శిక్షణ, ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ విజయ్ కార్తీక్ మాట్లాడుతూ కళాశాలలో శిక్షణ, ప్లేస్‌మెంట్ కార్యకలాపాలను విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. డాక్టర్ అమృత కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, పరీక్ష క్రెడిట్ సిస్టమ్ దాని విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ కె.వి.రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, డీన్‌లు, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శుక్రవారం | సెప్టెంబర్ 01, 2023 | www.navatelangana.com

రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రంలో రాఖీ పండగ



నవతెలంగాన-సిటీబ్యూరో

సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, బాధ్యత యొక్క బంధాన్ని గౌరవించి దేశ వ్యాప్తంగా హిందువులు జరుపుకునే ఆనందకరమైన అన్నా చెల్లెల్ల అనుబంధం, ప్రేమానురా గాలకు ప్రతీక రాఖీ పండగ. ఈ సందర్భంగా రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రంలో ల్యాబ్ టెక్నికల్ సిబ్బంది రాఖీ పండగ వేడుకను ఘనంగా నిర్వహిచుకున్నారు. రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రంలో మైక్రోబయాలజిస్ట్‌గా పనిచేసే హారిక అక్కడ పనిచేసే ల్యాబ్ సిబ్బంది సంగం సుధాకర్, అలీం, రవి, సాయి, ప్రదీప్ లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

రఘుమారెడ్డికి రాఖీ శుభాకాంక్షలు



నవతెలంగాన-సిటీబ్యూరో

రాఖీ పండుగ సందర్భముగా టీఎస్ ఎస్ పిడీసీఎల్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.రఘుమా రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. విద్యుత్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ జ్యోతి రాణి, జనరల్ సెక్రటరీ తులసి నాగ రాణి, ఇతర మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అనుబంధాల ఆత్మీయ కలయిక రక్షాబంధన్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సోదర సోదరీమణుల అనుబంధాల ఆత్మీయ కలయిక రక్షాబంధన్ (రాఖీ) పండుగ అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. గురువారం రాఖీ పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని గాజుల రామారం డివిజన్ గాజుల రామారం పరిధి చిత్తరమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకలలో పాల్గొన్నారు. మహిళ కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నువ్వు నాకు రక్ష -నేను నీకు రక్ష మనందరం కలిసి ఈ దేశానికి రక్ష అనే నానుడి అర్థం ఎంతో గొప్పదన్నారు. ఈ నియోజకవర్గ ప్రజలకు అన్నగా, తమ్ముడిగా తను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో చింతల్ డివిజన్ (ఏ) బ్లాక్ మహిళా వైస్ ప్రెసిడెంట్ ధనలక్ష్మి , మహిళా ప్రెసిడెంట్ కమల, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లాల్ మహమ్మద్, దండే రాజు, ఆబేద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనిధి కళాశాల యాజమాన్యం, సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాన-సిటీబ్యూరో

శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల పరిణామాలపై రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. అకారణంగా డీటైన్(detained) చేసిన విద్యార్థులను పై తరగతులకు ప్రమోట్ చేయాలని, డీటైన్ చేయడానికి గల కారణాలను తెలపాలన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఘట్కేసర్, యంనంపేట్‌లో గల శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంతో సంప్రదించడానికి వెళ్ళగా, విద్యార్థులను కళాశాలలోనికి వెళ్లనీయకుండా కళాశాల గేటు వద్దే ఆపి విచక్షణా రహితంగా, భౌతిక దాడులకు పాల్పడి విద్యార్థులను తీవ్రంగా గాయపరిచిన శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, సిబ్బందిల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులపై జరిగిన దాడిని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐగా తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం తక్కువగా చూపించి విద్యార్థులను డిటైన్ చేసి అదనంగా డబ్బులు వసూలు చేయాలని ఉద్దేశంతోటే విద్యార్థులను, తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్న శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాలపై కఠినమైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తూ విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్న పట్టించుకోని ఉన్నత విద్యామండలి, జేఎన్టీయూ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కళాశాలలో కొంతమంది హెచ్ఓడీలు విద్యార్థుల పై దాక్షీకాన్ని కనబరుస్తున్నారని, కళాశాలకు హాజరు అయినా కావాలనే పై తరగతులకు ప్రమోట్ చేయకుండా వేధిస్తున్నారని తెలిపారు. దీటైన విద్యార్థుల నుంచి రెండవ సంవత్సరంకు పూర్తి ఫీజులను సైతం శ్రీనిధి కళాశాల యాజమాన్యం వసూళ్ల చేసుకుని విద్యార్థులను డిటెన్ చేయడం ఏంటి అని ప్రశ్నించారు. అలాంటప్పుడు, మొదటి సంవత్సర విద్యార్థులను ఏవిధంగా డీటైన్ చేశారో కళాశాల యాజమాన్యం స్పష్టం చేయాలని వారు కోరారు. మెడికల్ సర్టిఫికెట్లు సమర్పించినా, విద్యామండలి నిబంధనలకు విరుద్ధంగా ఈ కళాశాల వ్యవహరిస్తున్నదని తెలిపారు.ఇటీవలే సదరు కళాశాల విశ్వవిద్యాలయం పేరిట అక్రమ అడ్మిషన్లు చేపట్టి విద్యార్థులను మోసం చేసిన కళాశాలగా పేరు గడించిందని, ధనార్జనే ధ్యేయంగా విద్యార్థుల భవిష్యత్తు పై చిత్తశుద్ధి లేని ఇలాంటి కళాశాలపై తక్షణమే రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల కు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భౌతిక దాడులకు పాల్పడిన యాజమాన్యం, సిబ్బందిల పై కఠినమైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిటైన్ చేసిన విద్యార్థులను వెంటనే తీసుకోవాలని లేని పక్షంలో విద్యార్థులను కళాశాలలో తీసుకున్నంత వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

పేదలకు అండగా లామ్రా సోషల్ సర్వీస్ సంస్థ

అధ్యక్షులు అహ్మద్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పేద ప్రజలకు అండగా లామ్రా సోషల్ సర్వీస్ సంస్థ ఉంటుందని వ్యవస్థాపక అధ్యక్షులు లామ్రా అహ్మద్ తెలిపారు. గురువారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలో లామ్రా సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు, జీహెచ్ఎంసీ కార్మికులకు 150 మందికి పైగా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకుడు లామ్రా అహ్మద్ మాట్లాడుతూ గత కొన్నేండ్ల క్రితం లామ్రా సోషల్ సర్వీస్ సంస్థ ఏర్పాటు చేసి, నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తున్నానని తెలిపారు. నిత్యవసర సరుకులతో, పాటు కుట్టు మిషన్లు, ఇతరత్రా సహాయ సహకారాలు అందజేస్తున్నామన్నారు. సంస్థ ద్వారా భవిష్యత్తులో కూడా నిరుపేద కుటుంబాలకు సేవలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా గతంలో మా తండ్రి ఫక్రుద్దీన్ జీహెచ్ఎంసీలో పని చేశాడని తెలిపారు. జీహెచ్ఎంసీ కార్మికులు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని కార్మికులకు సహాయపడుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఫర్జానాబేగం, సమీర్, మోసిన్, సల్మాన్, జమీర్, లింగేశ్వరరావు, నిజాముద్దీన్, సాదిక్, జీహెచ్ఎంసీ కార్మికులు పాల్గొన్నారు.

'అజం' సేవలు అద్వితీయం



నవతెలంగాన-సిటీబ్యూరో

ఉద్యోగ భాద్యతల పట్ల నిబద్ధత, సచ్ఛీలతలకు మారు పేరు మహ్మద్ ఆజం అని శాంత్ కుమార్ సావంత్ అన్నారు. హైదరాబాద్ జిల్లా క్షయ నియంత్రణ కార్యలయంలో పనిచేసే మహ్మద్ ఆజం పదవి విరమణ సందర్భంగా తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎట్ -1725) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు సహణశీలుడు, మృదుస్వభావి ఆజం పదవి విరమణ చేయడంతో జిల్లా క్షయ నియంత్రణ కార్యాలయం గొప్ప అనుభవమున్న ఉద్యోగిని కోల్పోతుందని తెలిపారు. రవికుమార్ సంతోజు మాట్లాడుతు ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, దాదాపు 30 సంవత్సరాల పాటు ఉద్యోగ భాద్యతలను నిర్వహించి పదవి విరమణ చేసే సమయంలో మనం చేసిన సేవలను మననం చేసుకోవాలని, ఉద్యోగ భాద్యతల పట్ల పని చేసిన కార్యాలయానికి, ప్రజలకు ఎంత వరకు ఉపయో పడగలిగామో ఆత్మ పరిశీలన చేసుకోవాలి అన్నారు. అజం పదవి విరమణ చేయడంతో జిల్లా క్షయ నియంత్రణ కార్యాలయం ఒక మంచి అనుభవమున్న ఉద్యోగి, వ్యక్తిగతంగా తన సహచర మిత్రుడు పదవి విరమణ చేయడం ఒకింత భాధగా ఉన్నను తప్పదని అన్నారు. ఇక పై అధికారుల ఆదేశానుసారం ఏ పనిని అప్పగించినను అత్యంత భాధ్యతాయుతం చేయడం ఆజం నైజమని, ఓపన్ హర్ట్ సర్జరీ అయినను కరోనా సమయంలో ముందుండి వైరస్ భారిన పడిన వారికి సేవలందించారని కొనియాడారు. ఈ సందర్భంగా మజీద్, లతీఫ, మహబుబ్ అలీ, ఆధిల్, షబాన, సుధాకర్, సాజీద్, నరేష్, అనురాధ, భారతీ, అక్బరీబేగం, తదితరులు మాట్లాడుతు అజం అందించిన సేవలను కొనియాడారు.

జాబ్ షేడోయింగ్ ప్రోగ్రాంపై అవగాహన ఒప్పందం

- సంతకాలు చేసిన కేర్ హాస్పిటల్స్, గ్రోవైజ్ అకాడమీ
- విద్య,ఆరోగ్యం మధ్య అంతరాన్ని తగ్గించడం లక్ష్యం



నవతెలంగాన-సిటీబ్యూరో

దేశంలోని ప్రముఖ మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్స్ నెట్‌వర్క్‌లో ఒకటైన కేర్ హాస్పిటల్స్, హ్యాండ్-ఆన్ లెర్నింగ్‌కు నిబద్ధతతో ప్రసిద్ధి చెందిన ప్రముఖ ఎడ్యుటెక్ సంస్థ గ్రోవైజ్ అకాడమీ గురువారం అత్యంత ఆసక్తికరమైన జాబ్ షాడోవింగ్ ప్రోగ్రాం భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు వారి వృత్తి పరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ మెడికల్ డొమైన్‌లో అసమానమైన అంతర్దృష్టులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. బంజారాహిల్స్‌లోని కార్పొరేట్ కార్యాలయం, కేర్ హాస్పిటల్స్‌లో ఎంఓయూ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్‌ను సులభతరం చేయడం ద్వారా, విద్యార్థులు డైనమిక్ హెల్త్‌కేర్ ఎకోసిస్టమ్‌లో లీనమయ్యే అవకాశాన్ని కలిగి ఉంటారు. అనుభవజ్ఞులైన ఆరోగ్య సంరక్షణ అభ్యాసకుల మార్గదర్శకత్వంలో అమూల్యమైన ఆచరణాత్మక అనుభవాన్ని పొందుతారు. ఈ సందర్భంగా "కేర్ హాస్పిటల్స్ ప్రతిభను పెంపొందించడంలో వైద్య రంగంలో పురోగతిని పెంపొందించడంలో ఎల్లప్పుడూ ముందంజలో ఉందని కేర్ హాస్పిటల్స్ గ్రూప్ వీపి మార్కెటింగ్, సేల్స్ ప్రసేన్‌జిత్ ఘోష్ వ్యాఖ్యానించారు. "గ్రోవైజ్ అకాడమీ విద్యార్థులకు మా సేవలను విస్తరించడం ద్వారా, మేము రాబోయే తరాలకు ఆరోగ్య సంరక్షణ నిపుణులను ప్రేరేపించగలమని అన్నారు. సంప్రదాయ పాఠ్యపుస్తకాలకు మించిన అంతర్దృష్టులను వారికి అందించగలము. "కేర్ హాస్పిటల్స్‌తో భాగస్వామ్యంతో ఈ సంచలనాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు మేము సంతోషిస్తున్నామని గ్రోవైజ్ అకాడమీ సహ వ్యవస్థాపకురాలు లీనా కాంజీవరం అన్నారు. "మా లక్ష్యం ఏమిటంటే, మా విద్యార్థులు ఎంచుకున్న కెరీర్ మార్గాలపై లోతైన అంతర్దృష్టులతో సాధికారత కల్పించడం, వృత్తిపరమైన రంగంలోని సవాళ్లను నావిగేట్ చేయడానికి అవసరమైన నైపుణ్యాలతో వారిని సన్నద్ధం చేయడం. జాబ్ షాడోవింగ్ ప్రోగ్రామ్ మా విస్తృత దృష్టితో సజావుగా సర్దుబాటు చేస్తుంది అన్నారు". గ్రోవైజ్ కో-ఫౌండర్లు ప్రీతం నాలం, మహమ్మద్ ఫయాజ్ కూడా ఎంఓయు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



కూకట్‌పల్లి: రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో, మహిళలు పెద్ద ఎత్తున చేరుకుని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వచ్చిన ప్రతి ఆడపడుచుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చీర కానుకగా అందించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా నియోజకవర్గ ఆడపడుచులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

దుండిగల్ : ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలాగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సన్న కవితశ్రీశైలం యాదవ్, దయారా రాంపల్లి గ్రామ సర్పంచ్ అండాలు మల్లేష్, నిజాంపేట్ బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సబితా రెడ్డి, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షురాలు మనోజ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన మహిళా మణులు శంభీపూర్‌లోని కార్యాలయంలో కలిసి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



దుండిగల్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా అక్కాచెల్లెళ్లు కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డికి రాఖీలు కట్టారు. రాఖీ కట్టిన ప్రతి ఒక్క ఆడపడుచులకు రైస్ కుక్కర్ కానుకగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు బారి ఎత్తున్న పాల్గొన్నారు.



దుండిగల్ : రాఖీ పండుగ సందర్భముగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్జీకే 32 వ వార్డ్, 33 వ వార్డ్ నిజాంపేట్ పలు కాలనీలలోని మహిళా సోదరీమణులు రాష్ట్ర సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డిని వారి స్వగృహంలో కలిసి రాఖీ కట్టి, పూల మొక్కలను ఇచ్చి రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపారు.



కుత్బుల్లాపూర్: రాఖీ పండుగ సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి పలు ప్రాంతాలకు చెందిన ఆడపడుచులు, రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్‌కి, కుత్బుల్లాపూర్ గ్రామంలోని తన నివాసంలో రాఖీలను కట్టి మిఠాయిలను తినిపించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగ రాఖీ పండుగన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మహిళా మణులకు, రాఖీ పండుగ శుభాకాంక్షలను తెలియజేసినారు.



నేరేడ్‌మెట్: రాఖీ పౌర్ణమిని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మహిళ నాయకురాళ్లు ఆయనకు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి రఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి అడపడుచు ఇంటికి పెద్దన్నలా వారికి అండగా ఉంటానన్నారు. మహిళలు మాట్లాడుతూ మైనంపల్లి అన్నకు రాఖీ కట్టటం సంతోషంగా ఉందని అన్నారు.



కుత్బుల్లాపూర్: రాఖి పౌర్ణమి సందర్భంగా గురువారం ఎమ్మెల్యే కె.పి వివేకానంద్‌ని తన నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మహిళా ప్రజాప్రతినిధులు సోదరీమణులు భారీ సంఖ్యలో విచ్చేసి ఎమ్మెల్యేకి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రజాప్రతినిధులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్: రాఖీ పౌర్ణమి రక్షా బంధన్ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ నాయకురాలు టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం నివాసంలో కలిసి రాఖీలు కట్టి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు దుర్గారాణి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజనోల లక్ష్మి, రాష్ట్ర మహిళా కార్యదర్శి పుణ్యవతి, మేడ్చల్ జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.





మేడ్చల్ బీజేపీ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి

వివాహ వేడుకకు హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నవతెలంగాణ-దుండిగల్

ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గురువారం బహదూర్‌పల్లిలోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్లో బౌరంపేట్ బీఆర్ఎస్ పార్టీ యువనేత ప్రదీప్ రెడ్డి వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కృష్ణారావుపై ప్రజా కోర్టులో ఛార్జ్ షీట్ వేస్తాం



- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్తీ భరోసా యాత్రలో భాగంగా బోయినపల్లి డివిజన్‌లో తిరుగుతున్న సమయంలో కరపత్రాలు పెంచడం వల్ల బీజేపీ, బీఆర్ఎస్ తోడుదొంగలంటూ కరపత్రాలు పంచరన్నారు. ఈ కరపత్రం కూడా ఆగస్ట్ 12 వ తేదీన బోయిన్‌పల్లి డివిజన్‌లోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో రాష్ట్ర వ్యాప్తంగా పీసీసీ అధ్యక్షులు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క, తెలంగాణ ఇన్‌చార్జ్ మాణిక్ రావు ఠాక్రే ఆధ్వరంలో విడుదల చేశామన్నారు. ప్రజలే న్యాయ నిర్ణేతలని, ప్రజా కోర్టులో ప్రజాస్వామ్యంలో అంతిమ తీర్పు ప్రజాకోర్టులోనే ఇవ్వాలని, దోషులను ప్రజలే శిక్షిస్తారని, రాష్ట్ర పోరు నుండి రాజ్య పాలన వరకు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కేసీఆర్ అండ్ కో మోసం చేశారన్నది నిజమన్నారు. దళిత సీఎం నుండి డబుల్ బెడ్ రూమ్ హామీ వరకు, మూడెకరాల భూమి నుండి ఉచిత విద్య వరకు, రుణమాఫీ నుండి పంట నష్ట పరిహారం వరకు మాటల గారడీతో మోసం చేశారన్నారు. ఈ ప్రజాకోర్టులో రుజువు చేస్తామని, ప్రజల చేతనే శిక్షలు విధించేలా చేసి ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజలే నిర్వహించేలా కాంగ్రెస్ చేపట్టిన ప్రజా ఉద్యమన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని చెరువుల కబ్జాలు, నాళాల కబ్జాలు, అక్రమ కట్టడాలు మీ అవినీతి మీద కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎట్టి పరిస్థితులో ఎమ్మెల్యే మీద ఛార్జ్ షీట్ చేయబోతున్నామని దీనికి మీరు సిద్ధంగా ఉండాలన్నారు. బోయిన్‌పల్లిలో అడ్డుకుంటున్నారని, బాలానగర్‌లో దమ్ముంటే నామీద కేసులు పెట్టండి చూదామని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు క్రిష్ణా రాజ్‌పుత్, కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు అరుణ్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, ప్రకాష్ ముదిరాజ్, నయీమ్, శేఖర్ గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

పలు ప్రాంతాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రక్షబంధన్ వేడుకల్లో భాగంగా రంగారెడ్డి నగర్ డివిజన్ గిరి నగర్‌లో సీనియర్ జర్నలిస్ట్ సరస్వతి నరేందర్ రాజు నివాసంలో కుటుంబ సభ్యులకు రాఖీ కడుతున్న సోదరి, అంగన్వాడీ టీచర్, ఎస్.నీరజ వారి కుమార్తెలు మల్లిక నాగ శ్రీష, శృతికలు.

రాఖీ పండుగ సందర్భంగా శాసన మండలి వీప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు లావణ్య దంపతులకు రాఖీ కడుతున్న రంగారెడ్డి నగర్ డివిజన్ కె.పి.హెచ్.బి. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏర్వ సాయికిరణ్ (బంటి) శ్రావణి దంపతులు.



రక్షాబంధన్ పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షులు, రంగారెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఆదర్శనగర్ హౌసింగ్ బిల్డింగ్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, ఏర్వ. శంకరయ్యకు ఆయన నివాసంలో రాఖీ కడుతున్న ఆయన సోదరీమణి పుష్పమ్మ.



రక్షాబంధన్ పురస్కరించుకొని రంగారెడ్డి డివిజన్ పరిధి ఆదర్శనగర్ ఆడిటోరియం హాల్ లో ఆదర్శనగర్ హౌసింగ్ బిల్డింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ , సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక మహిళలు అధ్యక్షులు ఏర్వ.శంకరయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని రంగారెడ్డి నగర్ డివిజన్ విజయనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మొహమ్మద్ రియాజుద్దీన్ కు కాలనీ మహిళలతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు సంఘాల నాయకురాళ్లు పాల్గొని రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారికి కానుకగా ఆయన చీరలు అందజేశారు. కులమత భేదాభిప్రాయాలు లేకుండా ఈ ప్రాంత మహిళలు తనను సొంత సోదరుని వలే గౌరవించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.



మా అక్క రాఖీ కట్టిందని ఓ బుడ్డోడు తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. రాఖీ పండగ అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని సంవత్సరానికి ఒక సారి వస్తూ ఆప్యాయతని గుర్తు చేస్తుంది.



అమ్మవారి సన్నిధిలో డిప్యూటీ మేయర్ పూజలు

నవతెలంగాణ-ఓయూ



శ్రీదేవి సంతోషిమాత జయంతి సందర్భంగా సికింద్రాబాద్ లోని జైసంతోషిమాత దేవాలయంలో అమ్మవారికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వ హించిన డిప్యూటీ మేయర్ దంపతులు మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిప్యూటీ మేయర్ దంపతులను సంతోషిమాత దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. సంతోషి మత జయంతి సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గణపతి హెూామం అన్నదానం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.అనంతనం లక్ష్మినగర్‌లోని సంతోషి మత ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి ఎక్స్ కో ఆప్షన్ నెంబర్ నరసింహ ముదిరాజ్, కంటోన్మెంట్ బోర్డ్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అందరూ సహకారం అందించాలి

నూతనంగా డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కొండా నాగేశ్వర్

నవతెలంగాణ-ఓయూ



అతి ప్రాచీన యూనివర్సిటీగా, చరిత్ర పుటలలో ఘనతకెక్కిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రఖ్యాతిని పటిష్టమైన సివిల్ సర్వీసెస్ శిక్షణ ద్వారా మరింత పదును పెడతానని నూతనంగా డైరె క్టర్ బాధ్యతలు తీసుకున్న ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ కొండా నాగేశ్వర్ అన్నారు. గురువారం బాధ్యతలు తీసుకున్న అనంతరం సివిల్ సర్వీసెస్ శిక్షణ కోసం అన్ని రంగాల అన్ని వర్గాల నిష్ణాతునుల సేవలు అనివార్యమని, వాటి సమకూర్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ప్రముఖులు తెలుగు హెడ్ ప్రొ. కాశీం, ప్రొ. అప్పారావు, ప్రొ. రాములు, ప్రొ. మురళీ కృష్ణ, ప్రొ. మంగు నాయక్, ఎస్ఎఫ్ఐ రవి నాయక్, రియాజ్, పరుశురాం, సుమంత్ విద్యార్థి సంఘాల నేతలు, ప్రజాసంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

సోదరభావానికి ప్రతీక రక్షాబంధన్



సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్

నవతెలంగాణ-బేగంపేట

సోదరభావానికి ప్రతీకరక్షాబంధన్ అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా గురువారం వెస్ట్ మారెడ్‌పల్లిలోని తన నివాసానికి మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి మంత్రి చేతికి రాఖీలు కట్టారు. అమీర్‌పేట మాజీ కార్పొరేటర్‌తో పాటు బన్సీలాల్‌పేట, అమీర్‌పేట, సనత్ నగర్, బేగంపేట, మొండా మార్కెట్ తదితర ప్రాంతాల నుండి హిందూ, ముస్లీం మహిళలు మంత్రికి రాఖీలు కట్టి స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో కూడా మంత్రికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

నిమ్స్ ప్రకృతి వైద్యంపై రెసిడెంట్స్ డాక్టర్స్ అక్షేపన

నవతెలంగాణ-బంజారాహిల్స్


RESIDENT DOCTORS ASSOCIATION
PRESS RELEASE
President
Vice President
General Secretary

ప్రకృతి వైద్యం మంచిదే కానీ రోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ఉం టుందని, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు నిమ్స్ రెసిడెంట్స్ డాక్టర్స్ అసోసి యేషన్ సభ్యులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పకృతి వైద్యం మంచిదే అయినప్పటికీ ఆధునిక వైద్యంపై అనేక పరిశోధనలు చేసి, పలు అరుదైన శస్త్ర చికిత్సలు చేసిన ఘనత నిమ్స్ ఆస్పత్రికి ఉందని, అలాంటి వైద్యుల అభిప్రా యాన్ని పరిగణలోకి తీసుకోకుండా పకృతి వైద్యం ఏర్పాటు చేయడం ఒక రకంగా ఇక్కడి వైద్యులను అవమానించడమేననీ వారు తీవ్ర ఆవేదన వ్యక్తపరి చారు. ఈ విధానాన్ని ఖండిస్తున్నామని బహిరంగంగానే అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలపాలని ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.







నవతెలంగాణ-బంజారాహిల్స్



సోదరభావానికి ప్రతీక రక్షాబంధన్ పలువురు మహిళలు తెలిపారు. గురువారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని కార్యకర్తలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయరెడ్డి రాఖీ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. బంజారా హిల్స్‌లోని మేయర్ నివాసంలో ఆయన తమ్ముళ్లు వెంకట్, విప్లవ కుమారులకు గద్వాల్ విజయలక్ష్మి, రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలి యజేశారు. అదే విధంగా రాష్ట్ర పలువురు రాజకీయ నేతలకు మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్‌కు, జూబ్లీహిల్స్‌లోని ములుగు ఎమ్మెల్యే సీతక్క తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికు, ఖైరతాబాద్ నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు పల్లవి గోవర్ధన్ రాజుకు నియోజకవర్గంలోని మహిళలు రాఖీ కట్టారు, జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్‌కు డివిజన్ పరిధిలోని మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాసంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు ఆయన సోదరీమణి శ్రీదేవి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ రాఖీ కట్టారు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి నియోజకవర్గంలోని మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.









క్రిశాంక్ నివాసంలో రాఖీల సందడి



నవతెలంగాణ-కంటోన్మెంట్

రాఖీ పండుగ పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిశాంక్ నివాసానికి రాఖీ కట్టడానికి గురు వారం భారీ సంఖ్యలో మహిళలు యువతులు తరలి వెళ్లారు. కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన 200 మంది యువతులు, మహిళలు క్రిశాంక్ రాఖీలు కట్టి, శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిశాంక్ మాట్లాడుతూ సోదరీమణులు, సోదరులందరూ ప్రతీ ఒక్క పనిలో విజయం సాధించాలని, వారు ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరుకుంటూ, అక్కాచెల్లెళ్ళకు క్రిశాంక్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీ టికెట్లు కేటాయించిన తర్వాత కొన్ని రోజులు క్రిశాంక్ నియోజకవర్గానికి దూరంగా ఉన్న రాఖీల పండుగ సందర్భంగా మహిళలు యువతులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఉత్సా హంగా కార్యక్రమంలో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు చెప్పారు.

మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

యూసుఫ్ గూడా బస్తీ చౌరస్తాలో గ్యాస్ సిలిండర్‌పై 200 తగ్గించినందుకు మోడీ చిత్రపటానికి బీజేపీ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. గురువారం బీజేపీ నాయకులు గౌతమ్ రావు జూటూరి కీర్తి రెడ్డి డాక్టర్ పద్మా వీరపనేని లంకల దీపక్‌రెడ్డి, మహిళా నేతలు పాల్గొన్నారు.

9,10 తేదీల్లో 'కామధేను నాలుగో ఎడిషన్ ఎస్టేట్స్ గోనాట్ షో ప్రారంభం

నవతెలంగాణ-బంజారాహిల్స్



ప్రతి అవకాశన్ని ఏలా చేజిక్కించుకోలో బీఎన్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టాక్‌షోలో వక్తలు అబిప్రాయన్ని వ్యక్తపరిచారు. బంజారాహిల్స్‌పార్క్ హయత్‌లో గురువారం చిన్నమధ్య తరహా పారిశ్రామికవేత్తల కోసం 'సెలబ్రేటింగ్ ఎంట్రప్రెన్యూర్ షిప్, దిజాయ్‌రైడ్ ఆఫ్ రోలర్ కోస్టర్' అనే టాక్ షోను బీఎన్ఐ (బిజి నెస్ నెట్‌వర్క్ ఇంటర్నేషనల్) నిర్వహించారు. ఈషోకి మోడరేటర్‌గా ఎంఎస్ఎంఈ ప్రమోషనల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మెన్, అలంకృత రిసార్ట్, కన్వెన్షన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆదిత్య దీనదయాళ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా బీఎన్ఐ హైద రాబాదు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లా డుతూ బీఎన్ఐ అనేది ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాపార రిఫరల్ సంస్థ అని, బీఎన్ఐ ఆధ్వర్యంలో ప్రతిష్మాత్మక 'కామధేను ఎస్టేట్స్ బీఎన్ఐ గోనాట్ 2023' నాలుగో ఎడిషన్ ఈ నెల 9,10వ తేదీల్లో హైటెక్స్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఈవెంట్ ఔత్సాహిక చిన్న, మధ్య తరహా వ్యాపారులు తమ వ్యాపారాన్ని పెంచుకోవడానికి, జాతీయ స్థాయికి వెళ్లడానికి ఒక అవకాశం దీన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ టాక్ షోలో పవర్ ప్యాక్డ్ ప్యానల్ సభ్యులు నీ మాన్ వ్యవస్థాపకుడు అమర్ ప్రీత్ సింగ్, సెంట్రల్ హెడ్ ఇన్ఫోసిస్ (హైదరాబాద్ సెజ్) మనీషాసబూ, టీహబ్ (రిటైర్డ్.), చీఫ్ డెలివరీ ఆఫీసర్ డబ్ల్యుజీ సీడీఆర్ ఏ అనిష్, బీఎన్ఐ హైదరా బాదు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా, వేణు గోపాలరావు తమ అనుభవాలను పంచుకొని కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్టు

రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



బోరబండలో గంజాయి ప్యాకెట్లు సరఫరా చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన బోరబండ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. బోరబండ ప్రాంతంలోని ఇందిరానగర్‌లో నివాసముండే పాత నేరస్తుడు మహమ్మద్ అజ్మత్ బాబా బుధవారం రాత్రి తన ఇంటి వద్ద గంజాయి సరఫరా చేస్తున్నడన సమాచారంతో బోరబండ ఎస్సై మనోజ్ కుమార్, వేస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ ఎస్సై రంజిత్ కుమార్, సిబ్బంది కలిసి అతనిని పట్టుకున్నారు. అతని వద్ద ప్యాకెట్లలో ఉన్న గంజాయి 840 గ్రాములు స్వాధీనం చేసుకు న్నారు. అనంతరం అరెస్టు చేసి, ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు కోర్టులో హాజరు పర్చారు. కోర్టు అతనికి రిమాండ్ విధించింది. అనంతరం సంచలగూడ జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. బోరబండ ప్రాంతంలో ఎవరైనా గంజాయి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని బోరబండ పోలీస్ స్టేషన్ సీఐ కామల్ల రవికుమార్ తెలియజేశారు.

మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటా : మర్రి ఆదిత్య



నవతెలంగాణ-బేగంపేట

రక్షా బంధన్ సంద ర్భంగా సిటీలైట్‌గల్లిలో త్రి కాల మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో రాంగోపాల్‌పేట్ డివిజన్‌కు చెందిన పలు వురు అక్కా, చెల్లెమ్మలు మర్రి ఆదిత్యకు రాఖీ కట్టి శుభా కాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆదిత్య వారికి స్వీట్ బాక్సులు, బహుమతులు అందజేసి, మీకు ఎల్ల ప్పుడూ అండగా ఉంటానని, నైపుణ్య శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పి స్తానని భరోసానిచ్చారు. త్రికాల మనోజ్ కుమార్, చక్రంప్రభాస్, చందు, సంజయ్, ప్రనట్, కార్తిక్, కిరణ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



రక్షాబంధన్ సందర్భంగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయకు రాంగోపాల్ పేట్ డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.
నవతెలంగాణ-బేగంపేట



పట్టణ పరిధిలో రక్షాబంధన్ పండుగ ఘనంగా జరిగాయని బీజేపీ నగరకార్యవర్గ సభ్యులు డా.వై.రాజ్‌కుమార్ అన్నారు.
నవతెలంగాణ-హైదరాబాద్

ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఓయూ



రాష్ట్రంలో ఆటో మీటర్ ఛార్జ్ పెంచాలని,10వ నంబర్‌పై ఆటోలకు పార్కింగ్ స్థలం కేటాయించాలని, ఆటో యూనియన్(ఏఐటీయూసీ) హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కొమరెల్లి బాబు అన్నారు. రవాణా రంగంలో అతిపెద్దదైన ఆటో యూనియన్ డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు అనుగుణంగా ఆటో మీటర్‌చార్జీలు పెంచాలని ఆటో యూనియన్ (ఏఐటీయూసీ)హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కొమరెల్లి బాబు డిమాండ్ చేశారు. గురువారం ఆటో డ్రైవర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓలా, ఉబర్ సంస్థలు రావడం వల్ల ఆటో డ్రైవర్లు ఆటోలు నడవక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే ఓలా, ఉబర్‌ను హైదరాబాదులో నిషేధించాలని, అదేవిధంగా డ్రైవర్ల సమస్యలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పదవ నంబర్ ప్లాట్‌పై ఆటోలకు పార్కింగ్ స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున హైదరాబాద్ మహానగరాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు.10వ నంబర్ ప్లాట్‌ఫామ్ నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. గౌరవాధ్యక్షులుగా: ఏం.రవి, అధ్యక్షులుగా:ఆంజనేయగౌడ్, కార్యదర్శి శివ , శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా : ఆలీబాబు,శివ, కోశాధికారిగా వీరస్వామిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు రాములు, లక్ష్మణ్, అంజి, యూనియన్ నాయకులు వెంకటేష్, సతీష్, శ్రీనివాసులు, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సేవలను విస్తరిస్తున్న మాస్టర్ క్యాపిటల్ సర్వీసెస్

నవతెలంగాణ-బేగంపేట

నవతెలంగాణ-బేగంపేట్



ఆర్థిక సంవత్సరం 2023-24 లో మాస్టర్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్, ఒక ప్రముఖ బ్రోకింగ్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ వేదిక, దక్షిణ భారత దేశంలో తమ సేవలను మ రింత విస్తృత పరచుటకు సిబ్బంది శక్తిని రెట్టింపు చేస్తు న్నట్లు మాస్టర్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హర్జీత్ సింగ్ అరోరా తెలిపారు. గురువారం అమీర్‌పేట్‌లో ఆయన మాట్లాడుతూ ఈ విస్త రణలో భాగంగానే, తమ హైదరాబాద్ కేంద్రము నకు అదనంగా ప్రాంతీయ ఖాతాదారులకు పటి ష్టమైన సేవలను అందిం చుటకు బెంగు ళూరు చెన్నై నగరాలలో తమ ప్రాంతీయ కార్యాలయాలను ప్రారంభించినది. 38 సంవత్సరాలుగా పెట్టుబడిదారులకు, కార్పోరేట్లకు ఆర్థిక ఉత్పత్తులు సేవలు సమగ్రంగా అందిస్తున్న సంస్థ మాస్టర్ ట్రస్టు,నియామకాల ప్రక్రియలో భాగంగా, 150 మంది నిపుణులైన అత్యుత్తమ ప్రతిభను కనపరిచే సిబ్బందిని తమ బెంగుళూరు, చెన్నై హైదరాబాద్ ఆఫీసులలో నియమించనున్నట్లు వారు తెలిపారు.

సంతోషిమాత ఆలయంలో పూజలు

నవతెలంగాణ-కంటోన్మెంట్



సంతోషిమాత అమ్మవారి జన్మదినాన్ని పరిష్కరించుకుని గురువారం టికెట్ సంతోషిమాత ఆలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, హెూమాలు చేశారు. కార్యక్రమానికి కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ కేంద్రమంత్రి సర్వేసత్యనారాయణ తదితర ప్రముఖులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అతిథిలకు ఆలయ ప్రతినిధి వెంకటేష్ ప్రత్యేక ఆశీర్వాదములు అందజేసి సన్మానించారు.



రాఖీ పండుగ పురస్కరించుకొని మల్కాజగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మర్రిరాజశేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మహిళలు రాజశేఖర్‌రెడ్డికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.
నవతెలంగాణ కంటోన్మెంట్

'సర్వే'కు రాఖీలు కట్టిన కార్యకర్తలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

రాఖీ పండుగ పురస్కరించుకొని గురువారం నాడు కంటోన్మెంట్‌కి చెందిన మహిళా కార్యకర్తలు మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ నివాసంలో మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు

అనాథలు, నిరాశ్రయుల మధ్యలో రక్షాబంధన్ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

పండుగ అంటేనే కుటుంబంలో జరుపుకునే వేడుక. మరి రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌ల మీద జీవనం సాగిస్తున్న నిరాశ్రయులు, అనాథలకు పండుగ వేడుకలు జరుపుకునే అవకాశమే ఉండదు. అలాంటి నిరాశ్రయులు, అనాథలను గుర్తించి రాఖీలు కట్టి, ఆహారం, బట్టలు అందించారు స్కై ఫౌండేషన్ సభ్యులు. ఈ సందర్భంగా అనాథలు, నిరాశ్రయులు స్కై ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని. ఓ, సభ్యులు శిరీష, అఖిల్, ఇఫ్రాన్, హరీష్ కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



అనాథలకు రాఖీలు కట్టి అన్నదానం నిర్వహిస్తున్న స్కై ఫౌండేషన్ సభ్యులు

నెరవేరనున్న పేదల 'డబుల్' ఇండ్ల కల

- పేదలు గౌరవంగా జీవించేలా ప్రభుత్వం రూపొందించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు
- ఈ నెల 2న జీహెచ్ఎంసీ పరిధిలో 11,700 లబ్దిదారులకు ఇండ్లు పంపిణీ
- పలు ప్రాంతాల్లో లబ్దిదారులకు ఇండ్లను పంపిణీ చేయనున్న మంత్రులు, మేయర్, డిప్యూటీ స్పీకర్
- 9 లోకేషన్లలో పంపిణీ కార్యక్రమం



నవతెలంగాణ-సిటీబ్యూరో

పేదలు గౌరవంగా జీవించేలా రూపొందించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల కల నెరవేరనుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలో భాగంగా నిర్మాణం అయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను సెప్టెంబర్ 2న లబ్దిదారులకు అందించనున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 24 నియోజకవర్గాల్లో సెప్టెంబర్ 2వ తేదీన 11,700 మంది లబ్దిదా రులకు డిగ్నిటీ డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఒక్కొక్క నియోజకవర్గంలో 500 చొప్పున లబ్దిదారులను ఎంపిక చేశారు. సెప్టెంబర్ 2వ తేదీన జిహెచ్ఎంసి పరిధిలో 9 లోకేషన్లలో రాష్ట్ర మంత్రులు, మేయర్, డిప్యూటీ స్పీకర్ ఆయా నియోజకవర్గంలో ఎంపిక చేసిన 11,700 మందికి డబుల్ బెడ్ రూం ఇండ్ల డిగ్నిటీ కాలనీ లాటరీ ద్వారా కేటాయింపు చేస్తారు.

రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బహదూర్ పల్లి లో జరిగే పంపిణీ కార్యక్రమంలో గాజుల రామారం, బహదూర్ పల్లి, డి-పోచంపల్లి మొత్తం 1700 గృహాలు లబ్దిదారులకు పంపిణీ చేస్తారు. అందులో గాజులరామారంలో నిర్మించిన 144 ఇండ్లను, బహదూర్ పల్లి లో నిర్మించిన 356 గృహాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో మొత్తం 500 మందికి పంపిణీ చేస్తారు. డి-పోచంపల్లి లో నిర్మించిన 1200 గృహాలు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన 200 మంది లబ్దిదారులకు, సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన 500 మందికి, కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన 500 మందికి మొత్తం 1700 మంది లబ్దిదారులకు పంపిణీ చేస్తారు.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి: మంఖాల్-1 లోకేషన్ లో నిర్మించిన 2230 లబ్దిదారులకు గృహాలను పంపిణీ చేస్తారు. అందులో మాంఖాల్-1 లో నిర్మించిన 500 గృహాలను మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన లబ్ది దారులకు పంపిణీ చేస్తారు. మాంఖాల్-2 లో నిర్మించిన 1730 గృహాలను మలక్ పేట్ నియోజకవర్గానికి చెందిన 50 మంది లబ్దిదారులకు, యాకత్ పుర నియోజక వర్గానికి చెందిన 500 మంది లబ్దిదారులు, చాంద్రాయణగుట్ట నియోజకవర్గానికి చెందిన 230 మంది లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు.

రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ: చాంద్రాయణగుట్ట నియోజకవర్గానికి చెందిన బండ్లగూడ సర్వే నెం.82, 83/పి లోకేషన్లలో, బహదూర్ పుర నియోజకవర్గం పరిధిలోని ఫారూక్ నగర్ లోకేషన్ లో నిర్మించిన 770 గృహాలు ఎంపిక చేసిన లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. బండ్లగూడలో నిర్మించిన 270 గృహాలను చాంద్రాయణగుట్ట నియోజకవర్గానికి చెందిన వారికి పంపిణీ చేస్తారు. ఫారూక్ నగర్‌లో నిర్మించిన 500 గృహాలను బహదూర్ పుర నియోజకవర్గానికి చెందిన లబ్దిదారులకు పంపిణీ చేస్తారు.

రాష్ట్ర భూగర్భ గనులు, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పి.మహేం దర్ రెడ్డి: రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నార్సింగి, బైరాగి గూడ-2 లోకేషన్లలో నిర్మించిన 356 ఇండ్లను నార్సింగి సర్వే నెం.117 లోకేషన్‌లో 356 గృహాలను పంపిణీ చేస్తారు. అందులో నార్సింగి సర్వే నెం.117 లో నిర్మించిన 196 గృహాలు, బైరాగి గూడ-2 లో నిర్మించిన 160 గృహాలు మొత్తం 356 మంది లబ్దిదారులకు పంపిణీ చేస్తారు.

రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నల్లగండ్ల సర్వే నెం.125 లోకేషన్ లో సాయి నగర్ హఫీజ్ పేట్ నల్లగండ్ల కాలనీకి సంబంధించిన 344 గృహాలు అందులో నల్లగండ్ల సర్వే నెం. 125 కాలనీకి చెందిన 216, సాయినగర్ హఫీజ్ పేట్ కు చెందిన 168 గృహాలు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు.

ఆర్థిక, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీశ్‌రావు: పటాన్ చెరు నియోజకవర్గంలోని కొల్లూర్-1 లోకేషన్ లో 3,300 మంది లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. అందులో కొల్లూరు-1 కాలనీకి చెందిన 1500 గృహాలు ఖైరతాబాద్ నియోజకవర్గం 200, జూబ్లీహిల్స్ 500, శేరిలింగంపల్లి 156, రాజేంద్రనగర్ 144, పటాన్ చెరు 500 గృహాలు, అమీన్ పూర్-2 లో నిర్మించిన 1800 గృహాలను గోషామహల్ కు 500, నాంపల్లి 500, కార్వాన్ 500, ఖైరతాబాద్ 300 గృహాలు లబ్దిదారులకు పంపిణీ చేస్తారు.

కార్మిక, ఉపాధి కల్పన, ఫ్యాక్టరీల శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి: మేడ్చల్ నియోజకవర్గంలోని అహ్మద్ గూడ లోకేషన్ 1500 మంది లబ్దిదారులకు పంపిణీ చేస్తారు. అందులో మల్కాజ్ గిరి 500, ముషీరాబాద్ 500, సికింద్రాబాద్ 500 మంది లబ్దిదారులకు అందజేస్తారు.

జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి: ఉప్పల్ నియోజకవర్గంలోని శ్రీనగర్ కాలనీ లోకేషన్‌లో 500 గృహాలను లబ్దిదారులకు అందజేస్తారు. శ్రీనగర్ కాలనీ సర్వే నెం.710/పి లోకేషన్‌లో నిర్మించిన 500 గృహాలను ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన లబ్దిదారులకు అందజేస్తారు.

రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావు: మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రతాప్ సింగారం లోకేషన్‌లో 1000 గృహాలను ఎల్బీనగర్ నియోజకవర్గానికి 500, అంబర్ పేట్ నియోజకవర్గంలో 500 మంది లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు.

రక్తబంధం విలువ తెలిపేదే రక్షాబంధన్



- ఆడపడుచులకు, అక్క, చెల్లెలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు
- అందెల శ్రీరాములు యాదవ్

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రక్త సంబంధాల విలువలను తెలిపేదే రక్షాబంధన్ అని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. గురువారం రాఖీ పండుగ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న పలు కాలనీలు, డివిజన్ల నుంచి మహిళలు, విద్యార్థినులు తరలి వచ్చి శ్రీరాములు యాదవ్‌కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదమ్ముల, అక్కచెల్లెళ్ల అనురాగానికి ప్రతి రూపమే రక్షాబంధన్ అన్నారు. అనంతరం అందరికీ శుభాశీస్సులు తెలిపారు. ఈ

ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

నగరంలో గురువారం రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. అక్కలు, చెల్లెళ్లు వారి సోదరులకు ప్రేమతో రాఖీలు కట్టారు. స్వీట్ దుకాణాలు, రాఖీ దుకాణాల వద్ద రద్దీ కనిపించింది. అందుకు ప్రతిగా సోదరులు నూతన వస్త్రాలు, బహుమతులను వారికి కానుకగా అందజేశారు. రాఖీ పండుగతో అన్న చెల్లెళ్లు, అక్క తమ్ముళ్ల మధ్య ఆత్మీయ అనుబంధాలు వెల్లివిరిసాయి



నిమ్స్ ఆస్పత్రిలో మంత్రి హరీశ్‌రావుకు పలువురు నర్సులు గురువారం రాఖీ పండుగ సందర్భంగా రాఖీ కట్టారు.







IN THE COURT OF THE HON'BLE I st ADDITIONAL DISTRICT JUDGE AT BHONGIR
I.A.No. OF 2023
IN
O.S.No.107 OF 2019

BETWEEN:
MR.B.R. Tuljaram Yadav ...Petitioner/Plaintiff
And
Mrs Upma Yadav & others ...Respondents 1 to 10/ Defendants 1 to 10

NOTICE

To,
09.Mrs. B.R.Basanth Kumar Yadav, S/o. Late B.G. Rukman Lal Yadav, Aged about 69 years, occ. Business, R/o.Plot # 53 VK Enclave, Behind Indus School, Shivaji Nagar, Sanikpuri, Secunderabad, Telangana -500094.
10.Vijay Yadav, S/o. Late B.G. Rukman Lal Yadav,Aged about 67 years, Occ. House Wife, R/o.H.No. 292 (New # 7-03-350), Trimulgherry, Secunderabad, Telangana-500015

Sirs/Smt., Please take notice that above suit is filed for Partition and Separate Possession etc., and you were arrayed as Respondents/ Defendants No. 09 and 10 in the above suit proceedings and the matter is posted for your appearance on 13.09.2023. Therefore, you are hereby called upon to appear before the above Hon'ble court on 13.09.2023 at 10-30 A.M either in person or through your counsel or else matter will be heard in your absence.

// BY ORDER OF HON'BLE PRL DISTRICT COURT BHONGIR //
LAKKARAJU PADMA RAO,
Advocates,BHONGIR.
Cell: 9948817562.

IN THE COURT OF THE MACT CUM XXVI ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT, AT HYDERABAD
O.P.No. 1048 OF 2023

BETWEEN :
Bandrola Srinu. ...Petitioner.
AND
Anagani Bapu Rao and others ...Respondents

To,
Boya Laxman S/o Boya Prabhakar, aged major, Occ: Driver of Hired TSRTC bus bearing No.TS-08-UB-5427, R/o:H.No.13-3-1050/20, Navodaya Colony, Asifnagar, Karwan Sahu, Hyd, Telangana State -500 006. ...Respondent No.3.

Please take notice that the Petitioner has filed the above O.P. for claiming compensation for the injuries sustained by the petitioner in a road accident which was occurred on 03-04-2023 at about 12:10 hours at near Chegoor X road, Kothur side in the limits of P.S.Kothur. The said O.P. is posted to 26-09-2023 at 10.30 AM for your appearance and counter. Kindly make it convenient to be present on the said date before this Hon'ble Court by 10.30 AM in person or through your counsel, failing which the matter will be decided on your obsence.

Hence this notice.
BY ORDER OF THE COURT
M.Vijay Reddy
ADVOCATE
2-2-647/A/58, Saibabanagar, IShivam Road, Bagh Amberpet, Hyderabad
Ph: 7673904549, 9330489999

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
OS NO 269 OF 2021

BETWEEN:
B. Venugopal ...Plaintiff.
AND
S. Anand Rao & others ...Defendants.

To,
1. P. Nagaraju S/o Sri Venkata Raju, aged about 44 years, OCC: Business R/o G2, Neelima homes, 97, Jayanagar, Aruna Society, Kukatpally, Hyderabad (D3).
2. B. Jagadish S/o late B. Krishna Murthy, aged about 34 years, OCC: Business R/o MIG-255, Rajiv Housing Board Colony, Kukatpally, Hyderabad (D4).

Sir,
Take notice that, the Petitioners filed the above IA to restrain you and others from alienating petition properties, the same is posted to 05-09-2023 for your appearance with objection if any. Therefore make it convenient to be present on 05-05-2023 at 10.30 A.M, before the Hon'ble court, failing which the matter will be decided in your absence (Exparte against you), Hence this notice.

(BY ORDER OF THE COURT)
M. VENKATAIAH
Advocate,
3-50, Old R.C, Puram (T&M), SangaReddy Dist.
Cell: 9912277082.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT MAHESHWARAM
O.S.No. 65 of 2022

Between:
N.Suvarna ...PLAINTIFF
A N D
Pachala Shashidhar & others ...DEFENDANTS

To,
6) Prabhakar S/o.not known to plaintiff, Age 46 years, Occ:Business, R/o.H.No.5-138,C/o.Rajeshwari Rice Mills, Kongara Ravirala Village, Maheshwaram Mandal, Ranga Reddy District.

Sir,
Whereas the plaintiff filed the above case against defendants for rendition of accounts, dissolution of firm and final decree for allotment of movable and immovable properties, in respect of schedule A & B property i.e., agriculture dry land bearing Sy.No.263, admeasuring Ac.1-17 gts., and Sy.No.265, admeasuring Ac.1-11 gts., totally admeasuring Ac.2-28 gts., situated at Kongarakhurd A Village, under Grampanchayath of Kongara Ravirala Village, Maheshwram Mandal, Ranga Reddy District and the existing on or occupying an extent of 1850 Sq.Yards together with plan and following machinery 1) 20 HP Motors-2, 2) 5 HP Motors-4, 3) 3 HP motors-4, 4) Rubber cellar, 5) Elivetors, 6) Jalleda and 7) Whightner in Sy.No.263 and 265, situated at Kongarakhurd A Village, under Grampanchayath of Kongara Ravirala Vilalge, Maheshwram Mandal, Ranga Reddy District the same is posted to 25-09-2023.

The above case posted to 25-09-2023 for your appearance in the court at 10-30 A.M. If you fail to attend the court on that day the matter will be heard and decided in your absence.

(BY ORDER OF THE COURT)
B.Vijaya simha Reddy
Advocates
Plot o.175, Mithila Nagar, RCI road, Jillelaguda, Hyd-97.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE :: CITY CIVIL COURT AT HYDERABAD
OS. No. 3828 OF 2023

Between:-
Khizer Samdani Yamin .... Plaintiff
AND
The Tahsildar and others ...Defendants
To
Whom SoEver It May Concern .... Defendants

Take notice that the OS No. 3828 OF 2023 is filed against you and the same is posted on 08-09-2023 for your appearance if any, that if you failed to appear before the Hon'ble Court on the above said date at 10:30 am in that case you will be se ex-parte and the matter will be decided as per Law.

//BY ORDER OF THECOURT//
V.SIDDHARTH
Advocate
H.No:14-6-284,Chudi Bazar, Begum Bazar, Hyderabad.
Cell: 8019811782

IN THE COURT OF THE HON'BLE PRL. RENT CONTROLLER, C.S.C.C. AT: HYDERABAD.
RC.NO. 30 of 2017.

Between:
Sri Purshotham Das Soni S/o. Late. Sri. Suraj Karan Soni, R/o. H.No.4-7-290, Esamia Bazaar, Hyderabad Died per LR's
2. Mukundas Soni S/o. Late Sri Purshotham Das Soni A/a. 54 years, Occ: Business, R/o. 16-2-147/K/1, New Malakpet, Hyd.
3. Smt. Kamala Soni D/o. Sri Purshotham Das Soni A/s. 55 years, Occ: Housewife, R/o. 16-2-147/K/1, New Malakpet, Hyd.
4. Priyanka Mundhada W/o. Sri Bhushan, D/o. Late Ghanshyam Das Soni, R/o. Plot No.305, Flat no. 201, Vakratund Apts., Chilkali Layout, Near east RTO Office, Nagpur.
5. Kum Payal Soni D/o. Late Ghanshyam Das Soni, A/o. 27 years, Occ: Household, R/o. 16-2-147/K/1, New Malakpet, Hyderabad.
6. Smt Nirmala Phafat D/o. Late Sri Purshotham Das Soni, A/a. 56 years, Occ: Household, R/o. 4-5-587/3, Kutbiguda, Opp: Lane of Durga Diary Products, Hyd.
7. Smt. Meena Damani D/o. Late Sri Purshotham Das Soni A/a. 50 years, Occ: Household, R/o. Flat No.5, Indumati Apts., 2nd Floor, Opp: gokhale School, Shimpoli road, Mumbai. ...Petitioner No. 2 to 7
AND
Sri Laxmi Narayan Soni Died per Lr's ...Respondents

To,
1. Vishnu Kanth Soni S/o. Late Sri Laxmi Narayan Soni A/o. 39 years, Occ: Business,
2. Swetha Gilda D/o. Late Sri Laxmi Narayan Soni A/a. 35 years, Occ: Nil. Both Are Tenant of shop No. 21 & 25, in premises bearing No. 15-2-612, Situated at Maharaj Gunj, Hyd.

The above named Petitiner's filed the above petition for bringing the Lr's of Late Laxminarayan Soni in the place of Respondents and the above named Respondents are avoiding the service of Notices as such the Hon'ble court ordered for paper publication and the date is posted to 18/09/2023 at 10.30 am as such the Respondents may appear either in person or through pleader, otherwise the matter will be decide according to law.

//BY ORDER OF COURT//
M/S. MIRZA SULEMAN BAIG ADVOCATE AND ASSOCIATES
Shop No. 11, GROUND FLOOR , SAGAR PLAZA, ABIDS, HYD.
CELL: 9440732060

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT:HYDERABAD
O.S.No. 1443 of 2020

Between:
Canara Bank, R.K.Muth Branch, Hyderabad ...Plaintiff
And
Smt Y.Usha and another ...Defendant-2

To,
2.Sri Y.Karunakar S/o Govardhan, aged about 39 years, Occ: Employee, R/o H.No.1-9-213/1/C, Ram Nagar, Near Ashirwad Apartments, Hyderabad-500048. PH NO: 9885355369.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.5,14,976/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 12th September, 2023, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the 'suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N.Venugopala Rao
Advocate

డాక్యుమెంట్స్ పోయినవి

మేము ఇలపావనం సోదరులమైన అయినా వై వి శ్రీనివాస్ ఇల పావనం శ్రీధర్, వై వి శ్రీకర్ (ఇలపావనం యజ్ఞ నారాయణ శర్మగారి కుమారులము) మా వర్జినల్ సేల్ డీడ్ పేపర్ ను డాక్యుమెంట్ నెంబరు 2448 పోగొట్టుకున్నామని ఇందుమూలంగా తెలియజేయు చున్నాము. పత్రములను ఎవరైనా కనుక్కుంటే ప్రకటన వెలువడిన తేదీ నుండి 15 రోజులలోపు 9535174505 నెంబర్లు మమ్ములను సంప్రదించ మని మేము అభ్యర్థన తెలియజేయు చున్నాము.

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD.
O.S.No 3715 OF 2021

Between.
Canara Bank, Mehdipatnam Branch ....Plaintiff
AND
Sri. B Prakash Goud and another ....Defendant

To,
1.B.Prakash Goud S/o.Late.B. Eashwar Goud, Ft/o.H.No.13-6-437/A/49/B, Indiranagar, Khadir Bagh, Golkonda, Hyderabad-500008.
2. K.Bikshapathi S/o.B.Kishtaiah R/o.H.No.13-6-437/A/87/11, Indiranagar, Khadir Bagh, Golkonda, Hyderabad-500008.

The above Plaintiff herein filed the above suit for Recovery of Amount against the Defendants as the Defendants are avoiding to receive the court summons and as per the orders of the Hon'ble court the Plaintiff published the summons to appear before the above said Court.

The above case is posted on 01/09/2023 at 10.30 AM for your appearance before the Hon'ble VII Junior Coil Judge, City Civil Court, at Hyderabad. failing which the matter will be disposed off according to Law.

" BY THE ORDER OF THE COURT "
Sd/-
M/s.Mahesh Associates, N.Mahesh,C.R.Shivani, S,Nirmala Devi, Advocates,
5-33, Durganagar, Beside DSNR Bus stand,Dilsukhnagar, Hyderabad. Cell.No.9908462777.

PROCLAIMATION NOTICE
IN THE COURT OF THE HON'BLE XVII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS: AT: HYDERABAD
I.A.No. 474 OF 2023
IN
I.A.No. 346 OF 2019
IN
O.S.NO. 1023 OF 2010

BETWEEN:
1. Sri Jairam Jadhav (Died as per Lr's S.No 10 to 17)
2. Smt. Radha Jadhav D/o. late Piraji Jadhav, And W/o. Sri Babu Rao Suryavanshi, Aged about: 70 Years, Occ: Retd Govt. Employee, R/o/ B-740,NGO. Colony, Vanasthalipuram, Ranga Reddy District.
3. Smt. Kalavathi Jadhav D/o. Late Piraji Jadhav (Died Per Lrs)
4. Smt. Rohini Jadhav D/o. late Piraji Jadhav, And W/o. Sri Bhagawan Narayan Patwar, Aged about: 67 Years, Occ: Housewife, Resident of Post Dewhadi Gamdjo Ward, Indira Nagar, TumserRoad, T.Q. Tumer Distrcit, Bhandara-441912, Maharashtra.
5. Smt. Indira Kumari D/o. late Piraji Jadhav, And W/o. Sri Khalista Disouza, Aged about: 60 Years, Occ: Housewife, R/o. C/o. H.No. 1-1-21/51, Plot No.3, Road No.13, Rameshwara Nagar, Hydernagar, Hyderabad-500072.
6. Sri. M. Narayan Reddy S/o. M. Ram Reddy, S/o. M.Ram Reddy, Aged about: 70 Years, Occ: Retired Employee.
7. Sri M. Venu Gopal Reddy S/o. MK. Narayan Reddy, Aged about: 39 years, Occ: Pvt Employee,
8. Sri M. Ravindar Reddy S/o. M. Naryana Reddy, Aged about: 37 Years,
9. Smt. W. Preethi D/o. M. Narayan Reddy, And W/o. Sri W. Satish Kumar Aged about: 33 Years, Occ: Household. Plaintiffs 6 to 9 are all residing at Plot No.57, H.No. 1-1-21/65, Road No. 9, Ram Naresh Nagar, Hyderabad - 500072.
10. Smt. Nirmala Jadhav, W/o Late Jadhav, Aged about 74 Yrs, Occu: House wife, R/o. BEHIND Z.P. SCHOOL, VRUNDAVAN NAGAR, VTC:- SHIVAR, PO:- MIDC SHIVAR AKOLA, MAHARASHTRA - 444104.
11. Smt. Seema Ravindra kamlakar, W/o. Ravindrakamalakar, Aged about 49 Yrs, Occu: House wife, R/o 12-A SHIVDAYAL ANNEX, AMRAVATI ROAD, HINDUSTAN COLONY, PO:- UNIVERSITY CAMPUS, NAGPUR, MAHARASHTRA - 440033
12. Smt. Shah Vina Viralkumar W/o.Shah Viral Kumar Aged about 47 Yrs, Occu: House Wife, R/o 138, MAIN BAZAR, VYARA, GUJRAT - 394650
13. Miss Madhuri Jadhav D/o late Jadhav jairam, Aged about 46 Yrs, Occu: House Wife, R/o BEHIND Z.P. SCHOOL, VRUNDAVAN NAGAR, VTC:- SHIVAR, PO:- MIDC SHIVAR AKOLA, MAHARASHTRA - 444104
14. Smt. Uma Parag Joshi, W/o Parag Joshi, Aged about 45 yrs, Occu: House Wife, R/o HOUSE NO. 1476/25 NEW SHANKAR NAGAR ROAD, RAUT NAGAR, KHARBI, HUDKESHWAR B.K PIPLA NAGPUR, MAHARASHTRA - 440034
15. Smt. Paronigar Geeta Piyush, W/o Piyush Paronigar, Aged about 44Yrs, Occu: House wife, R/o C-303 PALAK RESIDENCY OPP. NILKANTH RESIDENCY, CROSS ROAD KOSAD, AMROLI, SURAT, GUJRAT - 394107
16. Miss. Triveni Jaiaram Jadhav, D/o late Jai Ram Jadhav, Aged about 42 Yrs, Occu: House wife, R/o BEHIND Z.P. SCHOOL, VRUNDAVAN NAGAR, VTC:- SHIVAR, PO:- MIDC SHIVAR AKOLA, MAHARASHTRA - 444104
17. Suvarn Kumar Jairam Jadhav, S/o late Jaiaram Jadhav, Aged about 39 Yrs, Occu: Private Job, R/o BEHIND Z.P. SCHOOL, VRUNDAVAN NAGAR, VTC:- SHIVAR, PO:- MIDC SHIVAR AKOLA, MAHARASHTRA - 444104.
18. Smt: Komal Sandeep Chokhni, W/o Sandeep Chokhni Datt, Aged about 35 years Occupatin House Wife, R/o Road Thologaonkalamb, Thaiogoan Yavathmal, Maharastra - 445401.
19. Smt: Ketki Suvarnkumar, W/ o Suvarnkumar Jadhav, Aged about 35 years, occ: Housewife, R/o. BEHIND Z.P. SCHOOL, VRUNDAVAN NAGAR, VTC:- SHIVAR, PO:- MIDC SHIVAR AKOLA, MAHARASHTRA - 444104
20. Smt. Pornima Prakash Malve, W/o. Sri Prakash Malve, Aged: 29 years, Occ: Housewife, R/o. KALA MARUTI ROAD, OLD CITY, NEAR KALA MARUTI MANDIR, AKOLA(RURAL), AKOLA, MAHARASHTRA 444002 ....Petitioners/ Plaintiffs

AND

1. Sri Niranjan Jadhav(Died), S/o. late Piraji Jashav, Aged about: 79 Years, Occ: Tailor,R/o. CIB Q. No. 792/C, Municipal H.No. 11-6-820,Red Hills, Nampallly, Hyderabad.
2. Sri Deepak Kumar Jadhav S/o. Late Piraji Jadhav, Aged about: 64 Years, Occ: Pvt, Employee, R/o. CIB Q. No. 792/C, Municipal H.No. 11-6-820,Red Hills, Nampallly, Hyderabad.
3. Sri. Rajkumar Jadhav S/o. Late Piraji Jadhav, Aged about: 62 , Occ: Self Employeed,R/o. Block No.3 Years 02, Gulmohar Apartments, Nampally, Hyderabad.
4. Sri D.P. Jadhav (Died), S/o. late Piraji Jadhav, Aged about: 88 Years, Occ: Retd. Asst. Commissioner of Police, R/o. Vasant Oscara, LBS Mumbai West, Mumbai - 400080.
5. Navaneetha D/o. Niranjan jadhav, Aged about: 34 Years, Occ: Household,R/o. C.I.B. Q.No. 792/C, Municipal,H.No. 11-6-820, Red Hills, Nampally,Hyderabad .... Respondents/Defendants.

SALE OF IMMOVABLE PROPERTY

Whereas in the above mentioned case the below mentioned property is brought for sale. The Public Auction is going to be held by T.Vishal Singh Advocate Commissioner [Cell.No. 9704541106] on 16-10-2023at the schedule of property at 2 :30 pm onwards, therefore whoever is interested in purchasing the property in public auction they can attend and participate in bid which is opened to one and all and as per the Rules.

SCHEDULE OF PROPERTY

All that the House i.e., CIB Quarter No. 792/C bearing No. 11-6-820 admeasuring to 52.62 Sq.Yards or equivalent to 49.848 Sq.meters, Situated at Red Hills, Nampally, Hyderabad bounded by: North : CIB Q.No. 793/C, MCH No. 11-6-821, South: CIB Q.No. 791/C, MCH No. 11-6-819, East: CIB Q.No. 786/C, MCH No. 11-6-723, West: Road

//BY THE ORDER OF THE HON'BLE COURT//
A.CHANDRA SHEKAR
V. SHASHI KANTH REDDY
Advocates & Associates,
#4-7-132/13, Maruthi Nagar,Attapur, R.R.Dist-500048
Cell :7013252543, 8125676232

టీఎన్జీవో నేతలకు రాఖీ కట్టిన మహిళా ఉద్యోగులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా మహిళా కార్యవర్గ సభ్యులు బి.జానకి, బి.సుజాత, జి.గీతాసింగ్ ఆధ్వర్యంలో గురువారం నాంపల్లి గృహకల్పలో రాఖీ పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళ ఉద్యోగులు జిల్లా అధ్యక్షులు సేవారత్న డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్), కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు ఉమర్ ఖాన్, ఏపీఆర్వో మహమ్మద్ అబ్దుల్ వహీద్, ముస్తఫా షరీఫ్‌లకు రాఖీ కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ జిల్లా మహిళా ఉద్యోగులకు దేవుడు అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతునికి ప్రార్థించారు.

అన్నా చెల్లెళ్ల ప్రేమానురాగాలకు సూచిక రాఖీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక ఈ రక్షా బంధన్ అని ప్రభుత్వ విప్ ఆరేకపూడి గాంధీ అన్నారు. గురువారం రాఖీ పండుగ సందర్భంగా, కార్పొరేటర్లు రోజా దేవి రంగరావు, మంజుల రఘునాథ్‌రెడ్డిలు ప్రభుత్వ విప్ ఆరేకపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా వారిద్దరికీ, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆత్మీయ ఆడపడచులందరికి రాఖీపర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

స్మశాన వాటికలో అన్ని వసతులు కల్పిస్తాం

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని స్మశానవాటికలో ప్రజలకు వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ముషీ రాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్ వాజు ఘుసుల్, ఖనముస్లిం స్మశాన వాటికలో బోర్‌వెల్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతిమ సంస్కా రాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సరైన వసతులు కల్పిస్తామని ఆయన అన్నారు. ప్రత్యేక స్నానపు గదులు నీటి సౌకర్యం, స్మశాన వాటిక సుం దరంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహ, స్థానిక కార్యదర్శి సురేందర్, మనోహర్‌సింగ్, జాంగిర్ భాయ్, ఖదీర్, అబ్బూ, యూనిస్, ఇస్మాయిల్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, గ్రేవీయర్డ్ ప్రెసెంట్ ప్రజెంట్ కమిల్‌సబ్ పాల్గొన్నారు.

హార్టికల్చర్ షో ప్రారంభం



- గ్రీనరీకి ప్రాధాన్యత ఇవ్వాలి: అగ్రికల్చర్ స్పెషల్ కమిషనర్
- గార్డెనింగ్ వర్క్‌ప్రెజర్ తగ్గిస్తుంది: ఆగ్రోస్ ఎండీ
- సెప్టెంబర్ 5వరకు నెక్లెస్‌రోడ్‌లో షో

నవతెలంగాణ-అంబర్‌పేట

గ్రీనరీకి ప్రాధాన్యత ఇస్తూ భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలని అగ్రికల్చర్ స్పెషల్ కమిషనర్ హనుమంతు గిండెగీ అన్నారు. గురువారం నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన 14వ గ్రాండ్ నర్సరీ మేళా ను ఆగ్రోస్ ఎండీ, అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ కే రాములుతో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పెషల్ కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ప్రభుత్వం హరితహారం చేపట్టడం ద్వారా రాష్ట్రంలో గ్రీన్ కవర్ గణనీయంగా పెరిగిందని తెలిపారు. ప్రభుత్వం అడవులను పునరుజ్జీవం చేసిందని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో లభించే అనేక రకాల మొక్కలు ఒకే చోట లభించే విధంగా ఆల్ ఇండియా హార్టీకల్చర్ పేరుతో గ్రాండ్ నర్సరీ మేళాను ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు. ఆగ్రోస్ ఎండీ రాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని నగరా ల్లోని నర్సరీల్లో పెరిగిన మొక్కలను అం దుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రజ ల ఇష్టాలకు అనుగుణంగా కిచెన్ గార్డెన్, వర్టికల్ గార్డెన్, టెర్రస్ గార్డెన్‌ను హ్యాబీగా చేసుకుంటే ఆక్సీజన్‌తో పాటు వర్క్ ప్రెజర్ తగ్గి మానసిక ఉత్సాహాన్ని పొందగలుగు తామని అన్నారు. నేడు మొక్కలను నాటడం భవిష్యత్ తరాలకు మేలు చేసిన వారం అవుతామని చెప్పారు. మొక్కల పెంపకాన్ని ఉద్యమంగా చేపట్టాలని సూచించారు.

సెప్టెంబరు 5 వరకు నర్సరీ మేళా.. మేళా ఇంచార్జీ ఖాలీద్ అహ్మద్ మాట్లాడుతూ సెప్టెంబరు 5 వరకు ఉదయం 9గంటల నుంచి రాత్రి 9గంటల వరకు గ్రాండ్ నర్సరీ మేళా జరుగుతుందని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి 150కి పైగా స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్టాల్స్‌లో అరుదైన మొక్కలు, విత్తనాలు, ఎరువులు, పరికరాలు ప్రదర్శన, విక్రయాలు జరుగుతాయన్నారు. పూలు, పండ్లు, గార్డెనింగ్ లాంటి మొక్కలు అందుబాటులో ఉన్నాయని, అన్ని ఒకే చోట దొరుకుతాయన్నారు. నగర వాసులకు ఇదో మంచి అవకాశమని, హ్యాంగార్డెన్, టెర్రస్ గార్డెన్, వర్టికల్ గార్డెన్, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలనుకునే వారికి ఇదో మంచివేదిక అన్నారు. నర్సరీలతో మేలు జాతి మొక్కలు, అంటుకట్టిన మొక్కలు అందుబాటులోకి తెచ్చామని ఖాలీద్ అహ్మద్ వివరించారు.

ముషీరాబాద్‌లో డ్రయినేజీ వ్యవస్థను ఆధునికరిస్తాం

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్‌లో డ్రయినేజీ వ్యవస్థను ఆధునికరిస్తామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్ భరత్ సేవా సమాజ్, భరత్ నగర్ లో సేవరేష్ పైప్లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ పరిధిలోనూతన డ్రయినేజీ పైపులైన్‌ల వలన దీర్ఘకాలంగా ఉన్న డ్రయినేజీ సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుంన్నారు. నియోజకవర్గంలో డ్రైనేజీ వ్యవస్థను ఆధునికరిం చడానికి అత్యధిక నిధులు కేటాయించామని తెలిపారు. ఇప్పటికే పనులు జరుగుతున్నాయని త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ నర్సింగ్ ప్రసాద్, కార్యదర్శి ఆకుల అరుణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, శివాలయం చైర్మన్ శ్రీధర్ చారి, మహంకాళి దేవాలయం చైర్మన్ ఎయిర్టెల్ రాజు, లక్ష్మీ గణపతి దేవాలయం చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్,దీన్ దయాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జలమే మానవాళికి జీవనాధారం

- తాగునీటిని వృధా చేయవద్దు
- బేగంబజార్ జలమండలి మేనేజర్ బి.సందీప్ కుమార్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

జలమే మానవాళికి జీవనాధారం అని తాగునీటిని పొదుపుగావాడుకోవాలని బేగంబజార్ జలమండలి మేనేజర్ బి.సందీప్ కుమార్ అన్నారు. గురువారం అఫ్జల్ గంజ్‌లోని జలమండలి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలు మంచినీటిని వృధా చేయరాదని, నీటిని ఒడిసిపట్టి పొదుపుగా వాడడం, ఇంకుడు గుంతలను నిర్మించుకోవడం వంటిచేసుకోవాలని సూచించారు. పాఠశాలలలో పిల్లలకు నీటి విలువ గురించి తెలిసేలా ఉపాధ్యాయులు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని కోరారు. తాగునీటి సరఫరాపై నీటి ఆదాపై ఎప్పటిక ప్పుడు జల మండలి అధికారులు సిబ్బంది పర్యవేక్షణ ఉం టుందని, జలమండలి పరిధిలో ఎక్కడ మంచినీటి లీకేజీ లు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు.

'డబుల్' ఇండ్ల పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయాలి



కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈనెల 2వ తేదీన నిర్వహించనున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా విజయవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో ఆర్డీవోలు, తాసీల్దారులతో సమావేశయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి ఒక తాసిల్దారును నోడల్ ఆఫీసర్‌గా నియమించామని, వారంతా నియోజకవర్గ ఎమ్మెల్యేలతో మాట్లాడి 500 మంది లబ్ధిదారులను పంపిణీ జరిగే కౌంటర్‌కు ఉదయం 9 గంటల వరకు చేర్చాలన్నారు. జీహెచ్ఎంసీ అధికారులతో సమన్వయం చేసుకొని 20 నుంచి 22 బస్సులను ఏర్పాటు చేసి లబ్దిదారులను పంపిణీ కేంద్రాలకు చేర్చాలని చెప్పారు. మంత్రులు అయిదు లేక పది మందికి ఇండ్ల పట్టాలిస్తారని, మిగతా వారికి కౌంటర్లు ఏర్పాటు చేసి వాటి సంఖ్య చెప్పి.. అక్కడికి పంపించాలన్నారు. పంపిణీ దగ్గర ఎలాంటి తొక్కిసలాట జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రేపు సాయంత్రం వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ డీఆర్వో వెంకటాచారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రక్షక దళంతో ఘనంగా తక్షశిల రక్షాబంధన్ వేడుకలు



నవ తెలంగాణ-ఓయూ

లాలాపేట, శాంతినగర్‌లోని తక్షశిల పదవ తరగతి విద్యార్థినులు సికింద్రాబాదు ఆర్మీ ఆర్డినెన్సు కార్ప్స్ విభాగాధిపతి కమాండెంట్ బ్రిగ్ అజీత్ అశోక్ దేశ్ పాండే, కమాండింగ్ ఆఫీసర్ కల్నల్. ఎ. కె. భోస్లే, కెప్టెన్.అమర్నాథ్ ఇతర విభాగాధిపతులతో కలిసి, ప్రిన్సిపాల్ తను ప్రీత్ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భావోద్వేగాల మధ్య ఆనంద బాష్పాలతో రక్షాబంధన్ జరుపుకున్నా రు. తను ప్రీత్ కి,వైస్ ప్రిన్సిపాల్ .మహిపాల్ కి, ఉపాధ్యా యులకు, విద్యార్థినులకు ఆర్మీ అధికారి ఘనంగా స్వాగతం పలికారు. సాంప్రదాయ రీతిలో అధికారులకు, సైనికులకు విద్యార్థినులు రక్షలుకట్టారు. సైనికుల త్యాగాన్ని పొగుడు తూ దేశభక్తి గేయాలు, వారిని ఉద్దేశిస్తూ చెప్పిన కవితలు పద్యాలు ఆర్మీ విభాగాధి పతులను, సైనికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మోతి మహల్ ప్రాధాన్యతను అక్కడి అధికారి విద్యార్థి నులకు ఎంతో చక్కగా వివరించారు.అక్కడి అధికారులు పిల్లలతో కలిసి అనేక ఫోటోలు దిగడం గమనార్హం.ఆర్మీ ఆత్మీయ పలకరింపుల మధ్య అల్పాహారం తో కార్యక్రమం ఘనంగా ముగిసింది.

ఘనంగా రక్షాబంధన్ పండుగ





డాక్టర్ వై రాజ్ కుమార్

నవతెలంగాణ-హైదరాబాద్

చాంద్రాయణగుట్ట నియోజకవర్గం బార్కాస్‌డివిజన్‌లో రక్షాబంధన్ పండుగ ఘనంగా జరిగాయని బీజేపీ నగరకార్యవర్గ సభ్యులు డా.వై.రాజ్‌కుమార్ అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా చంద్రాయన్‌గుట్ట మహిళా కార్యకర్తలు, చాంద్రాయణగుట్ట మహిళా మోర్చా కన్వీనర్ వరలక్ష్మి ఇంటికి వచ్చి రాఖీ కట్టడం సంతోషం ఉందని ఆయన అన్నారు. అనంతరం వారందరికీ చీర లను బహుకరించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

గంగ జమున నాగరికతలో భాగమే రక్షాబంధన్





ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

"రక్షా బంధన్" పండుగ ఎల్లప్పుడూ మత సామరస్యం, బహుత్వ సమ్మిళిత సమాజం సందేశాన్ని పంపుతుందని, ఇది నిర్దిష్ట మతం తో ముడిపడి ఉండదని, మన దేశ గంగ జమున నాగరికతలో "రక్షా బంధన్" భాగమే అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. రాఖీ అనేది లౌకిక వాదం, ఐక్యత అనే దారంతో తయారు చేయబడిందని దృడంగా నమ్మి గొప్ప తత్వవేత్త, దేశభక్తుడు రవీంద్రనాథ్ ఠాగూర్ హిందూ-ముస్లిం ఐక్యతకు ప్రతీకగా రాఖీ కట్టే సంప్రదాయాన్ని ఉపయోగించారని ఆయన గుర్తు చేశారు. గురువారం హిమాయత్ నగర్, లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో శ్రావణ పూర్ణిమ రాఖీ పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సహనం, ప్రేమ, సామాజిక సంబంధాలు, మత సామరస్యం, సోదరభావాన్ని సజీవంగా ఉంచాలనే ఆకాంక్షతో హిందూ, ముస్లిం, క్రిస్టియన్, సిక్కు సోదరీమణులు డాక్టర్ దిడ్డి సుధాకర్ తో పాటు ఇతర ఆప్ నేతలకు రాఖీలు కట్టి, హారతులు ఇచ్చి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, నేతలు బోట్ల సాయిలు, ప్రవీణ్ యాదవ్, టి.రాకేష్ సింగ్, ఆఫసా, అర్షియాఖాన్, దేవిక తదితరులు పాల్గొన్నారు.

రెయిన్ హోమ్‌లో రాఖీ వేడుకలు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దారుషాఫా రెయినోబో హోమ్‌లో అనాధ పిల్లలకు రాఖీ పండుగ సందర్భంగా రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు, ఈ కార్యక్రమంలో సభ్యులు స్వాతి, లక్ష్మీ ప్రసన్న, దివ్య, దివ్యశ్రీ, చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ సుశీల్ కుమార్. సి.విజయ్ కుమార్, పాల్గొన్నారు

సోదర భావానికి ప్రతీక రక్షబంధన్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

రాఖీ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు వినోద్ కుమార్‌కు రాఖీ కట్టి మహిళలు ఆశీర్వదించారు. ఆయన మాట్లాడుతూ సోదర, సోదరి భావానికి పత్రిక రక్షబంధన్ అని అన్నారు

బంధానికి మారుపేరు రాఖీ పండుగ : గౌతమ్ రావు



నవతెలంగాణ-అంబర్‌పేట

అన్నదమ్ములకు, అక్క చెల్లెళ్ల బంధానికి ఈ రాఖీ పండుగ ఒక ప్రతీక అని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్‌రావు అన్నారు. భారతీయ ప్రాచీన చరిత్రలో ఈ రాఖీ పండుగకు ఏంతో విశిష్టత ఉందని ఆయన పేర్కోన్నారు.

సోదర సోదరీమణుల ఆత్మీయ బంధానికి ప్రతీక రక్షాబంధన్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

రక్షాబంధన్ పండగను గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు సరస్వతి బీఆర్ఎస్ నాయకుడు ఆశిష్ కుమార్ యాదవ్‌కు రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. మహిళల సంక్షేమమే లక్ష్యంగా వారి రక్షణే ధ్యేయంగా పని చేస్తానని చెప్పారు.ఒక సోదరుడిగా ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు.

అక్కా తమ్ముళ్ల ఆత్మీయతకు ప్రతీక రాఖీ

నవ తెలంగాణ, ఓయూ:

రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతరెడ్డి,బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతెశోభన్‌రెడ్డి తన అక్కచెల్లెలు, బీఆర్ఎస్ మహిళ కార్యకర్తలతో రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నాచెల్లెళ్ల అక్కాతమ్ముల్లో ఆత్మీయతకు ప్రతీక రాఖీ పండుగ అని, ఈ శుభవేళ ప్రతి ఇంటా ఆనందాలు వెల్లి విరియాలని ఆకాంక్షిస్తూ, అన్నదమ్ములు తమ అక్క చెల్లెళ్లకు ఎల్లవేళలా అండగా నిలబడతానని తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


రాఖీ పౌర్ణమి సందర్భంగా గోల్నాక క్యాంపు కార్యాలయంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌శ్రీతీ కలిసి, రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన బ్రహ్మకుమారీలు శ్రీలత, సిస్టర్ సురేఖ, సిస్టర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-అంబర్ పేట

రాఖీ పౌర్ణమి వేడుకల్లో భాగంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేష్ నాయక్ కీ రాఖీ కట్టిన మహిళా నాయకురాలు శారదా తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-అంబర్‌పేట





రాఖీ పౌర్ణమి సందర్భంగా ఇందిరా పార్క్‌లో వేడుకలు

పాల్గొన్న డా.హిప్నో పద్మా కమలాకర్, జి.కృష్ణ వేణి





నవతెలంగాణ-హైదరాబాద్

మహిళలను గౌరవించి, రక్షించే ప్రతి ఒక్కరికీ రాఖీ శుభా కాంక్షలు అని డా.హిప్నో పద్మా కమలాకర్, జి.కృష్ణ వేణి అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఇందిరా పార్క్ లో ఉదయం 7.30 గంటలకు డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, భారతీయ యోగ సంస్థాన్ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ యోగ సంస్థాన్ ఇందిరా పార్క్ యోగ జోనల్ చైర్ పర్సన్ బొబ్బిలి రామారావుకి రాఖీ కట్టి,ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో యోగ గురువు బి.సరోజని, జి.కష్ణ వేణి, కే. సరస్వతి, డా.గీత, పి.స్వ రూపా రాణి, యశోద, శ్రీలత, శారద, అనిత, ఉషా, జ్యోతి, ధన లక్ష్మి, పూర్ణ, పవన్, ప్రకాష్, ఇంద్రజిత్, దేవేందర్ ,జయ ప్రకాష్, అడ్వకేట్ రాజేంద్ర కుమార్, ప్రకాష్, రాజు నరసింహ, పాల్గొన్నారు. యోగ ద్వారా ఆరోగ్యాన్ని అందించడమే కాకుండా, శిక్షకులను తయారు చేస్తున్న గురువులు సరోజని, రామారావు అని పలువురు కొనియాడారు. రక్షించే వారే ప్రకతి ఇచ్చిన గొప్ప స్నేహితులు అని అన్నారు. పలువురు జీవితాలను ఆనందమయం చేస్తున్న రామా రావు గారు గొప్ప మానవతా విలువలు కలిగిన వారున్నారు. మహిళలు యోగ సాధకులందరికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతిరోజు ఇంట్లో నిత్యావసరమైనవి పాలు. పసిపిల్లల నుండి అన్ని వయసుల వారికి సమృద్ధిగా పోషకాలను అందించే ఆహారం పాలు. శ్రేష్టమైన, బలవర్ధకమైన పాలు కండరాలు ఎముకల దృఢత్వానికి తోడ్పాటునందిస్తాయి. అలాంటి పాలు నేడు కల్తీలతో విషపూరితమై ఆరోగ్యాలను హరించి వేస్తున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను ప్రజలకు అందించాలనుకున్నారు లింగారెడ్డి దీప్యారెడ్డి. భర్త సహకారంతో 'అబ్సల్యూట్ మిల్క్' బ్రాండ్ నెలకొల్పారు. అద్భుత విజయాలను సొంతం చేసుకున్నారు. సమస్యలు, సవాళ్ళను ఎదుర్కొంటూ, శ్రమ శక్తిని నమ్ముకుని అనుకున్న లక్ష్యాన్ని సాధించిన ఆమె విజయగాథ నేటి మానవిలో...



'డైరీఫాం ఎందుకు' అన్నవారే మెచ్చుకుంటున్నారు

దీప్యారెడ్డి హైదరాబాద్‌లో పుట్టి, పెరిగారు. తాత డా.సంజీవరెడ్డి, తండ్రి ఎల్.మోహన్. వీరిరువురు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో పశుసంవర్ధక శాఖలో డైరెక్టర్లుగా సేవలం దించారు. అమ్మ సావిత్రి ఆంధ్ర బ్యాంకులో మేనేజర్‌గా చేసి రిటైర్ అయ్యారు. దీప్యారెడ్డి జెఎన్టీయులో ఇంజనీరింగ్ పూర్తి చేసారు. భర్త వంశీకృష్ణ కూడా ఇంజనీరింగ్ చేసారు. ఇరువురు అమెరికాలో ఎం.ఎస్. పూర్తి చేసారు. ఇద్దరికీ లక్షల ఆదాయం తో కూడిన వేతనం. విలాసవంతమైన జీవితం. అయినా ఆ జీవితం వారికి సంతృప్తినివ్వలేదు. ఆనందంగా గడిపే అవకాశం వున్నా ఏదో సాధించాలనే తపన. సొంత నేలపై వున్న మమకారంతో స్వదేశానికి తిరిగొచ్చి ఏదైనా వ్యాపారం చేయాలని ఆలోచిస్తున్న తరుణంలో వారి దృష్టి డెయిరీ ఫామ్‌పై



పడింది. అమెరికాలోని పాడి పశువుల పెంపకాన్ని, పాల కేంద్రాలను, ప్రాసెసింగ్, మార్కెటింగ్, నిల్వ మొదలైన అంశాలపై అధ్యయనం చేసారు. అవగాహన వచ్చిన తర్వాత సేంద్రీయ పద్దతిలో స్వచ్ఛమైన పాలను అందించాలనే ఉద్దేశం తో 2012లో స్వదేశానికి వచ్చి డెయిరీఫామ్‌ను నెలకొల్పారు.

స్వచ్ఛమైన పాల ఉత్పత్తులు

శంషాబాద్ దగ్గర భూమిని తీసుకుని రసాయనిక రహిత, కాలుష్య రహిత, పురుగుల మందుల ఆనవాళ్ల లేకుండా నేలను శుభ్రం చేయించి గిర్, కంక్రాజ్, కపిల, ఒంగోలు, ముర్ర, సురతి, జఫ్రాబాద్ జాతులను పెంచుతున్నారు. నాణ్యమైన పాల కోసం పశువులకు పోషక విలువలతో కూడిన సూపర్ నేపియర్, కో 4 గ్రాసాలను స్వయంగా వారి వ్యవసాయ క్షేత్రంలోనే పండిస్తున్నారు. పశువులకు ఎలాంటి హార్మోన్ ఇంజెక్షన్లు ఇవ్వకుండా, నిల్వ పద్దతులను ఉపయోగించకుండా సహజ పద్దతిలో హానికర బాక్టీరియాను తొలగించి, పాలను కాచి శుద్ధి చేస్తారు. ఇక్కడ స్వచ్ఛమైన ఆవునెయ్యి లభిస్తుంది. పెరుగును మెషిన్‌లో వేసి చిలికి వెన్నెను తీసి పూర్వకాలంలో కట్టెల పొయ్యి మీద కాచినట్లే ఇక్కడ పెద్ద బాణలిలో కాగబెట్టి నెయ్యిని వేదిక్ పద్దతిలోనే తయారు చేస్తున్నారు. వాటితో పాటుగా వెన్న, పెరుగు, పన్నీరు, బటర్, ఛీజ్ వంటి మొదలైన ఇరవై రకరకాల పాల ఉత్పత్తులను సహజ సిద్ధమైన పద్దతిలో తయారు చేస్తారు. అబ్సల్యూట్ ఉత్పత్తులలో ముఖ్యమైనది కుండ పెరుగు. మట్టితో చేసిన కుండలను శుభ్రం చేసి పాలుపోసి తోడుబెట్టి చిక్కటి మీగడ పెరుగును తయారు చేస్తున్నారు.

అన్నీ వారి పర్యవేక్షణలోనే...

వంశీకృష్ణ పాల ప్రాసెసింగ్, సాంకేతిక పరమైన, మెషినరీ విభాగపు పనులతో పాటు లాబోరేటరీకి సంబంధించిన విషయాలను చూస్తారు. లాక్టోమీటర్ పరీక్షలను, ముఖ్యంగా పాల నాణ్యత, కొవ్వు, వెన్న శాతం, నీళ్ళ శాతం, యూరియా, డిజిటల్ ఫాట్ మెషిన్‌లో పరీక్ష చేయడం,పాల శీతలీకరణ ఇద్దరి పర్యవేక్షణలో జరుగుతాయి. ఫామ్‌కి సంబంధించిన అన్ని పనులు ఒకేచోట చేయడంతో షెడ్లులను, పశువులను శుభ్రం చేయడం, పచ్చిమేతను పండించడం, పండించిన గ్రాసాన్ని ముక్కలుగా కట్ చేయడం, పాలు పితకడం, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, పంపిణీ చేయడం ఇలా ప్రతి విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. కల్తీలకు ఎలాంటి ఆస్కారం లేకుండా సంపూర్ణ స్వచ్ఛతే లక్ష్యంగా నిరంతర పర్యవేక్షణలో పాల ఉత్పత్తులను సేంద్రియ పద్దతిలో తయారు చేస్తున్నారు. అనేక మందికి ఉపాధిని కల్పిస్తున్నారు. కుండ పెరుగుకు ఉపయోగించే కుండల కోసం ఐదు గ్రామాలలోని కుమ్మరి వారికి ఉపాధిని కల్పిస్తున్నారు.

వ్యాపార దృష్టితో కాకుండా...

పశువులకు ఆహారం మొదలుకుని పాల ఉత్పత్తుల పంపిణీ వరకు పూర్తి ప్రక్రియను ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, పాల పాకట్లపై, బాటిళ్ళపై తేదీలను ముద్రించి పంపిణీ చేస్తారు. వ్యాపార దృష్టితో గాకుండా నైతిక విలువలతో పాల ఉత్పత్తుల రంగంలో రాణిస్తున్నారు దీప్యారెడ్డి. దేశీవాళీ ఆమోదయోగ్యమైన పాలకు నిదర్శనంగా నిలిచింది అబ్సల్యూట్ మిల్క్. ఒకప్పుడు 'డెయిరీ ఫామ్ ఎందుకు కష్టంతో కూడుకున్న పని' అన్న వారి చేతనే మెప్పు పొందారు. డెయిరీ ఫామ్ కోసం ప్రచారం చేసుకోవాల్సిన అవసరం కూడా వీరికి రాలేదు. 'పాల ఉత్పత్తులు స్వచ్ఛమైనవి అయితే వినియోగదారులు తప్పకుండా సంతృప్తి చెందుతారు. నాణ్యతలో రాజీ లేకుండా నూటికి నూరు శాతం సహజ విధానాలను పాటించడమే మా విజయ రహస్యం' అంటారు దీప్యారెడ్డి.

ఉత్తమ పాడి రైతుగా...

అమ్మగా పిల్లల లాలన, పాలన చూసుకుంటూనే గృహిణిగా ఇంటి బాధ్యతలను నిర్వహిస్తూ, స్వయం ఉపాధితో పాటు ఎంతో మందికి ఉపాధినిచ్చే స్థాయికి ఎదిగిన ఆదర్శ మహిళ దీప్యారెడ్డి. "ఇంతింతై వటుడింతై' అన్నట్లుగా యాభై ఐదు ఎకరాలలో, ఇరవై ఐదు పాడి పశువులతో మొదలైన వీరి పాల వ్యాపారం 2017లో అబ్సల్యూట్ మిల్క్ బ్రాండ్‌తో ఇరవై పాల ఉత్పత్తులతో అగ్రగణ్యంగా నిలిచింది. ఓటమిని అధిగమిస్తూనే గెలుపు వాకిలి వైపు పయనించి, అచంచల అంకిత భావంతో మహిళా శక్తిని చాటారు. ఉత్తమ పాడి రైతుగా ఎంపికై రైతునేస్తం, స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా 'రైతు నేస్తం' అవార్డును, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిచే 'పుడమి పుత్రి' అవార్డును అందుకున్నారు. అబ్సల్యూట్ పాల ఉత్పత్తులు హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఆర్గానిక్ షాపుల్లో, ఆన్లైన్‌లోనూ లభిస్తాయి. వీరు ఉత్పత్తి చేస్తున్న ఆవు నెయ్యి భారతదేశమంతటా విక్రయింపబడుతున్నది.



- పులి జమున
8500169682.



కుటుంబ సహకారం ఉంటేనే

'ఒక మహిళగా నా విజయం వెనుక నా భర్త, పిల్లలు, అత్తామామలు, తల్లిదండ్రులు ఉన్నారు. వీరి సహాయ సహకారాలు వెలకట్టలేనివి. ఇక బంధువులు, స్నేహితుల ప్రోత్సాహం కూడా నా వ్యాపారానికి ఎంతో ధైర్యాన్ని ఇచ్చింది. ఇలా అందరూ ఇచ్చిన సహకారంతోనే డెయిరీ ఫామ్ రంగంలో రాణించగలుగుతున్నాను. కుటుంబ సహకారం లేనిదే మహిళలు విజయం సాధించడం చాలా కష్టం. కాబట్టి ప్రతి మహిళకు కుటుంబం నుండి ప్రోత్సాహం కచ్చితంగా ఉండాలి' అంటారు దీప్యారెడ్డి.

వీటిని తగ్గిస్తే...

శారీరకంగా ఫిట్‌గా ఉండటం.. అందానికే కాదు.. ఆరోగ్యానికీ మంచిది. టీనేజ్‌లో చాలా మంది స్లిమ్‌గా, ఫిట్‌గా ఉంటారు. ఉద్యోగం, పెండ్లి తర్వాత బరువు పెరుగుతారు. సరైన వ్యాయామం లేకపోవడం, ఆహారం విషయంలో నియంత్రణ లేకపోవడం వంటి కారణాల వల్ల ఫిట్ నుంచి ఫ్యాట్‌గా తయారయ్యే అవకాశం ఉంది. దీని వల్ల అందం కన్నా ఆరోగ్యంపైనే ఎక్కువ ప్రభావం పడుతుంది. అందువల్ల ఫిట్‌గా మారే ప్రయత్నం చేయడం మంచిది.



ఉద్యోగరీత్యా నగర జీవనంలో స్నేహితులతో కలసి జంక్ ఫుడ్, ఫాస్ట్‌ఫుడ్ ఎక్కువగా తినేస్తుంటారు. ఆహారం విషయంలో చాలా మంది పరిమితికి మించి తీపి పదార్థాలు తీసుకుంటారు. కొందరికైతే స్వీట్ లేకపోతే చక్కెరైనా నోట్లో వేసుకునే అలవాటు. ఇలాంటి వాటి కారణంగా బరువెక్కుతుంటారు. లావుగా ఉన్నా.. సన్నగా ఉన్నా పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. అయితే అధిక బరువుని మాత్రం నియంత్రించుకోవాల్సిందే. దీనివల్ల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుంది. అందుకే మిమ్మల్ని మీరు ఫిట్‌గా తయారు చేసుకోవాలి.

ముందు ఒక నెల వర్కవుట్లు చేయండి. తర్వాత ఫిట్‌నెస్ సాధించే విషయంలో మరో అడుగు ముందుకెళ్ళొచ్చు. దానికోసం మీకు బాగా ఇష్టమైన తీపి పదార్థాలను నెల రోజుల పాటు తినకుండా ఉండాలని నిశ్చయించుకోండి. ఇన్నేళ్ల పాటు శరీరాన్ని కష్టపెట్టినందుకు ఇలా చేయాల్సిందే. నెల పాటు చక్కెర, చాక్లెట్లు, కేక్, ఐస్ క్రీమ్, కాఫీ, టీ, స్వీట్స్ లకు దూరంగా ఉండండి.

ఓ పక్క వ్యాయామం చేస్తూనే మరో పక్క చక్కెర లేని ఆహారం తీసుకోవడం మొదలు పెట్టండి. మొదట్లో తీపి తినకుండా ఉండటం కష్టంగానే ఉంటుంది. చాక్లెట్ కనిపిస్తే అసంకల్పితంగానే మెదడు ప్రతిస్పందిస్తుంది. కానీ తప్పనిసరిగా నియంత్రణ అవసరం. చక్కెర ఉత్పత్తులకు బదులుగా పండ్లు తీసుకోవడం ప్రారంభించాలి. ఆహారంలోనూ చిన్న చిన్న మార్పులు చేసుకోవాలి. జంక్ ఫుడ్‌కి దూరంగా ఉంటూ ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు వంటి ఆరోగ్యకరమైన ఆహారం ఎక్కువగా తీసుకోండి. వీటిని కచ్చితంగా అమలు చేస్తే నెమ్మదిగా ఫలితం కనిపించడం ప్రారంభమవుతుంది. తీపి పదార్థాలు తినాలనే ఆసక్తి నెమ్మదిగా తగ్గిపోతుంది. పండ్లు, కూరగాయలు తీసుకోవడం వల్ల శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుంది. చర్మ ఆరోగ్యం కూడా మెరుగవుతుంది.

పైవన్నీ కచ్చితంగా పాటిస్తే నెల రోజుల్లోనే మార్పు కనిపిస్తుంది. ఇక మీదట చక్కెర ఉత్పత్తులు తక్కువగా తీసుకోవాలనే నిర్ణయానికి వస్తారు. అయితే నెలలో ఒకటి రెండు రోజులు తీపి తినడం వల్ల పెద్దగా వచ్చే నష్టమేమీ లేదు. పైగా ఎక్కువ కాలం షుగర్ తినకుండా ఉండటం కూడా మంచిది కాదు కదా..!

జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికలకు సిద్ధం

న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర ప్రభుత్వం గురువారం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. ఓటర్ల జాబితా తయారు చేసే ప్రక్రియ దాదాపు పూర్తయిందని, తేదీలను ప్రకటించాల్సింది ఎన్నికల కమిషనేనని తెలిపింది. జమ్మూకాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుపై దాఖలైన పిటిషన్లను విచారిస్తున్న ధర్మాసనం ఎదుట సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ ఆ రాష్ట్రానికి కేంద్ర పాలిత హోదా కేవలం తాత్కాలికం మాత్రమేనని, రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించడానికి కొంత సమయం పడుతుందని విన్నవించారు. ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో సంజయ్ కిషన్ కౌల్, సంజీవ్ ఖన్నా, బీఆర్ గవాయ్, సూర్యకాంత్ సభ్యులుగా ఉన్నారు.

జమ్మూకాశ్మీర్‌లో మూడు దశలలో ఎన్నికలు నిర్వహిస్తామని, ముందుగా పంచాయతీలకు, తర్వాత మున్సిపాలిటీలకు, చివరిగా శాసనసభకు ఎన్నికలు జరుపతామని తుషార్ మెహతా తెలిపారు. ఏ ఎన్నికలు ఎప్పుడు జరిపేదీ నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలేనని చెప్పారు. జమ్మూకాశ్మీర్‌కు కేంద్ర పాలిత హోదా తాత్కాలికమేనని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో చెప్పారని కోర్టు దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ పరిస్థితులను చక్కదిద్దేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని అన్నారు. జమ్మూకాశ్మీర్‌కు ఎప్పుడు రాష్ట్ర హోదా కల్పించేదీ కచ్చితంగా చెప్పడం ఇప్పుడు సాధ్యంకాదని, దీనికి కొంత సమయం పడుతుందని అన్నారు. రాష్ట్ర హోదా కోసం పలు చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో ఉగ్రవాద సంబంధమైన సంఘటనలు, చొరబాట్లు, హింస తగ్గుముఖం పట్టాయని గణాంకాలతో సహా వివరించారు. లఢక్‌కు సంబంధించి కొండ ప్రాంత అభివృద్ధి మండలి ఎన్నికలు పూర్తయ్యాయని, కార్గిల్‌లో వచ్చే నెలలో జరుగుతాయని మెహతా చెప్పారు.

3 నుంచి టీచర్ల బదిలీలు,పదోన్నతులు

(మొదటిపేజి తరువాయి)

టీచర్లకు సమాచారం ఇవ్వాలని, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బదిలీలకు సెప్టెంబర్ 3 నుంచి 5 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇస్తారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఎడిట్ ఆప్షన్ ఇవ్వనున్నారు. ఈ ఏడాది జనవరిలోనే టీచర్ల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించింది. 2023 ఫిబ్రవరి 1 కటాఫ్ డేట్‌గా నిర్ణయించారు. టీచర్లకు 8 ఏళ్లు, ప్రధానోపాధ్యయులుగా 5 ఏళ్లు నిండిన వారంతా తప్పనిసరిగా బదిలీకి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం నిబంధన విధించింది. అయితే, దీనిపై పలువురు హైకోర్టును ఆశ్రయించడంతో బదిలీలపై స్టే విధించింది. అప్పటికే సుమారు 75వేల మంది ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ బదిలీలపై స్టే ఎత్తివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడంతో ప్రభుత్వం మళ్లీ ఆ ప్రక్రియను ప్రారంభించింది.

విద్యాశాఖ మంత్రికి కృతజ్ఞతలు - పిఆర్‌టియు టిఎస్

ఉపాధ్యాయుల బదిలీ,పదోన్నతుల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీచేసినందుకు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి పిఆర్‌టియు టిఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్ రెడ్డి,బీరెల్లి కమలాకర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

వెంటనే చేపట్టాలి - ఎస్‌టియుటిఎస్

జివో నెం5పై హైకోర్టు స్టే ఎత్తివేసిన నేపథ్యంలో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ వెంటనే చేపట్టాలని ఎస్‌టియుటిఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సదానంద్ గౌడ్, పర్వతరెడ్డి విద్యాశాఖ మంత్రిని కోరారు. గురువారం మంత్రిని కలిసిన వారు ఇతర పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

కట్ ఆఫ్ డేట్ సెప్టెంబర్1 గా ఆప్షన్ ఇవ్వాలి - తపస్

ఉపాధ్యాయ బదిలీల షెడ్యూల్‌లో కట్ ఆఫ్ డేట్ సెప్టెంబర్1 గా ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఖాళీలన్నింటినీ కౌన్సిలింగ్‌లో చూపాలని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమంతరావు, సురేష్ సూచించారు.

ప్రభుత్వ వైఖరి ఏకపక్షం - టిఎస్‌పిటిఎ

ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరపకుండా ప్రభుత్వం ఏకపక్షంగా షెడ్యూల్ విడుదల చేసిందని టిఎస్‌పిటిఎ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షౌకత్ అలీ, పిట్ల రాజయ్య అన్నారు. సెప్టెంబర్ 1న ఇందిరా పార్కు వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నా యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు.

దేశాన్ని చక్కదిద్దేందుకే

(మొదటిపేజి తరువాయి)

ఆధ్వర్యంలోనే జరగనున్నాయి. పొత్తు పెట్టుకుని రాష్ట్రాల వారీగా సీట్ల పంపకాలు జరపాలని కూటమి నిర్ణయించింది. తమ వ్యూహాల సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసేందుకు పరిశోధక బృందాన్ని నియమించడం, ఐదు నుంచి పది మంది జాతీయ అధికార ప్రతినిధుల నియామకం, కొత్త మీడియా టీమ్‌ల ఏర్పాటు, జాతీయ ఎజెండాను రూపొందించడానికి కమిటీ ఎంపిక కూడా శుక్రవారం నాటి ఎజెండాలో చేర్చారు. ఈ సమావేశంలో ఇండియా కూటమి సమన్వయ కమిటీని నిర్ణయించి, కూటమికి లోగోను ఎంపిక చేస్తుందని భావిస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు విలేకరుల సమావేశంలో కూటమి లోగోను ఆవిష్కరించనున్నారు.

రాత్రి 9 గంటలకు ఉద్ధవ్ ఠాక్రే విందుకు కూడా నేతలు హాజరయ్యారు. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా, ముఖ్యమంత్రులు నితీశ్ కుమార్ (జేడీయూ), ఎంకె స్టాలిన్ (డీఎంకే), మమతా బెనర్జీ (టీఎంసీ), అరవింద్ కేజ్రీవాల్, భవత్‌సింగ్ మాన్ (ఆప్), హేమంత్ సోరెన్ (జేఎంఎం), బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్, యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, జమ్ము కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ, ఆప్ నేత రాఘవ్ చద్దా సహా పలువురు నేతలు పాల్గొన్నారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రులు శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే వంటి నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

'ఇండియా కూటమిగా మూడోసారి ముంబయిలో కలుస్తున్నాం' అని బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ చెప్పారు. ప్రజలు సరైన ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారని, ఇండియా కూటమి దానిని అందిస్తుందని తెలిపారు. 'సమాజాన్ని విభజించే వారికి' ప్రజలు తగిన సమాధానం ఇస్తారని తేజస్వి యాదవ్ చెప్పారు. 'ప్రజల అంచనాలను అందుకోకపోతే ప్రజలు మమ్మల్ని క్షమించరు' అన్నారు. దేశాన్ని ఏకం చేసేందుకు కూటమి కృషి చేస్తున్నదని ఆర్జేడీ నేత మనోజ్ ఝా అన్నారు. దేశాన్ని చక్కదిద్దేందుకే ఇండియా కూటమి అని పేర్కొన్నారు. 'దేశంలో చాలా విషయాలు విచ్ఛిన్నమయ్యాయి. కలలు చెదిరిపోయాయి. ఈ కూటమి వాటిని పునరుద్ధరించటానికి, దేశ గాయాలను మాన్పటానికి' అని ఆయన అన్నారు.

ఇండియా ఆత్మను కాపాడే కూటమి': రామ్ గోపాల్ యాదవ్

సమాజ్‌వాదీ పార్టీ నేత రామ్‌గోపాల్ యాదవ్ మాట్లాడుతూ 'దేశ ఆత్మను కాపాడేందుకే ప్రతిపక్ష పార్టీల కూటమి ఏర్పడింది. అధికారంలో ఉన్న వ్యక్తులు దేశం అసలు ఆత్మను నాశనం చేయడం ద్వారా భారతదేశాన్ని నాశనం చేస్తున్నారు. ఈ కూటమి లక్ష్యం 2024లో బిజెపిని గద్దె దించడమే' అని అన్నారు.

బీజేపీ భయపడుతుంది: రాఘవ్ చద్దా

ఇండియా కూటమికి బీజేపీ భయపడుతున్నదని ఆప్ నేత రాఘవ్ చద్దా అన్నారు. 'వారికి ఇండియా అనే పదం పట్ల ద్వేషం ఉంది. పేరును ఉగ్రవాద సంస్థతో ముడిపెడుతున్నారు. ఇది ద్వేషం మాత్రమే కాదు, కూటమి విజయవంతమైతే (ఏమిటి) అనే భయం కూడా ఉంది. కానీ ఈ కూటమి దేశంలోని కోట్లాది మంది ప్రజలది. దీనిని ఓడించలేరు' అన్నారు.

దేశానికి సమిష్టి నాయకత్వం అవసరం: జయంత్ చౌదరి

'సమాజంలోని అన్ని వర్గాల అవసరాలు, ఆకాంక్షలకు ప్రతిస్పందించే సమిష్టి నాయకత్వం దేశానికి అవసరం. రాజ్యాంగపరమైన బాధ్యతల పట్ల సున్నితంగా ఉండే ప్రభుత్వం మనకు అవసరం" అని ఆర్‌ఎల్‌డీ అధ్యక్షుడు జయంత్ చౌదరి అన్నారు.

'కనీస ఉమ్మడి కార్యక్రమంపై చర్చిస్తాం': తిరుమావళవన్

విడుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) అధ్యక్షుడు తిరుమావళవన్ మాట్లాడుతూ 'కనీస ఉమ్మడి కార్యక్రమంపై మేం మా సూచనలను అందిస్తాం. మైనారిటీలు, మహిళలు, దళితులు, గిరిజన వర్గాలతో కూడిన అణగారిన వర్గాల అభ్యున్నతే మా లక్ష్యం' అన్నారు. ఈ సమావేశాలకు ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ విందు ఏర్పాటు చేయగా, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) ఇతర ఏర్పాట్లకు ఇన్‌ఛార్జ్‌గా ఉంది.

వామపక్షాలు ప్రత్యేక భేటీ

ఇండియా కూటమి సమావేశానికి వచ్చిన వామపక్ష పార్టీ నేతలు విడివిడిగా సమావేశమయ్యారు. శుక్రవారం జరిగిన సమావేశంలో వామపక్షాలు చేసిన చర్చలకు సంబంధించి ఓ అంగీకారం కుదిరింది. శుక్రవారం జరిగే సమావేశంలో ఎన్నికలకు ముందు జాతీయ ఎజెండా రూపొందించేందుకు వామపక్షాలు ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నాయి. సీతారాం ఏచూరి, డి రాజా, అశోక్ ధావ్లే, మనోజ్ భట్టాచార్య, బినోయ్ విశ్వం, జి దేవరాజన్ మాట్లాడారు.

కారుకు హస్తం బ్రేక్...!

(మొదటిపేజి తరువాయి)

నరేంద్ర మోడీపై మణిపూర్ ఘటనల్ని ప్రస్తావిస్తూ విడుదల చేసిన వీడియో కమలంలోనే విస్తృత చర్చకు దారితీసింది. వివేక్ కుటుంబం హస్తం గూటికి చేరడం ఖాయమైందనే వాదన వినిపిస్తున్నది. ఇక మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వరరెడ్డి, జితేందర్‌రెడ్డి వంటి నేతలు కమలాన్ని వదిలి 'చేయి' పట్టుకోవాలని ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు కూడా దిక్కులు చూస్తున్నట్టు తెలుస్తోంది. కారెక్కుదామా? చేయి అందుకుందామా? అనే మీమాంసలో ఆయన ఉన్నాడని సన్నిహితులు చెప్తున్నారు. పటాన్‌చెరు నుంచి బీ ఫామ్ ఇస్తే, కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఆయన సిగ్నల్స్ పంపుతున్నాడనే చర్చ జరుగుతున్నది. ఇలాంటి పరిస్థితే బీజేపీలోని అనేక మంది నేతల్లో కనిపిస్తుంది. గతంలో కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి వెళ్లిన నేతలందరూ బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందాన్ని బహిరంగంగానే విమర్శిస్తున్న విషయం తెలిసిందే. కమలంలో ఉంటే కారును ఢీకొట్టలేమనే అభిప్రాయానికి వారు వచ్చినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్‌ను బీజేపీ నిలువరించే పరిస్థితులు రాష్ట్రంలో లేవనే నిర్ధారణకు వచ్చిన పలువురు బీజేపీ నేతలు కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు జరిపేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం.

మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా కమ్యూనిస్టుల సహకారం తీసుకున్న సీఎం కేసీఆర్...బీజేపీతో బంధం ఏర్పడిన తర్వాత వారితో పొత్తును కాదనుకున్న విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా చక్రం తిప్పుదామనుకున్న సీఎం కేసీఆర్ వెంట ఏ ఒక్క రాజకీయపార్టీ కూడా జట్టు కట్టకపోవడం గమనార్హం. వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టులతో కలిసి ప్రయాణిస్తానని సీఎం కేసీఆరే స్వయంగా ప్రకటించి, ఆ తర్వాత సైలెంట్ అయిన విషయం తెలిసిందే. దీనితో కమ్యూనిస్టులకు కాంగ్రెస్ పార్టీ వెల్‌కమ్ చెప్పినట్టు సమాచారం.

ఇప్పటి వరకు సీపీఐ, సీపీఐ(ఎం) ఉమ్మడిగా పోటీ చేయాలని నిర్ణయించాయి. ఎవరితో పొత్తు ఉన్నా...లేకపోయినా ఎన్నికల్లో తమ సత్తా చాటాలని భావిస్తున్నాయి. ఇటీవల తెలంగాణ జన సమితి (టీజేఎస్) రాష్ట్ర అధ్యక్షులు కోదండరాంతో కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్లు రవి భేటీ అయ్యారు. టీజేఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేయాలని కోరినట్టు తెలిసింది. ఇక పాలేరు టికెటు ఆశించి బీఆర్ఎస్ చేతిలో భంగపడిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తాజాగా కారుపై తిరుగుబాటు చేసిన విషయం తెలిసిందే. పాలేరులో పోటీ చేసి తన సత్తా ఏంటో చూపిస్తాంటూ సవాల్ విసిరారు. ఈ క్రమంలో గురువారం పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్వయంగా తుమ్మల ఇంటికి వెళ్లారు. ఆయన్ని కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించారు. మరోవైపు ఆదే జిల్లాకు చెందిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో హస్తానికి పూర్వవైభవం వస్తుందని చెప్తున్నారు. దీనికి వామపక్షాల సహకారం కూడా తోడైతే రాజకీయంగా తిరుగుండదని భావిస్తున్నారు.

ఇప్పటికే కాంగ్రెస్‌కు ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాల్లో ఆధిపత్యం కనిపిస్తున్నట్టు పలు సర్వేలు చెప్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్తర తెలంగాణా పైనా కాంగ్రెస్ ఫోకస్ చేసింది. ఉమ్మడి మెదక్‌లో బీఆర్ఎస్‌కు మైనంపల్లి హనుమంతరావుతో చెక్ పెట్టించాలనే ఆలోచనలో కాంగ్రెస్‌పార్టీ ఉన్నట్టు తెలుస్తోంది. కరీంనగర్ జిల్లా నుంచి మంత్రి గంగుల కమలాకర్ అనుచరుడు కొత్త జైపాల్‌రెడ్డి, ఆర్మూర్ నుంచి బీజేపీ నేత వినయ్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేసిన సంగతి తెలిసిందే. ఆదిలాబాద్ సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖానాయక్ కాంగ్రెస్‌లో చేరనున్నారు. ఈ చేరికలతో ఉత్తర తెలంగాణలో మరింత బలపడొచ్చని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది.

ఐదు రోజులు

(మొదటిపేజి తరువాయి)

సభలు 23 బిల్లులను ఆమోదించాయి.

'ఒకే దేశం-ఒకే ఎన్నికలు' వెనుక...?

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మోడీ ప్రభుత్వం 'ఒకే దేశం-ఒకే ఎన్నికలు' అనే బిల్లును తీసుకురావచ్చని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒకే దేశం ఒకే ఎన్నిక అంటే దేశంలో జరగబోయే అన్ని ఎన్నికలు ఏకకాలంలో జరగాలి. ఈ చర్చ దేశంలో చాలా కాలంగా జరుగుతోంది. దీనికి సంబంధించి ఆరు ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని ఈ ఏడాది జనవరిలో లా కమిషన్ రాజకీయ పార్టీలను కోరింది. దీన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుండగా..ఇది రాజ్యాంగ విరుద్ధమని కూడా లా కమిషన్ పేర్కొంది. ఇప్పటికే పలు రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. యూసీసీ , మహిళా రిజర్వేషన్ బిల్లులను కూడా పార్లమెంటు ప్రత్యేక సెషన్‌లో ప్రవేశపెట్టవచ్చనే సంకేతాలిస్తోంది.

చల్లారని మణిపూర్

- **తాజా కాల్పుల్లో ముగ్గురు మృతి**

ఇంఫాల్: మణిపూర్‌లోని హింసాత్మక పరిస్థితులు ఇంకా చల్లారటం లేదు. ఇప్పటికీ అక్కడ కాల్పుల మోతలు వినబడుతున్నాయి. అమాయకపు పౌరులు ఈ కాల్పులకు బాధితులుగా మిగులుతున్నారు. తాజాగా అక్కడ మళ్లీ కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మృతిచెందారు. అధికారులు, సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. బిష్ణుపూర్ జిల్లాలోని ఖోయిరెంటక్ పర్వత ప్రాంతాల్లో, చురాచంద్‌పూర్ జిల్లాలోని చింగ్‌ఫీ, ఖౌసాబుంగ్ ప్రాంతాలలో గురువారం ఉదయం రెండు గ్రూపుల మధ్య భారీ కాల్పులు జరిగాయి. ఈ ఘటనల్లో ముగ్గురు వ్యక్తులు గాయపడి మరణించారు. బుధవారం సాయంత్రం నుంచి కొన్ని గంటల ప్రశాంతత తర్వాత తాజా రౌండ్ కాల్పులు జరిగాయి. బుధవారం సాయంత్రం చింగ్‌ఫీ ప్రాంతంలో గాయాలైన ఐదుగురిలో ముగ్గురిని చురచంద్‌పూర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మంగళవారం బిష్ణుపూర్‌లోని నారాయణ్‌సేన గ్రామ సమీపంలో జరిగిన వేర్వేరు హింసాత్మక సంఘటనలలో ఇద్దరు వ్యక్తులు మరణించగా, ఆరుగురు గాయపడిన విషయం విదితమే.

కాంగ్‌పోక్పి, తౌబాల్, చురాచంద్‌పూర్, ఇంఫాల్-వెస్ట్ జిల్లాల్లోని సరిహద్దు, దుర్బల ప్రాంతాలలో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్‌లు నిర్వహించాయి. ఇందులో భాగంగా 5 ఆయుధాలు, 31 మందుగుండు సామగ్రి, 19 పేలుడు పదార్థాలు, 3 ఐఈడీ మెటీరియల్‌లను స్వాధీనం చేసుకున్నట్టు మణిపూర్ పోలీసులు ఎక్స్(పాత పేరు ట్విట్టర్)లో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

నోటరీ స్థలాల క్రమబద్ధీకరణ జీవోను రద్దు చేయండి

(మొదటిపేజి తరువాయి)

సమర్థించింది. పిల్‌కు నెంబర్ కేటాయించేందుకు హైకోర్టు రిజిస్ట్రీ లేవనెత్తిన అభ్యంతరాలను తోసిపుచ్చింది. నెంబర్ కేటాయించాలని, పిల్‌ను సెప్టెంబర్ 14న విచారిస్తామని ప్రకటించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ అలోక్ అరధే, జస్టిస్ వినోద్‌కుమార్‌ల డివిజన్ బెంచ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జీవో 28 చట్ట వ్యతిరేకమని, రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ భాగ్యనగర్ సిటిజన్స్ అసోసియేషన్ తరపున అధ్యక్షుడు కె. శ్రీనివాస్ వేసిన పిల్ తరపున అడ్వొకేట్ డి నరేంద్రనాయక్ వాదించారు. ప్రభుత్వ జీవో వల్ల 125 చదరపు గజాలు, అంతకంటే తక్కువ ఉన్న స్థలం కొన్న వాటిలో కట్టిన ఇండ్లను రెగ్యులరైజ్ చేయడం అన్యాయమన్నారు. 125 గజాల వరకు ఎలాంటి స్టాంపు డ్యూటీ, జరిమానా ఉండదని, 125 గజాల కంటే ఎక్కువ, 3 వేల గజాల స్థలం వరకు ఉంటే ఇప్పటి మార్కెట్ విలువ మేరకు ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం స్టాంపు డ్యూటీ వసూలుకు అనుమతించడం అన్యాయమన్నారు. దీని వల్ల సివిల్ వివాదాలు పెరిగిపోతాయన్నారు. అమాయక స్థలాల ఓనర్లకు అసాంఘిక శక్తుల నుంచి అనేక సమస్యలు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. జీవోను రద్దు చేయాలని కోరారు. స్టాంప్ డ్యూటీ మినహాయింపు వల్ల రాష్ట్రానికి ఆర్థికంగా తీవ్ర నష్టమన్నారు. గడువు ఇస్తే పూర్తి వివరాలతో కౌంటర్ వేస్తామని ప్రభుత్వ న్యాయవాది శ్రీకాంత్ చెప్పారు. దీంతో విచారణ వచ్చే నెల 14కు వాయిదా పడింది. ఈలోగా ప్రతివాదులైన చీఫ్ సెక్రటరీ, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.



యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ మ్యాడ్

సూర్యదేవర నాగవంశీ తెలుగు చిత్రసీమలో అగ్ర నిర్మాతల్లో ఒకరు. సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) కుటుంబం నుండి వచ్చిన ఆయన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో అభిరుచిగల నిర్మాతగా పేరు సొంతం చేసుకున్నారు.
అలాగే, సూర్యదేవర నాగ వంశీ తన నిర్మాణ సంస్థ ద్వారా ప్రతిభావంతులైన దర్శకులకు అవకాశాలు ఇవ్వడంపై దృష్టి సారించారు. అలాగే దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సతీమణి సాయి సౌజన్య సహ-నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ తెలుగులో నాణ్యమైన సినిమాకు పర్యాయపదాలుగా మారాయి. ఈ నిర్మాణ సంస్థలు ఇతర భాషలతో పాటు పాన్-ఇండియా మార్కెట్‌లోకి కూడా ప్రవేశించాయి. తాజాగా రక్షా బంధన్ సందర్భంగా తమ సంస్థ నుండి ఒక ప్రత్యేక చిత్రాన్ని సూర్యదేవర నాగ వంశీ ప్రకటించారు. చినబాబు కుమార్తె, నాగ వంశీ సోదరి హారిక సూర్యదేవర ఈ కొత్త చిత్రం 'ప్రొడక్షన్ నెం.18'తో నిర్మాతగా పరిచయ మవుతుండటం విశేషం. నాగ వంశీ సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని సాయి సౌజన్య, హారిక సూర్యదేవర నిర్మిస్తున్నారు.
యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి 'మ్యాడ్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, శ్రీ గౌరీ ప్రియా రెడ్డి, అనంతిక సనీల్ కుమార్, గోపికా ఉద్యన్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

నవచిత్రం

కె.కె.మీనన్ నటన స్ఫూర్తితో..


జాన్ కొక్కెన్

ఎక్స్‌ట్రాక్షన్ మిషన్‌లో ఓ వ్యక్తి, యుద్ధ ఛాయలతో ఉన్న సిరియాలో బందీగా ఓ యువతి, మృత్యులోకం నుంచి ఆమె ఎలా తప్పించుకుంది? అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ సంవత్సరపు అతి పెద్ద ఎక్స్‌ట్రాక్షన్ సిరీస్ 'ది ఫ్రీలాన్సర్'. శిరీష్ తొరట్ రచించిన 'ఎ టికెట్ టు సిరియా' పుస్తకం ఆధారంగా భావ్ ధులియా దర్శకత్వంలో ఈ సిరీస్‌ను ఫ్రైడే స్టోరీ టెల్లర్స్ నిర్మించింది. క్రియేటర్, షో రన్నర్‌ నీరజ్ పాండే నిర్మించిన ఈ సిరీస్ నేటి నుంచి (శుక్రవారం) డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇందులో మోహిత్ రైనా, అనుపమ్ ఖేర్‌తోపాటుకశ్మీరా పర్దేశి నటించారు. సుశాంత్ సింగ్, జాన్ కొకెన్, గౌరి బాలాజీ, నవ్ నీత్ మాలిక్, మంజరి ఫడ్నిస్, సారా జాన్ డియాస్ తదితర నటులు ఇందులో ఇతర ముఖ్య పాత్రల్ని పోషించారు.
ఈ సిరీస్‌లో జాన్ కొక్కెన్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తారు. తన పాత్రకు పరిపూర్ణంగా న్యాయం చేసేందుకు ఆయన తన బాడీ లాంగ్వేజ్‌పై దృష్టి పెట్టారు. దీని కోసం పలు రకాల టెక్నిక్‌లను కూడా అనుసరించారు. అలాగే తన పాత్ర కోసం ప్రముఖ నటుడు కే కే మీనన్ నుండి తాను ఎలా ప్రేరణ పొందారో జాన్ కొక్కెన్ తెలిపారు.'సన్నద్ధతపరంగా చూస్తే అది చాలా వరకు బాడీ లాంగ్వేజ్‌కు, మరింత మృదువుగా సంభాషించేందుకు సంబంధించింది. నేను చాలా విషయాలను అండర్ ప్లే చేయాల్సి వచ్చింది. ఇది పూర్తిగా కొత్త పాత్ర. ప్రిపరేషన్ పరంగా ఆన్‌లైన్‌లో కంటెంట్‌ని చూడటం ద్వారా పాత్రలోకి పరకాయప్రవేశం చేసేందుకు ప్రయత్నించాను. బాడీ లాంగ్వేజ్ పరంగా నేను బాగా పరిశీలించింది ఎన్నో పాత్రలు పోషించిన నటుడు కే కే మీనన్‌ను. మరీ ముఖ్యంగా ఆయన మాట్లాడే విధానం, నవ్వే విధానం. అలియాను కాపాడేందుకు 'ది ఫ్రీలాన్సర్' చేసిన మిషన్‌ను డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో చూడండి. ఈ సిరీస్ అన్ని వర్గాల ప్రేక్షకుల్ని కచ్చితంగా మెస్మరైజ్ చేస్తుంది' అని జాన్ కొక్కెన్ అన్నారు.

భయపెట్టే ఎర్ర చీర


కారుణ్య చౌదరి

పద్మాలయా ఎంటర్టైన్మెంట్స్, శ్రీ సుమన్ వేంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా బేబీ డమరి సమర్పణలో నిర్మించిన చిత్రం 'ఎర్రచీర'. రాఖీ పండుగ సందర్భంగా చిత్ర బృందం మోషన్ పోస్టర్‌ను విడుదల చేసింది. సినిమాలో భారీ తారాగణంతో సమానంగా ఎర్రచీర ఎలాంటి ముఖ్యపాత్ర పోషించింది అనేది ఈ మోషన్ పోస్టర్ చెప్పకనే చెప్పింది. అలాగే బేబీ సాయి తేజస్విని నటన సరికొత్తగా ఉంటుందని, ఈ చిత్రం చూస్తున్నంతసేపు హర్రర్ సీన్స్ థ్రిల్ చేస్తాయని, మదర్ సెంటిమెంట్ హార్ట్ టచింగ్‌గా ఉంటుందని దర్శకుడు సుమన్ బాబు తెలిపారు. ఈ ఎర్ర చీర వెనుక ఉన్న కథ ఏంటో తెలుసుకోవాలి అంటే నవంబర్ 9న సినిమాని థియేటర్స్‌లో చూడాల్సిందే అని ఆయన అన్నారు. ఈ సినిమాలో 8 లేయర్స్‌వారి వీఎఫెక్స్‌తో కళ్లుచెదిరే 36 నిమిషాల గ్రాఫిక్స్, మంచి నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని నిర్మించామని నిర్మాతలు ఎన్‌వివి సుబ్బారెడ్డి, సుమన్ బాబు తెలిపారు.
శ్రీరామ్, అయ్యప్ప పీ శర్మ, సాయి తేజస్విని, కారుణ్య చౌదరి, కమల్ కామరాజు, సుమన్ బాబు, అజయ్, అలీ, రఘుబాబు, గీతాసింగ్, జీవ, భద్రం, సురేష్ కొండేటి, అన్నపూర్ణమ్మ, సత్యకృష్ణ నటించిన దీనికి సంగీతం - ప్రమోద్ పులిగిల్ల, ఎడిటర్- వెంకట ప్రభు, ఆర్ట్- సుభాష్, నాని స్టంట్స్ - నందు, లైన్ ప్రొడ్యూసర్స్ - అబ్దుల్ రెహమాన్, కరణ్.

సంతృప్తికర ప్రయాణం


గడ్డం నవీన్

బుల్లితెరపైనే కాకుండా బిగ్‌స్క్రీన్‌పై కూడా తనదైన కామెడీతో నవ్వులు కురిపిస్తున్న 25 ఇయర్స్ ఇండస్ట్రీ జబర్దస్త్ గడ్డం నవీన్ పుట్టిన రోజు నేడు (శుక్రవారం). ఈ నేపథ్యంలో ఆయన జర్నీ గురించి మీడియాతో మాట్లాడుతూ, '1995లో పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చాను. అప్పటి నుంచి ఎన్నో ఒడిదుడుకులు చూశాను. ఈ సంవత్సరం చాలా సంతృప్తికరమైన జర్నీ సాగుతుంది. మళ్లీ జబర్దస్త్‌లోకి వచ్చే అవకాశం వచ్చింది. వెంకట్ దుగ్గిరెడ్డి, దర్గా నాగిరెడ్డి సహకారంతో అమెరికా వెళ్లాలనే చిరకాల కోరిక తీరింది. అలాగే మా పెద్దబాబు డిగ్రీలో గోల్డ్ మెడల్ సాధించడం చాలా ఆనందం కలిగింది. అందుకే ఈ ఏడాది నా పుట్టిన రోజుని సంతృప్తికరంగా జరుపు కుంటున్నాను. బ్రహ్మానందం, కోట, తనికెళ్ల భరణి, అలీ.. వంటి వారి స్ఫూర్తి వల్ల హాస్య నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నందుకు సంతోషంగా ఉంది. ఇప్పటివరకు 150 సినిమాలలో చేశాను. దాంట్లో 90 సినిమాల్లోనే మంచి పాత్రలు వచ్చాయి. ప్రస్తుతం రామ్ చరణ్, శంకర్ 'గేమ్ ఛేంజర్', వెంకటేష్ 'సైంధవ',' భైరవ కోన', 'మిస్టరీ', 'వృషభ', 'చూ మంతర్', 'భూతద్దం భాస్కర్'.. వంటి చిత్రాల్లో మంచి పాత్రలు చేశాను. ఎప్పటికైనా నిర్మాతగా ఓ సినిమా చేస్తా. అంతేకాకుండా ఓ సింగిల్ థియేటర్ నిర్మించాలన్నది నా కల' అని చెప్పారు.

ఆ హత్య ఎలా జరిగింది?

శ్రీకృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై గౌరు గణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మిస్తున్న చిత్రం 'మా ఊరి పొలిమేర-2'. డా.అనిల్ విశ్వనాథ్ దర్శకుడు. సత్యం రాజేష్, డా. కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకెండ్ మౌళి, బాలాదిత్య, సాహితి దాసరి, రవి వర్మ, చిత్రం శ్రీను, అక్షత శ్రీనివాస్ ముఖ్య పాత్రల్లో నటించారు. ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది.
ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, 'మా ఊరి పొలిమేర' మొదటి పార్ట్ ఎంత పెద్ద హిట్టయ్యిందో అందరికీ తెలిసిందే. సెకండ్ పార్ట్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగా ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్‌తో చేశాం. ఇటీవల హీరో వరుణ్ తేజ్ చేతుల మీదుగా విడుదలైన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రతి విషయంలో ఎంతో కేర్ తీసుకుని మా దర్శకుడు దీని పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేస్తున్నారు.


సత్యం రాజేష్, కామాక్షి భాస్కర్ల

నవంబర్ 2న సినిమాను గ్రాండ్‌గా థియేటర్స్‌లో రిలీజ్ చేస్తున్నాం' అని తెలిపారు.
'గ్రామీణ నేపథ్యంలో జరిగే మర్డర్ మిస్టరీకి బ్లాక్ మ్యాజిక్ అంశాన్ని జోడించి ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. మొదటి పార్ట్ కన్నా సెకండ్ పార్ట్ ఇంకా ఎంతో ఆసక్తికరంగా ఉండబోతుంది. ఇటీవల విడుదలైన టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పాడేరు, కేరళ, ఉత్తరాఖండ్‌లో షూటింగ్ చేశాం. మా నిర్మాత ఎక్కడా రాజీ పడకుండా సినిమా క్వాలిటీగా రావడానికి సహకరిస్తున్నారు' అని దర్శకుడు చెప్పారు.
ఈ చిత్రానికి సంగీతం: గ్యాని, సినిమాటోగ్రఫీ: ఖుషేందర్ రమేష్ రెడ్డి, ఎడిటింగ్: శ్రీ వర, ఆర్ట్ డైరెక్టర్: ఉపేంద్ర రెడ్డి చందా, ఫైట్ మాస్టర్: రామ్ మాస్టర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్.సి.సతీష్ కుమార్, స్టోరీ-స్క్రీన్ ప్లే- డైలాగ్స్- డైరెక్షన్: డా.అనిల్ విశ్వనాథ్.

ఆటలు



(ఫైల్)

గాబన్‌లో శాంతిభద్రతలను కాపాడాలి: చైనా

మిలిటరీ తిరుగుబాటుపై పశ్చిమ దేశాల ఆందోళన



లిబ్రెవిల్లీ: గాబన్‌లో శాంతి, భద్రతల పునరుద్ధరించాలని చైనా పిలుపునివ్వగా, పశ్చిమ దేశాలు గాబన్‌లో మిలిటరీ తిరుగుబాటుపై ఆందోళన వ్యక్తం చేశాయి. ఆఫ్రికన్ దేశాల్లో సైనిక తిరుగుబాట్లు 'పాశ్చాత్య దేశాల నయా వలసవాదానికి, వాటి ఉదారవాద విధానాలకు గట్టి ఎదురు దెబ్బ అని అంతర్జాతీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇదిలా వుండగా గాబోనీస్ మిలటరీ అధికారుల చేతిలో బందీగా ఉన్న అధ్యక్షుడు గాంబో గాబన్‌లో తన ప్రభుత్వాన్ని పునరుద్ధరించేందుకు సాయప డాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరారు.గాబన్‌లోని సీనియర్ సైనిక అధికారుల బందం బుధవారం అధికారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మీడియా నివేదించిన వెంటనే, కొన్ని పాశ్చాత్య దేశాలు సైనిక తిరుగుబాటును ఖండించాయి. నైగర్ ప్రెసిడెంట్ మొహమ్మద్ బజూమ్‌ను ప్రెసిడెన్షియల్ గార్డు దళాలు బందీగా తీసుకున్న ఒక నెల రోజులకే గాబన్‌లో తిరుగుబాటు, ఆఫ్రికాలో పశ్చిమ దేశాల రాజకీయ సంస్కరణలు, పాలనా నమూనాల వైఫల్యాన్ని స్పష్టంగా ఎత్తి చూపిందని కొందరు చైనా నిపుణులు పేర్కొన్నారు. తిరుగుబాటు గురించి పశ్చిమ దేశాల ఆందోళన అంతా గాబన్‌లోని మానవ హక్కుల గురించి కాదు, తమ ప్రయోజనాలకు వ్యతిరేకమైన కొత్త ప్రభుత్వం అధికారం చేజిక్కించుకుందనే భయంతోనే అవి ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని నిపుణులు పేర్కొన్నారు.
మీడియా రిపోర్టుల ప్రకారం అధ్యక్ష ఎన్నికల ఫలితాలు ప్రకటించిన కొద్దిసేపటికే మిలిటరీ అధికారాన్ని చేజిక్కించుకుంది. ఎన్నికల్లో అక్రమాలు భారీగా చోటు చేసుకున్నాయని, అందుకే ఈ ఎన్నికలను రద్దు చేసి, అధ్యక్షుడు అలీ బొంగోను గృహనిర్బంధం గావించామని సైన్యం తెలిపింది. గాబో కుటుంబ 55 ఏళ్ల పాలనకు తెరపడిందని మిలిటరీ అధికారి ఒకరు తెలిపారు. ఆఫ్రికన్ దేశంలో పరిస్థితి "తీవ్ర ఆందోళన కలిగిస్తుంది" అని అమెరికా పేర్కొంది. వైట్ హౌస్ జాతీయ భద్రతా ప్రతినిధి జాన్ కిర్బీ మాట్లాడుతూ, అమెరికా "ఈ ప్రాంత ప్రజలకు మద్దతుగా నిలుస్తుందని అన్నారు. గాబన్‌లో జరిగిన సైనిక తిరుగుబాటును ఫ్రాన్స్ ఖండించింది. ఎన్నికల ఫలితం ఒకసారి వెలువడిన తరువాత వాటిని గౌరవించాలని అంది. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ బుధవారం మాట్లాడుతూ, "గాబోన్‌లో జరుగుతున్న పరిణామాలను చైనా నిశితంగా పరిశీలిస్తోందని, ప్రజల మౌలిక ప్రయోజనాలను, శాంతి భద్రతలను కాపాడాలని, చర్చల ద్వారా విభేదాలను పరిష్కరించుకోవాలని కోరింది.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల పోరాటం

- సెప్టెంబర్ 2న....ఉదయం 10 గంటలకు ఇందిరాపార్కు వద్ద...మహాధర్నా : టీయుఎంహెచ్ఇయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సెప్టెంబర్ 2న ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్టు తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ-సీఐటీయూ అనుబంధం) తెలిపింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్,రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఫసియుద్దీన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదనాయక్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 33 జిల్లాల నుంచి కాంట్రాక్ట్ ఏఎన్ఎంలందరూ కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు. వైద్యారోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు, ఈసీ ఏఎన్ఎంలు,అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్ఆర్డి ఏఎన్ఎంలు, ఇతర అన్ని రకాల ఏఎన్ఎంలను యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ఆధ్వర్యంలో 17 రోజులుగా సమ్మె జరుగుతున్నదని వారు తెలిపారు. ప్రభుత్వంతో మూడు సార్లు చర్చలు జరిగిన యధావిధిగా రెగ్యులర్ చేయడం గురించి ప్రభుత్వం స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా షోకాజ్ నోటీసుల పేరుతో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను భయభ్రాంతులకు గురి చేయాలనుకోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్పందించి కాంట్రాక్ట్ ఏఎన్ఎంల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేసి సమ్మెను విరమింపజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆర్మ్ రెజ్లింగ్‌కు అపూర్వ ఆదరణ

కిరాక్ హైదరాబాద్ యజమాని గౌతమ్ రెడ్డి

హైదరాబాద్ : భారత్‌లో స్పోర్ట్స్ లీగ్‌ల హవా నడుస్తోంది. డిజిటల్, సోషల్ మీడియా దన్నుతో స్పోర్ట్స్ లీగ్‌లకు గొప్ప ఆదరణ లభిస్తుంది. ఇప్పుడిప్పుడే తొలి సీజన్ ముగించుకున్న 'ప్రొ పంజా లీగ్' సైతం విజయవంతమైంది. తెలుగు రాష్ట్రాల నుంచి కిరాక్ హైదరాబాద్ ప్రొ పంజా లీగ్‌లో పోటీపడింది. టైటిల్ ఫేవరేట్‌గా బరిలో నిలిచిన కిరాక్ హైదరాబాద్.. ఆద్యంతం ఉత్కంఠగా సాగుతూ, టై అనంతరం టైబ్రేకర్‌లో విజేతను తేల్చగా.. మన జట్టు రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో ఆర్మ్ రెజ్లింగ్‌కు అపూర్వ ఆదరణ లభించిందని కిరాక్ హైదరాబాద్ యజమాని నెదురుమల్లి గౌతమ్ రెడ్డి అన్నారు. తొలి సీజన్‌లో కిరాక్ హైదరాబాద్ ప్రదర్శన, ఆర్మ్ రెజ్లింగ్ చూపించగల ప్రభావంపై ఆయన నవ తెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.
'ప్రొ పంజా లీగ్ (ఆర్మ్ రెజ్లింగ్)లో కిరాక్ హైదరాబాద్‌కు గొప్ప స్పందన లభించింది. ప్రత్యేకించి సోషల్ మీడియా సరిహద్దులు చెరిపేసింది. హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా ఆర్మ్ రెజ్లింగ్‌కు ఊపు తీసుకొచ్చేందుకు ప్రొ పంజా లీగ్‌ను ఓ అవకాశంగా తీసుకున్నాం. ఆర్మ్ రెజ్లింగ్, కిరాక్ హైదరాబాద్‌కు లభించిన అపూర్వ ఆదరణకు ఎంతో సంతోషంగా ఉంది. ఇటువంటి స్పోర్ట్స్‌కు ఇంత చక్కటి స్పందన లభించటం లీగ్ సాధించిన అతిపెద్ద విజయం. ఆర్మ్ రెజ్లింగ్ ఎంతో పురాతనమైన స్పోర్ట్. ప్రపంచవ్యాప్తంగా, భారత్‌లో క్షేత్రస్థాయిలో ఆర్మ్ రెజ్లింగ్‌ను విపరీతంగా అభిమానిస్తారు. ప్రొ పంజా లీగ్ వంటి వేదికపై జాతీయ, అంతర్జాతీయ ఆర్మ్ రెజ్లర్లతో పోటీపడుతూ హైదరాబాద్ ఆర్మ్ రెజ్లర్లను సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలుపటం గర్వంగా ఉంది. ఆర్మ్ రెజ్లింగ్‌కు దేశవ్యాప్తంగా లభించిన ఆదరణ అభిమానాలు అమోఘం. కిరాక్ హైదరాబాద్ జట్టులో మంచి అనుభవం గడించిన, అవార్డు గ్రహీతలైన ఆర్మ్ రెజ్లర్లు ఉన్నారు. జట్టులోని భిన్నత్వమే కిరాక్ హైదరాబాద్‌ను ప్రత్యేకంగా నిలిపింది. జట్టులోని ప్రతి ఆటగాడు.. సహచర ఆటగాడి నుంచి నేర్చుకోవాలనే తపన చూపించారు. ఆ వాతావరణమే అభిమానుల హృదయాలను గెల్చుకునేందుకు మార్గం వేసింది. లీగ్ న్యూఢిల్లీలో జరిగినా.. సోషల్ మీడియా వారధిగా తెలుగు అభిమానులకు చేరువయ్యాం. ఆర్మ్ రెజ్లింగ్ యువత, కుటుంబాలకు బాగా చేరువైంది. వచ్చే సీజన్ కోసం కిరాక్ హైదరాబాద్‌ను గొప్పగా తీర్చిదిద్దుతాం. హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన ఆర్మ్ రెజ్లర్లను గుర్తించి.. లీగ్‌లో పోటీపడే అవకాశం కల్పించాలని భావిస్తున్నామని' గౌతమ్ రెడ్డి తెలిపారు.


ప్రొ పంజా లీగ్ 'కిరాక్ హైదరాబాద్' యజమాని గౌతమ్ రెడ్డి

VIACOM 18

రూ.5960 కోట్లు

- ప్రతి మ్యాచ్‌కు రూ.67.7 కోట్లు
- సొంతం చేసుకున్న వయకామ్18
- బీసీసీఐ టెలివిజన్, డిజిటల్ మీడియా హక్కులు

ముంబయి : మీడియా హక్కుల వేలంతో బీసీసీఐ మరోసారి ఖజానా నింపుకుంది. ఐపీఎల్ మీడియా హక్కులతో రూ. 48,390 కోట్లు ఆర్జించిన భారత క్రికెట్ బోర్డు.. జాతీయ రానున్న ఐదేండ్ల కాలానికి జాతీయ జట్టు స్వదేశీ సీజన్ మ్యాచులకు మీడియా హక్కులకు ఈ వేలం నిర్వహించింది. ముఖేశ్ అంబానికి చెందిన వయకామ్18 సంస్థ రూ.5960 కోట్లకు టెలివిజన్, డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది. దీంతో స్వదేశంలో జరిగే ప్రతి మ్యాచ్‌కు రూ.67.7 కోట్లను వయకామ్18 చెల్లించనుంది. గతంలో స్టార్ ఇండియా చెల్లించిన మొత్తంతో పోల్చితే ఇది రూ.7.5 కోట్లు ఎక్కువ. ఈ నెల ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌తో వయకామ్ 18 ఒప్పందం మొదలై.. 2028 మార్చిలో ముగియనుంది. ఐపీఎల్ డిజిటల్, జాతీయ జట్టు టెలివిజన్, డిజిటల్ హక్కులతో భారత క్రికెట్‌పై రిలయన్స్ గుత్తాధిపత్యం సాధించింది.

సత్తాచాటిన గురుకుల ప్లేయర్లు

జాతీయ సాఫ్ట్‌బాల్ టోర్నీకి ఆరుగురు ఎంపిక



హైదరాబాద్ : మహారాష్ట్ర వేదికగా నేటి నుంచి షురూ కానున్న జాతీయ మహిళల సాఫ్ట్‌బాల్ టోర్నీకి లక్షెట్టిపేట గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీకి చెందిన ఆరుగురు క్రీడాకారిణీలు ఎంపికయ్యారు. రాష్ట్ర జట్టులో భూమిక, శాలిని, స్ఫూర్తి, స్నేహ, స్వాతి, లక్ష్మి ఉన్నట్లు కాలేజీ ప్రిన్సిపల్ లలితా కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాగజ్‌నగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో గురుకుల ప్లేయర్లు అద్భుత ప్రదర్శన కనబర్చి జాతీయ టోర్నీకి ఎంపికైనట్టు ఆమె వెల్లడించారు. ఉమహేశ్వర్‌రావు, మౌనిక, మల్లిక, మమత, గురుకుల సిబ్బంది క్రీడాకారిణీలను అభినందించారు.

శ్రీలంక ఘన విజయం

ఆసియా కప్ 2023




పల్లెకల్ : ఆసియా కప్‌లో శ్రీలంక బోణీ కొట్టింది. బంగ్లాదేశ్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 164 పరుగులకు కుప్పకూలింది. ఛేదనలో శ్రీలంక 39 ఓవర్లలోనే లాంఛనం ముగించింది. చరిత్ అసలంక (62 నాటౌట్, 92 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) అజేయ అర్ధ సెంచరీతో కదం తొక్కాడు.

సునీల్ ఛెత్రికి పుత్రోత్సాహం



కోల్‌కతా: భారత ఫుట్‌బాల్ జట్టు కెప్టెన్ సునీల్ ఛెత్రి ఇంట పండుగ వాతావరణం నెలకొంది. సునీల్ ఛెత్రి సతీమణి సోనమ్ భట్టాచార్య గురువారం పండంటి బాబుకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని స్టార్ ఫుట్‌బాలర్ అభిమానులతో సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు. బాబును ఆహ్వానిస్తూ ఛెత్రీ కుటుంబం, సన్నిహితులు సంబురాలు చేసుకున్నారు. భారత్ వేదికగా ఈ ఏడాది జూన్‌లో జరిగిన ఇంటర్ కాంటినెంటల్ టోర్నీలో త్వరలోనే తండ్రి కాబోతున్నట్టు గోల్ సంబురంతో ఛెత్రి ప్రకటించాడు. గోల్ కొట్టిన వెంటనే బంతిని జెర్సీలో పెట్టుకుని స్టేడియంలో ఉన్న సోనమ్‌కు ఫ్లయింగ్ కిస్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.



కోటీ 18 లక్షల మంది ఒక్క సిలిండరూ కొనలేదు

- ప్రతి నలుగురిలో ఒకరు ఒక్కటీ తీసుకోలేదు
- రాయితీ ఉన్నా గ్యాస్ కొనలేకపోతున్న ఉజ్వల యోజన లబ్ధిదారులు

న్యూఢిల్లీ : భారీగా పెరుగుతున్న ఎల్‌పిజి సిలిండర్ ధరలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కారణంతోనే రూ.200 రాయితీ ఉన్నా 2022-23లో ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పిఎంయువై) లబ్ధిదారుల్లో ప్రతి నలుగురిలో ఒకరు ఒక్క సిలిండర్ కూడా తీసుకోలేదు. లేదా కేవలం ఒక్క సిలిండర్ మాత్రమే తీసుకున్నారు. రాయితీ ఉన్నా.. పిఎంయువైలో ఒక్క సిలిండర్ ధర రూ.903గా ఉంది. కాబట్టే ప్రతి తొమ్మిది మంది పిఎంయువై లబ్ధిదారుల్లో ఒకరు అంటే 1.18 కోట్ల మంది గత ఏడాదిలో ఒక్క సిలిండర్ తీసుకోలేదు. ప్రతి నలుగురిలో ఒకరు అంటే 1.51 కోట్ల మంది ఒకే ఒక్క సిలిండర్‌ను తీసుకున్నారు. సమాచార హక్కు (ఆర్‌టిఐ) ద్వారా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసిఎల్), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్) నుంచి సేకరించిన సమాచారంతో ఈ విషయం వెల్లడయింది. మధ్యప్రదేశ్‌కు చెందిన చంద్రశేఖర్ గౌర్ ఈ సమాచారం సేకరించారు. పిఎంయువై పథకం ప్రారంభమైన దగ్గర నుంచి 2023 మార్చి వరకూ పై మూడు కంపెనీలు ఈ పథకం కింద 9.58 కోట్ల ఎల్‌పిజి కనెక్షన్లు ఇచ్చాయి. మొత్తంగా రూ.6,664 కోట్ల విలువైన సబ్సిడీలను మంజూరు చేశాయి. 2018 జనవరి నుంచి 2023 మార్చి వరకూ పిఎంయువై సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పోలిస్తే ఈ ధరలు 82 శాతం పెరిగాయి. 2018 జనవరిలో ఈ ధర రూ.495.64గా ఉంది. మార్చి 2023 నాటికి ఈ ధర రూ.903కు పెరిగింది. తాజాగా కేంద్రం ప్రకటించిన రూ.200 తగ్గింపును పరిగణనలోకి తీసుకుంటే ఈ ధర రూ.703 అవుతుంది. సమాచారహక్కు ద్వారా సేకరించిన సమాచారం ప్రకారం 2022-23లో ఏ ఒక్క పిఎంయువై లబ్ధిదారుడు కూడా నాలుగు కంటే ఎక్కువ ఎల్‌పిజి సిలిండర్లు తీసుకోలేదు. కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం దేశంలో మొత్తంగా 31 కోట్ల మంది కంటే ఎక్కువ గృహ ఎల్‌పిజి వినియోగదారులు ఉన్నారు. వీరిలో 9.58 కోట్ల మంది పిఎంయువై లబ్ధిదారులు. సబ్సిడీ లేని ఎల్‌పిజి సిలిండర్ ధర కూడా మోడీ పాలనలో భారీగా పెరిగిన సంగతి తెలిసిందే. 2018 జనవరి నాటికి రూ.741గా ఉన్న 14.2 కేజీల సిలిండర్ ధర ఈ ఏడాది మార్చి నాటికి 49 శాతం పెరిగి రూ.1,103కు చేరుకుంది. (దేశరాజధానిలో ధరల ప్రకారం). కేంద్రం ఇటీవల ప్రకటించిన రూ.200 అందరికీ వర్తిస్తుంది కాబట్టి ఈ ధర ఇప్పుడు రూ. 903 అవుతుంది.

శ్రీశైలంలో భారీ అగ్నిప్రమాదం..

శ్రీశైలం : శ్రీశైలంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఎల్ బ్లాక్ సముదాయంలో ఉన్న లలితాంబికా దుకాణంలో బుధవారం అర్ధరాత్రి దాటాక మంటలు చెలరేగాయి. మంటలు పెద్దఎత్తున వ్యాపించడంతో సుమారు 15 దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి మంటలను అదుపు చేశారు. ఇతర సహాయక చర్యలు చేపట్టారు. శ్రీశైలం దేవస్థానం ఈవో ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

నేటి నుంచి హైకోర్టులో హైబ్రిడ్ విధానం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర హైకోర్టులోని అన్ని కోర్టుల్లో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఫిజికల్ అండ్ వర్చువల్ (హైబ్రిడ్) విధానంలో విచారణ చేయనున్నారు. ఇప్పటికే మొదటి కోర్టులో కేసుల విచారణ హైబ్రిడ్ పద్ధతిలో జరుగుతున్నది. ఇదే విధానాన్ని 29 కోర్టుల్లో అమలు చేయనున్నట్టు ఐటీ కమ్ సీపీసీ రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యక్ష, పరోక్ష విధానంలో జరిగే కేసుల విచారణ పద్ధతిని కక్షిదారులు, న్యాయవాదులు, అధికారులు వినియోగించుకోవాలని కోరారు.

రైల్వే బోర్డు చీఫ్ గా తొలిసారి ఓ మహిళకు అవకాశం



హైదరాబాద్: సుదీర్ఘ చరిత్ర కలిగిన భారత రైల్వే బోర్డుకు తొలిసారిగా ఓ మహిళ నాయకత్వం వహించనున్నారు. రైల్వే బోర్డు నూతన చైర్ పర్సన్-సీఈవోగా జయా వర్మ సిన్హా నియమితులయ్యారు. ఇప్పటివరకు అనిల్ కుమార్ లహోటీ రైల్వే బోర్డు చైర్మన్ గా వ్యవహరించారు. రైల్వే బోర్డు చరిత్రలో ఓ మహిళ చైర్ పర్సన్ గా, సీఈవోగా నియమితురాలవడం ఇదే ప్రథమం. జయా వర్మ రైల్వే ట్రాఫిక్ విభాగంలో అధికారిణి. ప్రస్తుతం ఆమె రైల్వే బోర్డులో కార్యకలాపాలు-వ్యాపార అభివృద్ధి విభాగం సభ్యురాలిగా ఉన్నారు. ఆమెను రైల్వే బోర్డు నూతన చీఫ్ గా నియమిస్తున్నట్టు రైల్వే శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. కేంద్ర నియామకాల కేబినెట్ కమిటీ ఈ మేరకు ఆమోదం తెలిపినట్టు వివరించింది. జయా వర్మ సిన్హా వచ్చే ఏడాది ఆగస్టు 31 వరకు ఈ పదవిలో కొనసాగనున్నట్టు తెలిపింది.

ఐఐహెచ్‌ఎఫ్‌డబ్ల్యూ చైర్మెన్‌గా డాక్టర్ మధు శేఖర్

బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ (ఐఐహెచ్‌ఎఫ్‌డబ్ల్యూ) చైర్‌పర్సన్‌గా డాక్టర్ మధు శేఖర్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం హైదరాబాద్‌లోని వెంగళరావునగర్‌లో ఐఐహెచ్‌ఎఫ్‌డబ్ల్యూ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, హరీశ్ రావు, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ నిర్ణయంతోనే వ్యవస్థలో మార్పు

- మంత్రి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాజకీయ నిర్ణయంతోనే వ్యవస్థలో మంచి మార్పు వస్తుందని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజం., రాజకీయాలపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు సమాజానికి మూల స్థంబాల్లాంటి వారని తెలిపారు. తెలంగాణ సచివాలయంలో గురువారం తన ఛాంబర్ లో సీఓఇ (కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీ) విద్యార్థులకు మంత్రి ల్యాప్ ట్యాప్‌లు పంపిణీ చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలే విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాయని గుర్తించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో అనేక మార్పులు తీసుకు వచ్చిందనీ, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గురుకుల విద్యావిధానాన్ని అభివృద్ధి చేశామని చెప్పారు.

పీసీబీ అధికారులపై హైకోర్టు ఆగ్రహం

- మూసివేతకు ఉత్తర్వులు ఇస్తామని హెచ్చరిక



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు సక్రమంగా పనిచేయడం లేదని హైకోర్టు తీవ్రస్థాయిలో మండిపడింది. పీసీబీపైనే అత్యధికంగా కేసులు నమోదు అవుతున్నాయనీ, ప్రజలు ఇచ్చే వినతి పత్రాలపై చర్యలు తీసుకోకపోవడంతో వారంతా కోర్టుకు వస్తున్నారని చెప్పింది. పీసీబీ సరిగ్గా పనిచేయకపోతే దానిని మూసేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి రికమండ్ చేస్తామని హెచ్చరించింది. కోర్టు ఆఫీసర్‌ను నియమించి పీసీబీని నడిపిస్తామనీ ఘాటు వ్యాఖ్య చేసింది. డ్యూటీ సరిగ్గా చేయనప్పుడు పీసీబీ ఉండి ఉపయోగం ఏముంటుందని ప్రశ్నించింది. పీసీబీ చైర్మెన్ ప్రత్యక్షంగా హాజరుకావాలని ఆదేశాలిస్తామని హెచ్చరిక చేసింది. ఫిర్యాదుల పరిష్కారానికి నిర్దిష్ట గడువు నిర్ణయించాలనీ, అలా చేయని అధికారి జీతం నుంచి కోత విధించేలా చేయాల్సి వస్తుందని చెప్పింది. సూర్యాపేటలో మై హెూం ఇండస్ట్రీ విస్తరణకు అనుమతుల్లో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం పీసీబీ జులై 27న జారీ చేసిన నోటీసులను సూర్యాపేట జిల్లా మేళ్లచెరువుకు చెందిన ఏ వెంకటేశ్వర్లు ఇతరులు సవాల్ చేశారు. ఈ కేసు విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ ఆలోక్ ఆరాధే, జస్టిస్ వినోద్‌కుమార్‌ల డివిజన్ బెంచ్ పైవిధంగా పీసీబీపై నిప్పులు చెరిగింది. సీనియర్ అడ్వొకేట్ పల్లె నాగేశ్వరరావు వాదిస్తూ, మై హెూం ఇండస్ట్రీస్ విస్తరణ నిమిత్తం దరఖాస్తు చేసుకుందని సున్నపురాయి గనుల లీజులకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం జులై 27న నోటీసులు జారీ చేసిందన్నారు. ఒకేసారి మూడు చోట్ల ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారని, వాటిని వేర్వేరు ప్రాజెక్టులుగా పరిగణించకూడదని చెప్పారు. దీనిపై హైకోర్టు స్పందిస్తూ మై హెూం ఇండస్ట్రీస్ మూడు దరఖాస్తులు చేసుకుందనీ, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ మెమోరాండం ప్రకారం ఈ కేసులో వేర్వేరు ప్రజాభిప్రాయ సేకరణ సరికాదంది. 10.30, 12.30, 3 గంటలకు వేర్వేరుగా కాకుండా పదిన్నర గంటలకు ప్రజాభిప్రాయ సేకరణ మొదలుపెట్టి మూడింటిపైన ఒకేచోట అభిప్రాయ సేకరణ చేయాలంది. దీనిపై వివరాలు అందజేయాలని పీసీబీని ఆదేశించి విచారణను వాయిదా వేసింది.

తప్పుడు రికార్డులు సమర్పిస్తారా? అధికారులపై హైకోర్టు మండిపాటు

మల్లన్నసాగర్ నిర్వాసితుల కోసం సిద్దిపేట జిల్లా ముట్రాజ్‌పల్లిలో భూసేకరణకు చెందిన గెజిట్ జారీలో తప్పుడు రికార్డులు సమర్పించిన అధికారులపై హైకోర్టు విరుచుకుపడింది. వారు ఉద్దేశ్యపూర్వకంగానే కోర్టును తప్పుతోవ పట్టించారని పేర్కొంది. ఏడాది వివరాలు ఒకే చేతి రాత, ఒకే ఇంక్‌తో ఎలా రాశారని నిలదీసింది. ఇదంతా ఇటీవల తయారు చేసిన రికార్డులా కనిపిస్తుందని అభిప్రాయపడింది. ఈ విషయాన్ని పరిగణిస్తున్నామనీ, అధికారులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించింది. ముట్రాజ్‌పల్లిలో సర్వే నంబర్ 326, 331కు సంబంధించిన భూసేకరణ రికార్డులను సీల్డ్ కవర్‌లో సమర్పించాలని ఆదేశించింది. ఆర్‌అండ్‌ఆర్ కాలనీ కోసం 102 ఎకరాల భూ సేకరణ నిమిత్తం 2021, జనవరి 31న ఇచ్చిన ప్రాథమిక నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ బాలాజీ స్పిన్నర్స్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీన్ని సింగిల్ జడ్జి కొట్టివేయడంతో, అప్పీల్‌ను చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ వినోద్ కుమార్ డివిజన్ బెంచ్ బుధవారం విచారించింది. గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు గెజిట్ జారీకి సంబంధించిన రిజిస్టర్‌ను ప్రభుత్వ న్యాయవాది అందజేశారు. రిజిస్టర్‌ను పరిశీలించిన హైకోర్టు పైవిధంగా నిప్పులు చెరిగింది. భూసేకరణ రికార్డులను సమర్పించడానికి మూడు వారాల గడువు కావాలని ప్రభుత్వం కోరగా హైకోర్టు నిరాకరించింది. సెప్టెంబరు 4వరకు గడువు ఇచ్చింది.

జీపీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

లేకుంటే సెప్టెంబర్ 5 నుంచి ఆందోళనలు :జేఏసీ నిర్ణయం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో మరో పోరాటం తప్పదని హెచ్చరించింది. జేఏసీ సమావేశం గురువారంనాడిక్కడి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో చైర్మెన్ పాలడుగు భాస్కర్ అధ్యక్షతన జరిగింది. 34 రోజులు సమ్మె, తర్వాతి పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. జేఏసీకి మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో సెప్టెంబర్ 5 నుంచి మరోసారి దశలవారీ ఉద్యమం చేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో జేఏసీ సలహాదారు ఎమ్‌డీ యూసుఫ్, పాలడుగు సుధాకర్, గ్యార పాండు, పీ గణపతిరెడ్డి, పొట్ట యాదమ్మ (సీఐటీయూ), వెంకటరాజం, నర్సింహారెడ్డి, జయంచంద్ర (ఏఐటీయూసీ), పీ అరుణ్‌కుమార్, వెంకట్రాములు, కుర్మయ్య (ఐఎఫ్‌టీయూ), పీ శివబాబు, డీ యాదయ్య (ఐఎఫ్‌టీయూ), ఎస్ దాసు, జటంకి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే వేతనాల పెంపు

పోరాటాల ఫలితంగానే వీఓఏల వేతనాలు పెరిగాయని తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) స్పష్టంచేసింది. ఈ మేరకు గురువారం సంఘం గౌరవాధ్యక్షురాలు ఎస్వీ రమ, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే రాజ్‌కుమార్, ఎం నగేష్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. వీఓఏలకు సెర్ఫ్ నుంచి ఇస్తున్న రూ.3,900 వేతనానికి అదనంగా రూ.1,100 పెంచారనీ, గ్రామసంఘం నుంచి ఇస్తున్న రూ.2వేలకు అదనంగా మరో రూ.వెయ్యి పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని తెలిపారు. ఇన్సూరెన్స్ సౌకర్యం, ఏడాదికో సారి రెన్యువల్, యూనిఫామ్, బకాయి వేతనాలు ఇస్తామని మంత్రులు చర్చల్లో చెప్పారని పేర్కొన్నారు. 44 రోజులు సమ్మె ఫలితంగానే ప్రభుత్వం వేతనాలు పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. వారి ఇతర డిమాండ్లు కూడా పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వంతో చర్చల్లో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి నగేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

దళితబంధు లబ్ధిదారుల ఎంపిక జీవోపై పిల్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రెండో విడత దళిత బంధు పథకం లబ్ధిదారుల గుర్తింపు ఉత్తర్వులపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు ఇచ్చింది. నియోజకవర్గానికి 1100 కుటుంబాలను గుర్తించాలంటూ కలెక్టర్లకు ఎస్సీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జూన్ 24న ఇచ్చిన జీవో 8ని సవాల్ చేస్తూ కే అఖిలశ్రీ గురుతేజ పిల్ దాఖలు చేశారు. దీనిని చీఫ్ జస్టిస్ ఆలోక్ అరదే, జస్టిస్ వినోద్‌కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం విచారించింది. ఎలాంటి గైడ్‌లైన్స్ లేకుండా హుజూరాబాద్‌ను మినహాయించి లబ్ధిదారులను గుర్తించాలని ఇచ్చిన ఉత్తర్వులు చట్ట వ్యతిరేకమని పిటిషనర్ తరఫు లాయర్ వాదించారు. పొలిటికల్ రికమండేషన్స్ ఉంటేనే ఎంపిక చేస్తున్నారని చెప్పారు. గవర్నమెంట్‌కు నోటీసులు ఇచ్చిన హైకోర్టు విచారణను వాయిదా వేసింది.

జగన్ విదేశీ పర్యటనకు కోర్టు అనుమతి

హైదరాబాద్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఎంపి విజయసాయిరెడ్డి విదేశీ పర్యటనకు సిబిఐ న్యాయస్థానం అనుమతిచ్చింది. దేశం విడిచి వెళ్లరాదన్న బెయిల్ షరతులను కోర్టు సడలించింది. లండన్‌లో ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న తమ కుమార్తె దగ్గరకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ సిబిఐ కోర్టులో వైఎస్ జగన్ దాఖలుచేసిన పిటిషన్‌పై వాదనలు విన్న న్యాయమూర్తి గురువారం తీర్పు చెప్పారు. సెప్టెంబర్ రెండు నుంచి 12 రోజుల పాటు సిఎం జగన్ లండన్‌లో పర్యటించనున్నారు. యూనివర్సిటీలతో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందాల కోసం యుకె, యుఎస్, జర్మనీ, దుబాయ్, సింగపూర్ వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎంపి విజయసాయిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు విన్న సిబిఐ న్యాయస్థానం.. ఆయన విదేశాలకు వెళ్లేందుకు అనుమతిస్తూ విచారణ ముగించింది.

ఇండియాలో జి-20 సమావేశానికి జిన్పింగ్ గైర్హాజర్...?



ప్రపంచం

ఇండియాలో జరగనున్న జి-20 శిఖరాగ్ర సదస్సుకు చైనా అధ్యక్షుడు షి జిన్పింగ్ వ్యక్తిగతంగా హాజరుకాకపోవచ్చని చైనీస్, భారత అధికారులు రాయిటర్స్ వార్తా సంస్థకు చెప్పారు. కొత్త ఢిల్లీలో సెప్టెంబర్ 9-10 తేదీలలో జరగనున్న జి-20 శిఖరాగ్ర సదస్సులో చైనా డెలిగేషన్ కు చైనా అధ్యక్షుడు జిన్పింగ్ కి బదులుగా చైనా ప్రధాని లి క్వియాంగ్ నాయకత్వం వహిస్తారని రాయిటర్స్ పేర్కొంది.

అయితే ఏ కారణంచేత చైనా అధ్యక్షుడు భారతదేశంలో జరుగుతున్న శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావటం లేదో ఈ విషయాన్ని వెల్లడించిన వారు చెప్ప లేదు. ఇండియా, చైనా విదేశాంగ మంత్రి త్వ శాఖలు రాయిటర్స్ వార్తాసంస్థ వెల్ల డించిన విషయంపైన వ్యాఖ్యానించ టానికి నిరాకరించాయి.

2022లో గట్టిగా అమలుచేసిన కోవిడ్-19 నియంత్రణలను ఎత్తివేశాక జిన్పింగ్ కేవలం రెండు విదేశీ యాత్రలనే చేశాడు. మార్చినెలలో రష్యా అధ్యక్షుడు వ్లాడిమీర్ పుతిన్ తో చర్చలు జరపటానికి ఆయన మాస్కోను సందర్శిం చాడు. గతవారంలో దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సమావేశానికి ఆయన వ్యక్తిగతంగా హాజరయ్యాడు.


జొహాన్సెస్ బర్గ్ లో జరిగిన బ్రిక్స్ సమావేశంలో హాజరయినప్పుడు విరామ సమయంలో భారతదేశం, చైనాల మధ్య నెలకొన్న సరిహద్దు వివాదం కారణంగా రెండు దేశాలమధ్య ఏర్పడిన ఉద్రిక్త వాతావరణాన్ని చల్లబరిచే మార్గాలను గురించి జిన్పింగ్ భారత ప్రధాని నరేంద్ర మోడీతో చర్చిం చాడు. అయితే ఈ వారం ఆరంభంలో భారతీయ భూభాగాలను చైనా తనవిగా ఒక మ్యాప్‌లో చూపిందని భారత ప్రభుత్వం నిరసన తెలిపింది.

గతవారంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత దేశంలో జరగనున్న జి-20 శిఖరాగ్ర సదస్సుకు హాజరుకావటంలేదని రష్యన్ ప్రభుత్వం ప్రకటిం చింది. ఈ విషయంపైన అంతిమ నిర్ణయం జరగ లేదని ప్రభుత్వ అధికార ప్రతినిధి డిమిట్రీ పెస్కోవ్ అన్నాడు. ఇప్పటివరకు అందుతున్న సమాచారం ప్రకారం రష్యాకు ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది.

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ జి-20 శిఖరాగ్ర సదస్సుకు హాజరవుతున్నట్టు ఇప్పటికే నిర్ధారణ అయినది.

గత నవంబర్‌లో ఇండోనేషియాలోని బాలీలో జరిగిన చర్చల తరువాత బైడెన్, జిన్పింగ్ ల ముఖాముఖి చర్చలను కవర్ చేయటానికి పశ్చిమ దేశాల మీడియా పెద్ద ఎత్తున్న కొత్త ఢిల్లీకి చేరు కుంటున్నట్టుగా తెలుస్తోంది.

రష్యా చమురు ధరను మరింతగా నియంత్రించాలని
ఉక్రెయిన్ సూచనను తిరస్కరించిన అమెరికా!



రష్యా చమురు ధరపైనున్న పరిమితిని మరింత కఠినంగా కుదించాలని ఉక్రెయిన్ పదపదే కోరటాన్ని అమెరికా ప్రభుత్వం తిరస్కరించింది. దీనికి కారణం రష్యా చమురు ధరపైన సరికొత్తగా తీసుకునే తీవ్ర చర్యలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదింపుకు గురిచేస్తాయని అమెరికా ఆందోళన చెందుతోందని వాషింగ్టన్ పోస్టు బుధవారంనాడు రిపోర్ట్ చేసింది. రష్యా ఆర్థిక వ్యవస్థపైన వత్తిడి తీసుకురావటానికి ఆ దేశ చమురు ధరను 60డాలర్ల నుంచి 30డాలర్లకు తగ్గించాలని ఉక్రెయిన్ బైడెన్ పాలనను కోరుతోందని వాషింగ్టన్ పోస్టు రాసింది.

అయితే అటువంటి చర్యతో ప్రపంచ మార్కెట్ అంతలాకుతలం అవుతుందని, అదీ 2024లో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న సందర్భంలో ఇది వాంఛనీయం కాదని అమెరికా భావిస్తోంది.

అంతేకాకుండా అటువంటి చర్యకు యూరోపియన్ యూనియన్ ఆమోదం అవసరం అవుతుందని, అది ఉక్రెయిన్ కు సైనిక సహాయాన్ని అందించటాన్ని ప్రమాదంలో పడేయవచ్చని కూడా అమెరికా అనుకుంటోంది. రష్యా చమురు ధరపైన ఇటువంటి నియంత్రణను విధించటంవల్ల నౌకా రవాణా, భీమా, ఇతర సేవలను అందించే పశ్చిమ దేశాల కంపెనీలు మరింతగా ప్రమాదంలో పడతాయి.

తమ చమురుపైన ఇటువంటి ఆంక్షలను విధించటానికి వ్యతిరేకంగా రష్యా తీవ్రంగా స్పందించింది. ఇటువంటి చర్యలకు మద్దతునిస్తున్న దేశాలకు తమ చమురు, ఇతర ఉత్పత్తుల విక్రయాన్ని రష్యా నిషేధించి చైనా, ఇండియావంటి మిత్రదేశాలకు ఎగుమతి చేస్తోంది. గత సంవత్సరం రష్యా చమురు ధరపైన ఆంక్షలను విధించిన తరువాత జులై మధ్యదాకా చమురు ధర 60డాలర్లు దాటలేదు. అదే కాలంలో పశ్చిమ దేశాల కంపెనీలను ఆంక్షలను అనుసరించ వలసిందిగా అమెరికా నచ్చజెప్పే ప్రయత్నం చేసింది. అయినప్పటికీ పశ్చిమ దేశాల కంపెనీలు రష్యా చమురు ధరపైన విధించిన ఆంక్షలను పట్టించుకోకుండా రష్యా క్రూడ్ ఆయిల్ ఎగుమతికి మార్గం సుగమం చేస్తూనే ఉన్నాయని రాయిటర్స్ పేర్కొంది.

బిజినెస్



అదానీ కంపెనీల్లో అజ్ఞాత పెట్టుబడులు

- మారిషస్ నుంచి రాబడులు
- డొల్లతనంపై మళ్లీ తీవ్ర అరోపణలు
- ఒసిసిఆర్‌పి రిపోర్ట్
- పడిపోయిన షేర్ల విలువ

న్యూఢిల్లీ :అదానీ గ్రూపు కంపెనీల్లోని మోసాల డొల్లతనం మళ్లీ బయటపడింది. అదానీ అక్రమాలు, అవకతవకలపై ఇటీవల హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఇచ్చిన నివేదిక మర్చిపోకముందే మరో అంతర్జాతీయ సంస్థ ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ (ఒసిసిఆర్‌పి) తాజాగా ఓ రిపోర్ట్‌ను విడుదల చేసింది. పన్నులు తక్కువగా ఉండే పలు దేశాల్లోని పత్రాలు, అదానీ గ్రూప్ అంతర్గత ఇ-మెయిళ్లను తాము పరిశీలించినట్లు ఒసిసిఆర్‌పి వెల్లడిం చింది. ఇందులో అదానీ కుటుంబానికి సన్నిహితులైన కొందరు మారిషస్ ఫండ్స్ ద్వారా పెట్టుబడులు పెడుతున్నారని తెలిపింది. అదానీ గ్రూపులోని ప్రమోటర్ కుటుంబంతో భాగస్వామ్యం ఉన్న పలువురు వ్యక్తులు వందల మిలియన్ల డాలర్లు (వేల కోట్ల రూపాయలు) అదానీ గ్రూప్ షేర్లలో పెట్టుబడులు పెడుతున్నారని స్పష్టం చేసింది. కృత్రిమంగా విలువ పెంచుతూ లబ్ధి పొందుతున్నారని ఆరోపించింది. మారిషస్ కేంద్రంగా పని చేస్తున్న పలు అజ్ఞాత ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ద్వారా ఈ పెట్టుబడులు వస్తు న్నాయని వెల్లడించింది. అమెరికా కేంద్రంగా పని చేస్తోన్న హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఈ ఏడాది జనవరిలో ఇదే తరహా రిపోర్ట్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే.

"అనుమానాస్పద ఇన్వెస్టర్లు అదానీ గ్రూప్ షేర్లను విదేశీ ఫండ్ల ద్వారా క్రయవిక్రయాలు చేస్తున్నట్లు మా పరిశీలనలో గురించాము. నాసర్ ఆలీ షాబాన్ అహ్లీ, ఛాంగ్ చుంగ్ లింగ్ అనే ఇద్దరు వ్యక్తులు అదానీ కుటుంబంతో దీర్ఘకాలంగా వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్నారు. గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీకి చెందిన పలు కంపెనీల్లో వీరు డైరెక్టర్లుగా, వాటాదారులుగా కూడా వ్యవహరించారు. వీరు విదేశీ ఫండ్ల ద్వారా అదానీ గ్రూప్ షేర్లను క్రయ, విక్రయాలు చేస్తున్నారు. స్టాక్స్ ధరను కృత్రిమంగా పెంచి ఫలితంగా గణనీయంగా లాభాలను ఆర్జించారు. " అని ఒసిసిఆర్‌పి తన రిపోర్ట్‌లో వెల్లడించింది.

అహ్లీ, చాంగ్‌లు అదానీ గ్రూప్ ప్రమోటర్ల తరపున వ్యవహరిస్తున్నట్లు భావిస్తే.. ఆ గ్రూపు కంపెనీల్లోని ఇన్‌సైడర్లే 75 శాతానికి పైగా వాటాను సొంతం చేసుకున్నట్లు అవుతుందని ఒసిసిఆర్‌పి పేర్కొంది. ఇది భారత లిస్టింగ్ కంపెనీల నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేసింది. అదానీ గ్రూపు స్టాక్స్‌ల్లో వారి కుటుంబ సభ్యుల సమన్వయంతోనే అహ్లీ, చాంగ్‌లు ట్రేడింగ్ జరిపారని తమ పరిశోధనలో ఆధారాలు లభించాయని తెలిపింది. 2013లో 8 బిలియన్ డాలర్లుగా (దాదాపు రూ.66వేల కోట్లు) ఉన్న అదానీ గ్రూపు కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్.. గతేడాదికి 260 బిలియన్లకు (దాదాపు రూ.21 లక్షల కోట్లు) చేరిందని వెల్లడించింది.

ఒసిసిఆర్‌పిలో ప్రముఖ గ్లోబల్ ఇన్వెస్టర్ జార్జ్ సోరోస్, రాక్‌ఫెల్లర్ బ్రదర్స్ ఫండ్ వంటి వారికి పెట్టుబడులు ఉన్నాయి. అదానీ గ్రూపు తమ కంపెనీల షేర్ల ధరలను కృత్రిమంగా పెంచుతోందని ఈ ఏడాది జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఓ రిపోర్ట్‌లో ఆరోపించింది. ఇది దేశంలో పెద్ద సంచలనం కావడంతో అదానీ గ్రూపు కంపెనీల స్టాక్స్ కుప్పకూలాయి. కాగా.. హిండెన్‌బర్గ్ ఆరోపణలను గతంలో జార్జ్ సోరోస్ సమర్ధించారు. కాగా..ఒసిసిఆర్‌పి ఆరోపణలను అదానీ గ్రూపు ఖండించింది. తమపై చేసిన అరోపణలకు ఎలాంటి ఆధారాలే లేవని కొట్టిపారేసింది. అదానీ గ్రూపునపై వచ్చిన తాజా ఆరోపణలపై మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) విచారించనున్నట్లు తెలుస్తోంది.

అదానీ షేర్ల నేల చూపులు..

ఒసిసిఆర్‌పి రిపోర్ట్‌లో అదానీ గ్రూపు కంపెనీల షేర్లు గురువారం తీవ్ర ఒత్తిడికి గురైయ్యాయి. మార్కెట్ల ప్రారంభం నుంచే ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. అదాని గ్రూపులోని కీలక కంపెనీగా ఉన్న అదానీ ఎంటర్‌ప్రైజెషన్ షేర్ బిఎస్‌ఇలో 3.77 శాతం పతనమై రూ.2,418.80కు పడిపోయింది. అదానీ పోర్ట్స్, అదానీ పవర్, అదానీ గ్రీన్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ విల్మర్ సూచీలు 2 శాతం నుంచి 4.3 శాతం మేర క్షీణించాయి. ఒసిసిఆర్‌పి రిపోర్ట్‌తో అదానీ గ్రూపు కంపెనీల షేర్లు దాదాపు రూ.25వేల కోట్ల మేర నష్టాలు చవి చూశాయని అంచనా. ఇంతక్రితం జనవరిలోని హిండెన్‌బర్గ్ రిపోర్ట్ దెబ్బకు అదానీ గ్రూపు కంపెనీల షేర్లు 50 శాతం పైగా నష్టపోయిన విషయం తెలిసిందే. ఓ దశలో అదానీ టోటల్ గ్యాస్ 83 శాతం, అదాని ట్రాన్స్‌మిషన్ 73 శాతం, అదానీ టోటల్ గ్రీన్ 50 శాతం నష్టాలను చవి చూశాయి.

ఇస్రో సైంటిస్టుపై యువకుడి దాడి..

- బెంగళూరులో కార్యాలయానికి వెళ్తుండగా...

నవతెలంగాణ-హైదరాబాద్ : బెంగళూరులో కారులో ఆఫీసుకు వెళుతున్న ఇస్రో సైంటిస్టుపై ఓ యువకుడు దాడికి పాల్పడ్డాడు. స్కూటీపై కారును అడ్డగించి, కారు డ్రైవర్లను తంతూ బెదిరింపులకు దిగాడు. ఇదంతా కారు డ్యాష్ బోర్డు కెమెరాలో రికార్డయింది. ఈ వీడియోను ఇస్రో సైంటిస్టు ఆశిశ్ లంబా సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ వివరాలు వెల్లడించారు. మంగళవారం ఉదయం ఎప్పటిలాగే ఆఫీసుకు వెళుతుండగా స్కూటీపై ఓ యువకుడు నిర్లక్ష్యం గా ప్రయాణిస్తూ తన కారును అడ్డగించాడని చెప్పారు. అసభ్య పదజాలంతో దూషిస్తూ కారును తన్నుతూ దాడికి యత్నించాడని ఆరోపించారు. కారులో తనతో పాటు తన కొలీగ్స్ కూడా ఉన్నారని చెప్పారు. దీంతో ఈ వీడియో కాస్తా వైరల్ గా మారింది. సైంటిస్టుపై దాడికి ప్రయత్నించిన యువకుడిపై నెటిజన్లు మండిపడుతున్నారు. సదరు యువకుడిపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా, ఈ ఘటనపై పోలీసులు స్పందించారు. వీడియో ఆధారంగా సదరు యువకుడిని గుర్తించే చర్యలు చేపట్టామని వివరించారు. వివరాలు అందించాలంటూ సైంటిస్టు ఆశిశ్ లంబాను రిక్వెస్ట్ చేశారు. ఈ ఘటనపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని బెంగళూరు పోలీసులు తెలిపారు.

ఇండిగో విమానంలో ఇస్రో చైర్మెన్

- ప్రత్యేక అనౌన్స్ మెంట్

బెంగళూరు: చంద్రయాన్-3 విజయంతో ఇస్రో ప్రతిష్ట మరింత వెలుగుతోంది. దేశ ప్రజల దృష్టిలో ఇస్రో శాస్త్రవేత్తలు హీరోలు అయ్యారు. వారు ఎక్కడికి వెళ్లినా విశేష గౌరవాభిమానాలు లభిస్తున్నాయి. తాజాగా ఇస్రో చీఫ్ సోమ్ నాథ్ ఇండిగో విమానంలో ప్రయాణించారు. తమ విమానంలో ఆయన ప్రయాణిస్తుండడాన్ని ఇండిగో వర్గాలు ఎంతో అపురూపంగా భావించాయి. ఈ నేపథ్యంలో, విమానం గాల్లోకి లేచే ముందు ప్రత్యేక అనౌన్స్ మెంట్ తో గౌరవించాయి. "ఇవాళ ఈ విమానంలో మనందరితో పాటు ఓ విశిష్ట వ్యక్తి కూడా ఉన్నారు. మీరు (సోమ్ నాథ్) ఈ విమానంలో ఉన్నందుకు ఇండిగో ఎంతో సంతోషిస్తోంది. మీకు సేవలు అందించే అవకాశం లభించడాన్ని మాకు మహాభాగ్యంగా భావిస్తున్నాం. దేశం గర్వించేలా చేసిన మీకు ధన్యవాదాలు" అంటూ గౌరవ వచనాలు పలికారు. ఈ సందర్భంగా విమానం మొత్తం కరతాళ ధ్వనులతో మార్మోగింది. అనంతరం సోమ్ నాథ్ కు ఎయిర్ హెూస్టెస్ ఫుడ్ ట్రే ఇస్తూ, ఇండిగో తరపున ఓ గ్రీటింగ్ కార్డును కూడా అందించింది.